Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 206 Issue No : 206 | ఆదివారం Sunday | మే 31, 2026 31 MAY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# భూ దందాలకు.. దండాలు..!

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి/సూళ్లూరుపేట :

దేశానికి పట్టడన్నం పెట్టె రైతన్న తన పొట్టకూటి కోసం ప్రాకులాడాల్సిన పరిస్థితి దాపురించడం ఈ దేశం, రాష్ట్రం, జిల్లా,గ్రామాల్లో ఉన్న బక్క చిక్కిన రైతన్నలు చేసుకున్న దౌర్భాగ్యమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కారణం అన్యాయం జరిగిందని న్యాయం కోసం రెవెన్యూ బోనులో నిలబడితే నీకు న్యాయం ఇక్కడ జరగదని చల్లటి చావు కబురు చెప్పి ఆకలి దప్పులతో అల్లాడే రైతన్నకు అర్థం కానీ సమాధానం ఎదరవుతుంటే ఏమి చేయాలిరా భగవంతుడా అంటూ ఏడుకొండల వెంకటేశ్వరుని సన్నిధిలో అదే నామ ధ్యేయంతో పేదల పట్ల పెద్ద మనసు కలిగిన జిల్లా సర్వోన్నతాధికారి వెంకటేశ్వర్లు కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తూ ఉన్నారు సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో ని పేద రైతన్నలు. ఎందుకిలా అన్న వివరాలలోకి వెళితే..




- అసైన్‌మెంట్ భూముల మార్పిడి
- ఈ దందాలో రెవెన్యూ కీలకం
- నిరుపేదల రికార్డులు మార్చేస్తూ

- యథేచ్ఛగా ల్యాండ్ మాఫియా హవా కొనసాగిస్తూ..
- 11 మండలాల భూ బాధితులకు కన్నీళ్లు మిగిలిస్తూ..
- చట్టప్రకారం న్యాయం చేయకుండా 'సివిల్ కోర్టు'కు వెళ్లమంటూ..
- సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ చల్లటి చావు కబురు చెబుతున్నారంటూ..
- చావే శరణ్యమంటూ చతికిల బడుతూ..
- ఆ సామాజిక వర్గానికే పెద్దపీట వేస్తున్నారని..
- ప్రైవేట్ అగ్రిమెంట్లకే అధికారుల పెద్దపీటని..
- పోటా చట్టాన్ని పక్కన పడేసిన వైనం..
- సూళ్లూరుపేట ఆర్డిఓ డివిజన్ యంత్రాంగానికి సలామంటూ..
- రైతన్న ఆశలు అడియాసలుగా చేస్తున్నారంటూ..
- జిల్లా సర్వోన్నతాధికారి స్పందించాలని..
- ఆందోళనలలో సూళ్లూరుపేట డివిజన్ రైతన్నలు






ప్రభుత్వం నిరుపేదలకు, దళితులకు, వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వం జీవనోపాధి కోసం కేటాయించిన అసైన్‌మెంట్ భూములు సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో అక్రమాల పాలువుతున్నాయనే ఆరోపణలు తరచూ వింటూనే ఉన్నాముమ్ ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ భూముల నిషేధ చట్టం-1977 పి ఓటి ప్రకారం ఈ భూములను కొనడం, అమ్మడం, అగ్రిమెంట్లు రాసుకోవడం చట్టరీత్యా పూర్తిగా చెల్లవని, అవి శిక్షార్హ మైన నేరాలని చట్టాలు మొత్తుకుంటున్నా.. సూళ్లూరుపేట రెవెన్యూ అధికారులకు మాత్రం అవేవీ పట్టడం లేదు .రికార్డులను పక్కాగా వెరిఫికేషన్ చేసి పేదలకు న్యాయం చేయాల్సిన ఆర్‌డీఓ (రెవెన్యూ డివిజనల్ అధికారి) బాధితులకు, ఆక్రమణదారుల తప్పుడు కాగితాలకే వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. వీటన్నింటికీ మించి, సదరు అధికారి కేవలం తన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తుల భూ సమస్యలకే పెద్దపీట వేస్తూ, వారికే అనుకూలంగా న్యాయం చేస్తున్నారనే బలమైన విమర్శలు ఇప్పుడు సాధారణ ప్రజల నుండి బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

2లో





## కొలంబియా సమీపంలో పసిఫిక్‌లో నౌకపై అమెరికా దాడి

- ముగ్గురు మృతి

వాషింగ్టన్ : నార్కో టెర్రరిజం ఆరోపణలతో కొలంబియా సమీపంలోని పసిఫిక్ మహాస ముద్రంలోని నౌకపై సంయుక్త సైనిక దళం దాడి జరిపింది. ఈ దాడలో ముగ్గురు మృతి చెందారు అని అమెరికా దక్షిణ కమాండ్ శు క్రవారం ప్రకటించింది. ఈ వారాంతంలోనే ఇది అమెరికా సైన్యం దాడి చేయడం మూడోసారి.

- మిగతా 2లో..

## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

- రాహుల్ గాంధీ
- సీయూఈటీ యూజీ 2026 పరీక్షలో సాంకేతిక లోపం
- పలు కేంద్రాల్లో రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభం
- సమస్యను పరిష్కరించామని, అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ప్రకటన - విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారంటూ కేంద్రంపై రాహుల్ గాంధీ ఆగ్రహం

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఇవాళ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమస్యను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ధృవీకరించింది. ఇంతకుముందు నీట్ (యూజీ) పరీక్ష లీకైంది. ఈ నేపథ్యంలో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్నామని ప్రధాని చెబుతుంటారని, కానీ కనీసం ఒక్క పరీక్షను కూడా సజావుగా నిర్వహించడం లేదని విమర్శించారు.

2 పేజీలో..



## ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు

## మంత్రి కందుల దుర్గేష్!

- మే 31 నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీరు విడుదల చేయాలని నిర్ణయం
- సాగునీటికి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామన్న దుర్గేష్
- నాట్లు వేసుకునేందుకు రైతులు సిద్ధం కావాలని సూచన

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు కందుల దుర్గేష్ తెలిపారు.

2 పేజీలో..



## జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శించిన పవన్ కల్యాణ్

- నాయుడుపేటలోని జిందాల్ ప్లాంట్‌లో చెత్త నుంచి విద్యుత్ తయారీ
- ఉత్పత్తి, వ్యయం తదితర వివరాలను తెలుసుకున్న పవన్ కల్యాణ్
- కాకినాడ జిందాల్ ప్లాంట్ పై ఆరా తీసిన డిప్యూటీ సీఎం



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్ తయారుచేసే) ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు.

2లో

## దేశానికి విద్యావంతుడైన ప్రధాని అవసరం

- కేజ్రీవాల్



న్యూఢిల్లీ : దేశానికి ఒక విద్యావంతుడైన ప్రధాని అవసరమని ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సియుఇటి-యుజి పరీక్షల్లో తలెత్తిన ఇబ్బందులపై ఆయన పై విధంగా స్పందించారు. దేశానికి ఒక విద్యావంతుడైన ప్రధాని అవసరమని, విద్యావ్యవస్థ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయిందని అన్నారు.

- మిగతా 2లో..




## తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో స్పైస్ జెట్

- రూ. 124 కోట్ల జీఎస్టీ డిమాండ్ నోటీసు

బిజినెస్ : ప్రముఖ బడ్జెట్ విమానయాన సంస్థ స్పైస్ జెట్ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. నెలల తరబడి జీఎస్టీ రిటర్నులు దాఖలు చేయడంలో విఫలమైనందుకుగాను వస్తు సేవల పన్ను (జీఎస్టీ) శాఖ ఆ సంస్థకు రూ. 124.65 కోట్ల పన్ను డిమాండ్ నోటీసు జారీ చేసింది. అంతేగాక పదేపదే నిబంధనలు ఉల్లంఘిస్తున్నందున కంపెనీ జీఎస్టీ రిజిస్ట్రేషన్‌ను ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలంటూ షోకాజ్ నోటీసు కూడా ఇచ్చింది.

- మిగతా 2లో..

## నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు

- కేటీఆర్
- ముషీరాబాద్ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో పాల్గొన్న కేటీఆర్
- గ్రామాల్లో జనాలు కాంగ్రెస్ ను దారుణంగా తిడుతున్నారని వ్యాఖ్య
- కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదని విమర్శ

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే..

2 పేజీలో..



# భూ దందాలకు..దండాలు..!

**కళ్లముందే రికార్డుల ఫోర్జరీ.. కానీ ఆర్‌డీఓకు పట్టదు!**

నాయుడుపేట మండలం, బీరదవాడ గ్రామంలోని సర్వే నెంబర్ 67-3లా, 67-4లా లలో గల ప్రభుత్వ అసైన్‌మెంట్ భూమిని గతంలో కురుగొండ వెంకట సుబ్బయ్య అనే పేద వ్యక్తికి పట్టా నెంబర్ 151 ద్వారా ప్రభుత్వం కేటాయించింది కాపీ, ఆర్‌ఓఆర్, అడంగల్ రికార్డులన్నీ స్పష్టంగా బాధితుల వైపే ఉన్నాయి పైగా 2012లో వెబ్‌ల్యాండ్ ఆన్‌లైన్ రికార్డులు ఎక్కించే సమయంలో ఆక్రమణదారులు ఏకంగా "లెగసీ/వారసత్వం" అనే తప్పుడు కారణాన్ని చూపిస్తూ ఆన్‌లైన్ రికార్డులను కూడా ఫోర్జరీ చేసినట్లు తహశీల్దార్ ఆఫీస్ ఆర్‌టీఐ నివేదిక ద్వారా స్పష్టమైంది. తహశీల్దార్ ఆఫీస్ లోని డి-రిజిస్టర్ నందు ఎటువంటి నమోదు లేదు, అసైన్‌మెంట్ కమిటీ ఆమోదం లేదు, బాధితులకు ఇచ్చిన డిమాండ్ నోటీసులు లేవు అని ప్రభుత్వమే లిఖితపూర్వకంగా ఒప్పుకుంది.

కానీ, శనివారం జరిగిన ఆర్‌డీఓ కోర్టు విచారణలో బాధితుడు ఈ తిరుగులేని ప్రభుత్వ రికార్డులన్నీ సమర్పిం చినప్పటికీ, ఆర్‌డీఓ వాటిని కనీసం పరిశీలించడానికి కూడా నిరాకరించారు. అవతలి పక్షం ఆక్రమణదా రులు తెచ్చిన పాత ప్రైవేట్ అగ్రిమెంట్లు, దొంగ రిసిప్ట్ కాగితాలను చూపిస్తూ.. "మీ నాన్న వాళ్లు అమ్మేశారు, కాబట్టి నేను నీకు రిటర్న్ గా లెటర్ ఇస్తాను, నువ్వు సివిల్ కోర్టులో వేసుకో" అంటూ బాధితునికి ఉచిత సలహా ఇచ్చి కేసు వదిలించుకోవాలని చూశారు ఒక డివిజనల్ అధికారి స్థాయికి ఉండి, ఎమ్మార్వో ఆఫీస్ నుంచి రికార్డు ఫైలు తెప్పించుకోకుండా, డి-పట్టా, వన్-బి కాపీలను సరిచూడకుండా ప్రైవేట్ వ్యక్తుల చలానాలకు పెద్దపీట




వేయడం వెనుక ఉన్న మతలబు ఏంటో, ఏ సామాజిక వర్గ ప్రయోజనాల కోసం ఈ తాపత్రయమో అర్థం కావడం లేదని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

**11 మండలాల బాధితుల పడిగాపులు**
**- ఆఫీస్ నిండా బాధితుల కన్నీళ్లు!**

ఇది కేవలం ఒక్క బీరదవాడ గ్రామ బాధితుడి సమస్యే కాదు సూళ్లూరుపేట ఆర్‌డీఓ డివిజన్ పరిధిలో ఉన్న 11 మండలాల (సూళ్లూరుపేట, నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు, దొరవారిసత్రం సత్యవేడు, వాకాడు, , చిట్టమూరు తదితర) నుంచి వస్తున్న వందలాది మంది భూ లబ్ధిదారుల పరిస్థితి ఇలాగే ఉంది శనివారం ఆర్‌డీఓ ఆఫీస్ ఆవరణను పరిశీలిస్తే 60 నుండి 70 మంది నిరుపేదలు, రైతులు కొన్ని నెలల నుండి తమ భూ సమస్యలు పరిష్కారం కాక క్యూ లైన్లలో నిలబడి పడిగాపులు కాస్తున్నారు ఎవరిని కదిలించినా.. అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా న్యాయం జరగడం లేదని, అర్హత లేని తమ సామాజిక వర్గానికి చెందిన వారి ఫైళ్లను మాత్రం రాత్రికి రాత్రే కదిలిస్తున్నారని బాధితులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**జిల్లా కలెక్టర్ స్పందించాలి :**

కలెక్టర్ ఆఫీస్ నుండి ప్రమోషన్ మీద వచ్చిన కొత్త ఆర్‌డీఓ రెగ్యులర్ గా కోర్టులు నిర్వహిస్తూ, పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను చట్టప్రకారం పరిష్కరిస్తారని డివిజన్ ప్రజలంతా ఎంతో ఆశగా భావించారు కానీ ఈ కొత్త ఆర్‌డీఓ సామాజిక వర్గ పక్షపాత తీరు చూస్తుంటే "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న సామెత గుర్తుకొస్తోందని బాధితులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు సూళ్లూరుపేట ఆర్‌డీఓ డివిజన్ లో సాగుతున్న ఈ రెవెన్యూ నిర్లక్ష్యంపై, పక్షపాత ధోరణిపై మరియు నిరుపేదల అసైన్‌మెంట్ భూముల అక్రమ బదలాయింపులపై తిరుపతి జిల్లా కలెక్టర్ తక్షణమే ప్రత్యేక నివేదిక తెప్పించుకోవాలి ఆర్‌డీఓ ఆఫీస్ లో నెలల తరబడి పెండింగ్ లో ఉన్న 11 మండలాల భూ సమస్యలపై సమగ్ర విచారణ జరిపి, చట్టాన్ని మరియు నిష్పక్షపాతాన్ని తుంగలో తొక్కుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుని, నిజమైన పేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఈ ప్రాంత ప్రజలు, భూ బాధితులు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

## సంపాదకీయం

### జనాభా కాదు..మౌళిక వసతులు ఆలోచించండి !

దేశంలో ప్రస్తుతం ఉన్న జనాభాకే సరైన మౌళిక సదుపయాలు లేవు. విద్య,వైద్యం అందించే స్థితిలో ప్రభుత్వాలు లేవు. అలాగే నిత్యావసరాలు అందడం లేదు. ఉండడానికి ఇల్లు లేదు. దేశంలో అత్యధిక జనాభాకు కనీస గూడు కూడా కరువే. ఘనత వహించిన పాలకుల తీరు కారణంగా ప్రజలు నానా అగచాట్లు పడుతున్నా పాలకులకు పట్టింపు లేదు. ధాన్యం దిగుబడులు పెరుగుతున్నా, వాటిని సకాలంలో సేకరించే యంత్రాంగం లేదు. ఉన్న జనాభాను పనులకు ఉపయోగించుకునే తెలివి లేకుండా పోయింది. ఇదంతా కూడా కేవలం వ్యవస్థాగత లోపంతో పాటు, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం, పరిపాలనానుభం లేకపోవడం ప్రధాన కారణంగా చూడాలి. ఇలాంటి సమయంలో ఈ మధ్య ఎపి సిఎం చంద్రబాబు పిల్లలను కనండి.. డబ్బులు పడేస్తాను అంటూ ప్రచారంతో ఊదరగొడుతున్నారు. తను ఒక్క కొడుకునే కన్నాడు. తన కొడుకు లోకేశ్ కూడా ఒక్క పిల్లాడిని కని మిన్నకున్నారు. చంద్రబాబు పిలుపు ఇంటికి పనికిరాదా అన్నది చెప్పాలి. కనీస మౌళిక వసతులు కల్పించేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారా అన్నది చెప్పాలి. ఇవేవీ కల్పించ కుండా పిల్లలను కని పడేసతే వారికి తిండి,బట్ట, చదువుసంధ్యా, వైద్యం ఎవరు అందిస్తారో చెప్పాలి. ఇందుకు గ్యారెంటీ ఇవ్వగలరా అన్నది చెప్పాలి. ఇప్పుడున్న పిల్లలకు ఈ రకమైన వసతులు కల్పించడానికి ఏం చేస్తున్నారో చంద్రబాబుతో సహా పాలకులంతా ప్రకటించాలి. దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకుని వెళ్లే బదులు ఇలా తిరోగమనం వైపు తీసుకుని వెళ్లే యత్నంలో రాజకీయ కోణం తప్ప మరోటి లేదు. జనాభా నియంత్రణ లేకపోవడంతో దేశంపై ఎంతగా భారం పడుఉతందో చెప్పడం లేదు. ప్రజలు త్యాగాలు చేస్తుంటే... నాయకులు భోగాలు అనుభవిస్తున్నారు. కేవలం సీట్లు పెంచుకోవడం అన్న ధ్యాస తప్ప మరోటి లేదు. జనాభా పెరిగితే రేపటి అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లలో కోత ఉండదన్న దురుద్దేశం ఇందులో దాగి ఉందనడంలో సందేహం లేదు. దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గిన కారణంగా నియోజక వర్గాల పునర్విభజన జరిగితే, నష్టపోతాం కనుక జనాభాను పెంచాల్సి ఉందని,అందుకు మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలని చంద్రబాబు నాయుడు సెలవిచ్చారు. ఎక్కడకు వెళ్లినా , కార్యక్రమం ఏదైనా జనాభా పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చబుతున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కనే మహిళలకు, పిల్లలకు ప్రోత్సాహకాలను కూడా ప్రకటించారు. మూడవ సంతానానికి రూ.30 వేలు, నాల్గవ సంతానానికి రూ.40 వేలు నగదు సహాయం చేస్తామని, ఆర్థికాభివృద్ధి బాగుంటే మరింత ఎక్కువ ఇవ్వడానికి కూడా సిద్ధమని ప్రకటించారు. అసలు ఈ పిల్లలను కనడానికి కనీసం ఆస్పత్రి సౌకర్యాలు లేని ఎన్నో గ్రామాలు ఉన్నాయి. ముందుగా ఆయా గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలన్న ఆలోచన కూడా రావడం లేదు. ఎవరి ప్రయోజనాల కోసం మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలో చెప్పాలి. పిల్లను కనడం వల్ల వచ్చే సౌలభ్యం ఏమిటో చెప్పాలి. ఈ ప్రోత్సాహకాలు ప్రకటించడం ద్వారా గ్రామీణ మహిళల కుటుంబాల్లో డబ్బు కోసం ఒత్తిడి పెరుగుతోంది. ఈ విషయం చంద్రబాబు గ్రహించినట్లు లేదు.ప్రోత్సాహకాలు మాత్రమే మహిళలు ఆరోగ్యంగా, గౌరవప్రదమైన జీవితాన్ని గడపడానికి, పిల్లలు సురక్షితమైన వాతావరణంలో పెరగడానికి అవకాశాలు కల్పిస్తాయని భరోసా ఇవ్వగలరా అన్నది చెప్పాలి. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రామికులను సరఫరా చేయడానికి, మహిళలను ఇంటికి పరిమితం చేయడానికి మాత్రమే ఇది ఉపయోగ పడుతుంది. దేశ జనాభా ఇప్పటికే విపరీతంగా పెరిగింది. బాల్యం అంతా వెట్టిలో సాగుతోంది. జనాభా పెరుగుదల దేశంలో అసమానతలను పెంచింది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అభద్రత, హింస, అత్యాచారాలు, అశాంతి పెరిగినట్లుగా అన్ని గణాంకాలు, నివేదికలు తెలియచేస్తున్నాయి. మహిళల విద్య, ఉపాధి, పౌష్టికతకు సంబంధించిన అంశాలలో వెనకబడుతున్నాం. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని సూచించడం ద్వారా గ్రామీణ కుటుంబాల్లో భారం మోపడం తప్ప మరోటి కాదు. పిల్లను కనడానికి సరైన ఆస్పత్రులు లేవు. పెంచడానికి సరైన భద్రత లేదు. పెంచిన తరవాత చదివించేం దుకు సరైన పాఠశాలలు లేవు. వారిని సమర్థులైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అనువైన వాతావరణం లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే మహిళలు పిల్లల్ని కనే క్రమంలో శారీరక, మానసిక మార్పులు, ఒత్తిళ్లకు లోనుకావాల్సి ఉంటుంది. వాటిని అధిగమించడానికి అవసరమైన వైద్యం ఎక్కువ శాతం మహిళలకు అందుబాటులో లేదు. మరీ ముఖ్యంగా గ్రామీణ, గిరిజన మహిళలకు ఇలాంటి సమస్య ఎక్కువ. డోలీ లేకుండా గర్భిణిని తరలించే సౌకర్యం కల్పించని పాలకులు ఇఇ గుర్తుకు రావడం లేదు. సమాజంలో మార్పులు వస్తున్నా, ఆర్థిక స్వాతంత్ర్యం పెరిగినా ఇంకా మహిళలు అణచివేతకు గురవుతున్నారు. 21 ఏళ్లు నిండినప్పటి నుంచి మహిళల మీదపెళ్లి ఒత్తిడి పెరుగుతంది. పెళ్లి అయితే పిల్లలను కనమని ఒత్తిడి కుటుంబ సభ్యుల నుంచి ఉంటుంది. ఇక ప్రోత్సాహకాలు ఇస్తున్నారంటే ఆ ఒత్తిడి మరింత తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికే చాలా మంది మహిళలు కెరీర్, కుటుంబం రెండింటిని బ్యాలెన్స్ చేసుకోవడంలో అనేక ఒత్తిళ్లకు గురవుతున్నారు. వెనకటికి లాగా ఉమ్మడి కుటుంబాలు లేవు.

నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ప్రభుత్వ అజమాయిషీలో తీసుకుని రావడంపై ముందుగా పాలకులు దృష్టి సారించాలి. ఇస్తామన్న ప్రోత్సాహక డబ్బు ఇందుకోసం వెచ్చించాలి. అందరూ ఉపాధిని హక్కుగా పొందగలిగేలా పరిస్తితిని సృష్టించాలి. స్కూళ్లతో పాటు ఆటస్థలాలు, పార్కులు, సాంస్కృతిక వికాసం కోసం లైబ్రరీలు, పాటలు, డాన్సులు నేర్పే సంస్థలను కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలి. అప్పడు జనాభా నియంత్రణను ఎవ్వరు కూడా పాటించరు.

# జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శించిన పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

ప్లాంట్ ప్రతినిధులతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అవుతున్న వ్యయం, ప్లాంట్ రోజువారీ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ఎంత? అలాగే యూనిట్ విక్రయ ఛార్జీల వివరాలు ఏంటి? అనే అంశాలను ప్లాంట్ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరంగా వివరించారు. ఈ పర్యటనలో కాకినాడలో నిర్మిస్తున్న జిందాల్ ప్లాంట్ ఆలస్యంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాకినాడ జిందాల్ ప్లాంట్ ఇంకా ఎందుకు వినియోగంలోకి రాలేదని ఆయన ప్రశ్నించగా... రాబోయే నవంబరు లోపు ఆ ప్లాంట్‌ను కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని జిందాల్ ప్రతినిధులు డిప్యూటీ సీఎంకు హామీ ఇచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా.. ఇటువంటి విద్యుత్ ప్లాంట్ల వల్ల పరిసర ప్రాంతాల్లో కాలుష్యం ఏ మేరకు పెరుగుతోంది, దాన్ని అదుపు చేయడానికి తీసుకుంటున్న జాగ్రత్తలు ఏమిటనే దానిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. దీనిపై జిందాల్ ప్రతినిధులు స్పందిస్తూ.. కాలుష్య నియంత్రణ మండలి ఏడాదికి నాలుగుసార్లు ప్లాంట్‌ను పరిశీలించి నివేదిక ఇస్తోందని ఉపముఖ్యమంత్రికి వివరించారు.



# నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు

'మేమేమన్నా దీవానాగాళ్లమా.. మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాను తిట్టిన తిట్ల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలను తిడుతున్నారని, ఎక్కడైనా దొరికితే తన్నేలా ఉన్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని, యూరియా



ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టపడి పంట పండిద్దామంటే అటు రైతుబంధు వేయడం లేదని, ఇటు కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, గ్రామాల్లో రైతులు చెప్పలేని గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన జిల్లాల ప్రజలంతా ఇవాళ తిరుగుబాటు మూడ్‌లో ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

# తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో స్పైస్ జెట్

నిర్దేశిత గడువులోగా స్పైస్‌జెట్ రిటర్నులు దాఖలు చేయకపోవడంతో జీఎస్టీ చట్టంలోని సెక్షన్-62 కింద అధికారులు ప్రొవిజనల్ అసెస్‌మెంట్ నిర్వహించి ఈ పన్ను డిమాండ్‌ను ఖరారు చేశారు. నవంబర్ నెలకు రూ. 44.44 కోట్లు, డిసెంబర్‌కు రూ. 43.79 కోట్లు, జనవరికి రూ. 12.19 కోట్లు, ఫిబ్రవరికి రూ. 12.10 కోట్లు, మార్చి నెలకు రూ. 12.12 కోట్ల చొప్పున బకాయిలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్ రద్దుకు సంబంధించి ఈ నెల 25 న షోకాజ్ నోటీసు జారీ చేసినప్పటికీ, సంస్థ నుంచి ఇంకా పూర్తిస్థాయి స్పందన రాలేదని తెలుస్తోంది. "పెండింగ్‌లో ఉన్న రిటర్నులను స్పైస్‌జెట్ వెంటనే దాఖలు చేసి, చట్టపరమైన నిబంధనలు పాటించకపోతే, కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఓ అధికారి స్పష్టం చేశారు. కాగా, స్పైస్‌జెట్ ఇప్పటికే తీవ్ర నష్టాల్లో కొనసాగుతోంది. 2025 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.621 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించింది. నిన్నటి ట్రేడింగ్‌లో బిఎస్‌ఈలో స్పైస్‌జెట్ షేరు ధర 0.47 శాతం తగ్గి రూ.12.75 వద్ద ముగిసింది.




## దేశానికి విద్యావంతుడైన ప్రధాని అవసరం : కేజ్రీవాల్



నీట్ పరీక్షల్లో పేపర్ లీకేజీని అడ్డుకునేందుకు ఆర్మీ వాహనాలను వినియోగించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఆయన మండిపడ్డారు. ఇది పేపర్ లీకేజీలను అడ్డుకునేందుకు కాదని, కేవలం ప్రదర్శన కోసమే కేంద్ర ప్రభుత్వం ఈ వ్యాఖ్యలు చేసిందని మండిపడ్డారు. ఆర్మీ వాహనాలు ప్రశ్నాపత్రాల లీకేజీని అడ్డుకుంటాయా అని కేంద్రాన్ని నిలదీశారు. కేంద్ర ప్రభుత్వం నిరక్షరాస్యుల్లాగా వ్యవహరిస్తోందని అన్నారు. పేపర్ లీకేజీలను అడ్డుకునే ఉద్దేశ్యం మోడీ ప్రభుత్వానికి లేదని, విద్యావ్యవస్థ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయిందని అన్నారు. తన ఫిజిక్స్ పేపర్‌లో అవకతవకలపై ఆందోళన వ్యక్తం చేసిన 12వ తరగతి విద్యార్థి వేదాంత్ ఉదంతాన్ని కూడా కేజ్రీవాల్ ప్రస్తావించారు. బిజెపి ట్రోల్ సైన్యం వేదాంత్ ను ట్రోల్ చేసిందని, అతనిని పాకిస్తానీ అని, దేశద్రోహి అని పిలిచిందని, ఇదంతా విద్యను మాఫియాగా మార్చిన వ్యక్తులను కాపాడుకునేందుకేనని అన్నారు.

## మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

సర్వర్ లోపం కారణంగా కొన్ని పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన పరీక్షను సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారు. విద్యార్థులను మధ్యాహ్నం 2:30 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతించారు. సాంకేతిక సమస్యను పరిష్కరించామని, పరీక్ష సమయం కోల్పోయిన విద్యార్థులకు నష్టపరిహారంగా అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో జరిగిన ఇతర పరీక్షల వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "నీట్, సీబీఎస్ఈ, ఎస్సెస్సీ, ఈరోజు సీయూఈటీ. నాలుగు పరీక్షలు. కోటి మంది విద్యార్థులు. కానీ ఒక్కదాన్నీ నిజాయితీగా నిర్వహించలేకపోయారు" అని ఆయన ఆరోపించారు. భారత్‌ను 'విశ్వగురువు'గా మారుస్తున్నామని చెబుతూనే, మరోవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలు, పారదర్శకత లోపంపై ఈ ఘటన మరోసారి ఆందోళనలను రేకెత్తించింది.

## ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు

ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ. 148 కోట్లు



విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి సూచించారు.

# ఐపిఎల్‌లో అరుదైన ఘనత

## వరుసగా రెండుసార్లు హిట్ వికెట్‌గా సాయిసుదర్శన్

**చండీఘడ్,** ఐపీఎల్-2026 సీజన్‌లో రెండుసార్లు సాయిసుదర్శన్ హిట్ వికెట్‌గా వెనుతిరిగాడు. వరుస రెండు మ్యాచుల్లో ఇది జరిగింది. బెంగుళూరు, గుజరాత్‌లతో జరిగిన మ్యచ్‌లలో సాయిసుదర్శన్ హిట్ వికెట్‌గా వెనుతిరిగాడు. ఇకపోతే క్వాలిఫయర్-2లో గుజరాత్ టైటాన్స్ మరోసారి సత్తాచాటింది. రాజస్థాన్ రాయల్స్ నిర్దేశించిన 215 పరుగుల భారీ లక్ష్యాన్ని 3 వికెట్లు కోల్పోయి ఛేదించి, బెంగళూరుతో తుదిపోరుకు అర్హత సాధించింది. అయితే.. ఈ మ్యాచ్‌లో జీటీ ఓపెనర్ సాయి సుదర్శన్ ఔటైన తీరే చర్చనీయాంశమవుతోంది. బ్రిజేష్ శర్మ బౌలింగ్‌లో థర్డ్‌మ్యాన్ వైపు బౌండరీ కొట్టిన అనంతరం అతడి చేతిలోని బ్యాట్ జారి నేరుగా వికెట్లను తాకడంతో హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. అంతకుముందు క్వాలిఫయర్-1లో జరిగిన మ్యాచ్‌లోనూ ఆర్సీబీపై ఇదే తరహాలో ఔటయ్యాడు. దీంతో ఐపీఎల్‌లో వరుసగా 2 ఇన్నింగ్స్‌ల్లో హిట్ వికెట్‌గా వెనుదిరిగిన తొలి బ్యాటర్‌గా కోరుకుని రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు సాయి సుదర్శన్. మ్యాచ్ అనంతరం తాను ఔటైన తీరుపై సాయి సుదర్శన్‌కు ఓ ప్రశ్నకు అతడు సరదాగా స్పందించాడు. 'ఇకపై బ్యాట్ చేతికి అతుక్కుని ఉండేలా గ్రిప్ టెక్నిక్‌లు ఏవైనా ఉన్నాయేమో ప్రయత్నించాలి' అని నవ్వుతూ సమాధానమిచ్చాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో ఇన్నింగ్స్ ఆరంభించిన సాయి సుదర్శన్.. తొలి వికెట్‌కు 167 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. ఐపీఎల్ ప్లేఆఫ్స్ చరిత్రలో ఏ వికెట్‌కైనా ఇదే అత్యధికం. గతంలో చెన్నై సూపర్ కింగ్స్ తరపున మైక్ హస్సీ, మురళీ విజయ్ 159 పరుగులు జోడించగా.. ఆ రికార్డును వీరు అధిగమించారు. అంతేకాకుండా గిల్-సుదర్శన్ జోడీ మరో ఘనతనూ సొంతం చేసుకుంది. టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధికంగా 100కు పైగా భాగస్వామ్యాలు నెలకొల్పిన జోడీగా అవతరించింది. వీరిరువురూ 11 సెంచరీ భాగస్వామ్యాలతో.. క్రిస్ గేల్-కోహ్లీ, బాబర్ ఆజమ్-మహ్మద్ రిజ్వాన్, డివిలియర్స్-కోహ్లీ జోడీలను వెనక్కి నెట్టారు. క మ్యాచ్ విషయానికొస్తే.. 215 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో గిల్(53 బంతుల్లో 104) అద్భుత శతకంతో మెరిశాడు. మరోవైపు సాయి సుదర్శన్ 32 బంతుల్లో 58 పరుగులతో చెలరేగాడు. వీరి దూకుడుకు రాజస్థాన్ బౌలర్లు పూర్తిగా చేతులెత్తేశారు. జీటీ చరిత్రలో ఇదే అత్యధిక లక్ష్య ఛేదన కావడం విశేషం. అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆర్‌ఆర్ 20 ఓవర్లలో 214/6 పరుగులు చేసింది. 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ 47 బంతుల్లో 96 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆకట్టుకోగా.. రవీంద్ర జడేజా 45 పరుగులతో రాణించాడు.

## కొలంబియా సమీపంలో పసిఫిక్‌లో నౌకపై అమెరికా దాడి

నార్కో టెర్రరిజాన్ని అంతమొందించడానికి ఆపరేషన్ సదరన్ స్పియర్ పేరిట అమెరికా దాడులు చేస్తోంది.

ఇప్పటివరకు ఈ ఆపరేషన్ 190 మంది మీతి చెందారు. పది మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు. ఈ మంగళవారం జరిపిన దాడిలో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు.



# మచిలీపట్నం బీచ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

**రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర**
**పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి**
**అధికారులతో కలిసి బీచ్ ప్రాంతంలో అభివృద్ధి పనుల క్షేత్రస్థాయి పరిశీలన**



మచిలీపట్నం/ రూరల్ ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నంను రాష్ట్రంలోనే ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైంజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మచిలీపట్నం బీచ్ ప్రాంతంలో పర్యా టక రంగాన్ని బలోపేతం చేసేందుకు చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన అధికా రులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సంద ర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, బందరు బీచ్‌కు చారిత్రక ప్రాధాన్యత ఉందని, దీనిని పర్యాటకంగా మరింత ముం దుకు తీసుకెళ్లడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బీచ్ అందాలను ఆస్వాదించడానికి వచ్చే పర్యాటకు లకు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ప్రణాళికతో సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశిం చారు.

మంత్రిగారి ముఖ్య సూచనలు – ఆదేశాలు
మౌలిక వసతుల కల్పన బీచ్‌కు వచ్చే పర్యాటకుల కోసం తాగునీరు, రవాణా, లైటింగ్, కూర్చోవడానికి వీలుగా సిట్టింగ్ బెంచీలు మరియు అధునాతన మరుగుదొడ్ల వసతిని త్వరి తగతిన పూర్తి చేయాలి.

భద్రతకు ప్రాధాన్యత సందర్శకులు, ముఖ్యంగా మహిళలు, పిల్లల రక్షణ కోసం బీచ్ పరిసరాల్లో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలి.సమయపాలన పాటించాలి ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను నిలదీశారు.మచి లీపట్నం రూపురేఖలను మార్చడమే కాకుండా, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెంచేలా ఈ పర్యాటక ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని మంత్రి భరోసా ఇచ్చారు.
ఈ పర్యటనలో మంత్రి వెంట వివిధ శాఖల ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసేవలో మంత్రి కొల్లు రవీంద్ర స్వయంగా రోడ్డుపైకి వచ్చి చెట్ల తొలగింపు

**బీచ్ రోడ్డులో వర్షాలకు కూలిన వృక్షాలు**
**ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి, పర్యాటకులకు ఇబ్బంది లేకుండా చర్యలు**
**అధికారులు అప్రమత్తంగా ఉండాలి మంత్రి ఆదేశం**



మచిలీపట్నం/ రూరల్ ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం నియోజకవర్గ ప్రజల భద్రత, పర్యాటకుల సౌకర్యమే ధ్యేయంగా రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర మరోసారి తన ప్రత్యేకతను చాటు కున్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, బలమైన గాలుల కారణంగా మచిలీపట్నం ప్రసిద్ధ బీచ్ రోడ్డులో వృక్షాలు నేలకొరిగాయి. దీనివల్ల బీచ్‌కు వెళ్లే పర్యాటకులకు, స్థానిక వాహనదారులకు అంతరాయం ఏర్పడిందిఈ విషయాన్ని గమనించిన మంత్రి కొల్లు రవీంద్ర తక్షణమే స్పందించి స్వయంగా రంగంలోకి దిగారు. అధికారుల కోసం వేచి చూడకుండా, ఆయ నే స్వయంగా కూలిన వృక్షాలను తొలగించే పనుల్లో పాలుపంచుకుని అక్కడి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ప్రజల భద్రత, పర్యాటకుల సౌకర్యమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ప్రకృతి వైపరీత్యాల సమయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజా సేవకు పునరంకితం కావాలి.కొల్లు రవీంద్ర, రాష్ట్ర మంత్రిపర్యాటకులకు తప్పిన ఇబ్బందులుసెలవు దినాల్లో మచిలీపట్నం బీచ్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య భారీగా ఉంటుంది. రోడ్డుపై చెట్లు కూలడంతో ట్రాఫిక్ నిలిచిపోయే ప్రమాదం ఏర్పడింది. అయితే మంత్రి స్వయంగా పర్యవేక్షించి యుద్ధప్రాతిపదికన రోడ్డును క్లియర్ చేయించడంతో పర్యాటకులు ఎలాంటి అంతరాయం లేకుండా సురక్షితంగా ప్రయాణించారు. మంత్రి చూపిన చొరవపై, ఆయన నిబద్ధతపై స్థానిక ప్రజలు, పర్యాటకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అధికారులకు కఠిన ఆదేశాలుఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర అధికారులతో మాట్లాడుతూ.. వర్షాల గాలుల నేపథ్యంలో ఎక్కడా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణమే స్పందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

## మచిలీపట్నం స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించిన మంత్రి కొల్లు రవీంద్ర

**క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం**
**అధికారులతో కలిసి 4వ డివిజన్ పూల్ పర్యవేక్షణ**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం నగరంలోని 4వ డివిజన్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను రాష్ట్ర మైనింగ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం నాడు స్వయంగా పరిశీలించారు. స్థానిక యువత, క్రీడాకారులకు ఈ స్విమ్మింగ్ పూల్ ద్వారా మరింత మెరుగైన, అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకు రావడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.స్విమ్మింగ్ పూల్ నిర్వహణ, అందులో ఉన్న సదుపాయాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన ఆధునీకరణ పనులపై మంత్రి అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ...స్థానిక యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు, వారికి సరైన వేదికను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. స్విమ్మింగ్ పూల్‌లో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు త్వరలోనే అవసరమైన నిధులతో దీనిని మరింతగా అభివృద్ధి చేస్తాం.ఈ పర్యటనలో స్థానిక ప్రజా ప్రతి నిధులు, క్రీడా శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మంత్రి చొరవ పట్ల స్థానిక క్రీడాకారులు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## జూన్ 1న కాకినాడ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన

**చామవరంలో భారీ ఏర్పాట్లు**
**తుని నియోజకవర్గంలో పర్యటించనున్న సీఎం**
**ప్రజావేదిక ద్వారా ప్రజలతో నేరుగా మమేకం**
**ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సిద్ధం**
**తునిలో పండుగ వాతావరణం**



**భద్రత, సౌకర్యాలపై అధికారులతో సమీక్షించిన ఎంపీ సానా సతీష్ బాబు**

విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల జూన్ 1వ తేదీన కాకినాడ జిల్లా తుని నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో తుని మండలం చామవరం గ్రామంలో సీఎం పర్యటన కోసం యంత్రాంగం భారీ ఏర్పా ట్లు చేస్తోంది.ప్రత్యేక ఆకర్షణగా 'ప్రజావేదిక'ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సాగనున్న ముఖ్యమంత్రి పర్యటన లో భాగంగా, చామవరం గ్రామంలో ఏర్పాటు చేయనున్న 'ప్రజావేదిక' ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీఎం ప్రత్యేక సమయాన్ని కేటాయించనున్నారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనుండటంతో లబ్ధిదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధ్ర ప్రసాద్‌తో కలిసి శనివారం చామవరం గ్రామంలో పర్యటించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక నిర్మాణం, భారీ బహిరంగ సభకు వచ్చే ప్రజల కోసం కనీస సౌకర్యాలు (నీరు, నీడ, పార్కింగ్) యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా, పోలీస్ అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎస్పీని కోరారు.



ముఖ్యమంత్రి రాకతో తుని నియోజకవర్గంలో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. సీఎం పర్యటనలో భాగంగా పార్టీ క్యాడర్‌తో ప్రత్యేక సమావేశం కూడా ఉండటంతో, నియోజకవర్గంలోని ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీ స్థాయిలో తరలివచ్చేందుకు సిద్ధమవుతున్నారు. పర్యటనను విజయవంతం చేసే బాధ్యతను పార్టీ స్థానిక నాయకత్వం భుజాన వేసుకుంది. ఈ పర్యవేక్షణలో ఇంచార్జ్ ఎస్పీ రాహుల్ మీనా, జేసీ అపూర్వ భరత్, పెద్దాపురం ఆర్డీవో, డీఎస్పీ తిలక్, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఈశ్వరుడు తదితర రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే టీడీపీ నాయకులు మోతుకూరి వెంకటేష్, మండల పాక్స్ అధ్యక్షుడు పోలిశెట్టి రామలింగేశ్వరరావు జిల్లాకు చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నరసింహులు సేవలు చిరస్మరణీయం

**ఘనంగా జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి పదవీ విరమణ సన్మాన సభ**
**హాజరైన రాష్ట్ర సంచాలకులు . దామోదర్ నాయుడు, ఏపీఎల్‌డీఏ సీఈఓ . శ్రీనివాసరావు**
**ఆప్యాయత, అనుబంధాల మధ్య వీడ్కోలు పలికిన సహోద్యోగులు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి . ఎన్. చి. నరసింహులు పదవీ విరమణ సన్మాన సభ స్థానిక జెడ్పీ కన్వె న్షన్ హాల్‌లో అత్యంత వైభవంగా, ఆప్యాయ వాతావరణంలో జరిగింది. సుదీర్ఘ కాలం పాటు శాఖకు ఆయన అందించిన విశిష్ట సేవలను కొనియా డుతూ జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది, పశువైద్యులు మరియు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనను ఘనంగా సత్కరించారు.33 ఏళ్ల నిరంతర సేవ ప్రస్థానం... నరసింహులు గారు గత 33 సంవత్సరాలుగా పశుసంవర్ధక శాఖలో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించి, జిల్లా అధికారిగా పదవీ విరమణ పొందారు. తన సుదీర్ఘ ప్రస్థానంలో ఆయన చూపిన క్రమశిక్షణ, అంకితభావం, పశుగ్రాస అభివృద్ధి మరియు పశువైద్య సేవల విస్తరణలో ఆయన చేసిన కృషిని సభలో పలువురు వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు.ముఖ్య అతిథుల ప్రశంసల జల్లుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ సంచాలకులు (డైరెక్టర్) టి. దామోదర్ నాయుడు మరియు ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (APLDA) సీఈఓ . ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ... నరసింహులు సేవలు శాఖకు ఎనలేనివని కొనియా డారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో ఆయన పోషిం చిన పాత్ర అద్భుతమని, ఆయన విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా సాగాలని ఆకాంక్షించారు.ఘన సన్మానం - జ్ఞాపి కల బహూకరణఈ సందర్భంగా సహోద్యోగులు, పశువైద్యులు నరసింహులు తో తమ కున్న అనుబంధాన్ని, మధుర స్మృతులను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం. నరసింహులు దంపతులను వేదికపై దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమక్షంలో జరిగిన ఈ వీడ్కోలు సభ అత్యంత విజయవంతంగా ముగిసింది.

## బాధితుల పాలిట ఆపద్బాంధవుడు బండి రామకృష్ణ

**కట్టుబట్టలతో మిగిలిన పేద కుటుంబానికి అండగా జనసేన**
**రూ. 5వేల నగదు, నిత్యావసరాలు, ఇంటి పైకప్పు రేకులు పంపిణీ**
**మచిలీపట్నం సాంస్కృతికం**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ఏడో డివిజన్ ఎస్టీ కాల నీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో సర్వస్వం కోల్పోయిన మర్రి నరసింహారావు కుటుం బానికి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రామకృష్ణ కొండంత అండగా నిలిచారు. డివిజన్ ఇన్‌చార్జ్ తిరుమలశెట్టి నాగరాజు అందిం చిన సమాచారంతో శనివారం ఆయన ఎస్టీ కాలనీలో పర్యటించారు. ప్రమాద బాధితులను పరామ ర్శించి, వారికి ధైర్యం చెప్పారు. అగ్నిప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు.ప్రాణాలు దక్కాయి.. సర్వస్వం పోయింది. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నరసింహారావు ఇల్లు పూర్తిగా కాలి బూడిదైందని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుబట్టలతో, ఇద్దరు కుమార్తెలను పట్టుకుని ప్రాణాలు దక్కించుకున్నారని తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.తక్షణ సహాయం.. ప్రభుత్వం తోనూ మాట్లాడాం.. బాధిత కుటుంబానికి జనసేన పార్టీ తరపున తక్షణ సాయంగా రూ. 5,000 నగదు, నిత్యావసర వస్తువులు, మరియు ఇల్లు తిరిగి నిర్మించుకోవడానికి అవసరమైన పైకప్పు రేకులను బండి రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ప్రభుత్వం నుంచి కూడా బాధిత కుటుం బానికి పూర్తిస్థాయి సహాయం అందేలా ఉన్నతాధికారులతో మాట్లాడామని, త్వరలోనే న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మానవతావాదులు, స్వచ్ఛం ద సంస్థలు కూడా ముందుకొచ్చి ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్య క్రమంలో జనసేన పార్టీ నాయకులు గడ్డం రాజు, మహమ్మద్ సమీర్, ఈమని మణిబాబు, గంప ల కృష్ణ, ఉడుముల బుజ్జి, కూనపురెడ్డి ప్రసాద్, తోట రాజేష్, చలమలశెట్టి రమేష్, బొద్దుల పవన్, తోట నాగ పవన్ కుమార్, ఎస్టీ కాలనీ ప్రజలు మరియు జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ హోరు

**ప్రతి డివిజన్‌లో నగరపాలక సంస్థ ప్రత్యేక డ్రైవ్**
**స్వయంగా రంగంలోకి దిగిన మున్సిపల్ కమీషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ**



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి
రాష్ట్ర ప్రభుత్వ పిలుపులో భాగంగా మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ పారి శుద్ధ్య పనులు శరవేగంగా సాగు తున్నాయి. శనివారం నాడు నగరంలోని అన్ని డివిజన్ల పరిధి లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చోడే వీర వెంకట సత్య బాపిరాజు స్వయంగా క్షేత్రస్థాయిలో పాల్గొని పనుల ను పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా పారిశుధ్య పనుల్లో భాగస్వాములు కావడంతో మున్సిపల్ సిబ్బంది, స్వర్ణ వార్డు సిబ్బందిలో సరికొత్త ఉత్సాహం నెలకొంది.నేడు చేపట్టిన ముఖ్య పనులు:చెత్తాచెదారం తొలగింపు: మచిలీపట్నం నగర పరిసరాల్లో ఎక్కడికక్కడ పేరుకుపోయిన పాత వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని సిబ్బంది పూర్తిగా తొలగించారు.డివైడర్ల సుందరీకరణ: నగరంలోని ప్రధాన రహదారుల డివైడర్ల మధ్య పెరిగిన పిచ్చి మొక్కలను, అక్కడ పేరుకుపోయిన మురికిని తొలగించి శుభ్రం చేశారు.నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా మార్చడమే లక్ష్యం: మున్సిపల్ కమిషనర్"మన మచిలీపట్నం నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మార్చడం మనందరి బాధ్యత. బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేసి నగర రూపురేఖలను దెబ్బతీయవద్దు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద తడి-పొడి చెత్తను వేరు చేసి, మున్సిపల్ వాహనాలకు మాత్రమే అందించాలి. నగరపాలక సంస్థ చేపడుతున్న ఈ స్వచ్ఛ భారత్ సంకల్పానికి ప్రజలందరూ సంపూర్ణంగా సహకరించాలి."పాల్గొన్న ప్రముఖులు, అధికారులు:ఈ ముమ్మర పారిశుధ్య డ్రైవ్‌లో మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ డిసిఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ,పిన్నిశెట్టి వేణుఛాయాదేవిఅసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాలరావుమెప్మా పీడీ పి. సాయిబాబుమున్సిపల్ హెల్త్ ఆఫీసర్ అడపా సుబ్రహ్మణ్యంజిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణిమానవత స్వచ్ఛంద సంస్థ కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రిస్థానిక ప్రజాప్రతినిధులతో పాటు మున్సిపల్ అధికారులు, స్వర్ణ వార్డు సిబ్బంది మరియు మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 35 ఏళ్ల నిరుపమాన సేవలు కృష్ణాజిల్లా జెడిఏ పద్మావతి పదవీ విరమణ

**మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో ఘనంగా వీడ్కోలు సభ..**
**తరలివచ్చిన వ్యవసాయ శాఖ అధికారులు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
వ్యవసాయ శాఖలో సుదీర్ఘకాలం పాటు వివిధ హోదాలలో అంకితభావంతో పనిచేసి, రైతన్నల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న కృష్ణాజిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ (JDA) పద్మావతి రేపు (ఆదివారం) పదవీ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా శనివారం మచిలీపట్నంలోని మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో ఆమెకు జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు.రైతు పక్షపాతిగా ప్రత్యేక గుర్తింపుగడిచిన 35 సంవత్సరాలుగా వ్యవసాయ శాఖలో కింది స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయి జెడిఏ వరకు ఆమె అందించిన సేవలను ఈ సభలో వక్తలు కొనియాడారు. విధుల్లో ఎక్కడా రాజీ పడకుండా, నిరంతరం రైతుల సంక్షేమం కోసం తపించే అధి కా రిగా పద్మావతి గారు కృష్ణా జిల్లా వ్యాప్తంగా రైతన్నల మన్ననలు పొందారని కొనియాడారు. జెడి ఏగా ఆమె హయాంలో జిల్లాలో వ్యవసాయ రంగం సాధించిన ప్రగతిని, రైతులకు అండగా నిలిచిన తీరును పలువురు అధికారులు గుర్తుచేసుకున్నారు.ఘన సన్మానం – అధికారుల శుభాకాంక్షలుఈ వీడ్కోలు కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన అగ్రికల్చర్ అధికారులు, సిబ్బంది జెడిఏ పద్మావతి ని దుశ్శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆమె శేష జీవితాన్ని ప్రశాంతంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, ఏడిఏలు, ఏఓలు, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రజాభూమి



## జీలుగుమిల్లిలో బాల జగదాంబ అమ్మవారికి ఘన పూజలు



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి ప్రధాన కూడలిలో వెలసిన శ్రీశ్రీశ్రీ బాల జగదాంబ అమ్మవారికి శనివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. గ్రామదేవత శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయం ఎదురుగా నాలుగు రోడ్ల కూడలిలో అమ్మవారి వెలయడం గ్రామానికి శుభపరిణామమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఉదయం నుంచే మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని భక్తులు కోరారు.

## జూన్ 4న వెన్నుపోటుకు రెండేళ్ల సందర్భంగా నిరసన కార్యక్రమం

-వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు.



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనకు నిరసనగా జూన్ 4 న చేయవలసిన నిరసన ర్యాలీ గురించి చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజు ఆదేశాల మేరకు కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ అధ్యక్షతన రావికంపాడు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆరోజు తీసుకునేటువంటి పలు అంశాలు పైన చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వీరిశెట్టి గూడెం మాజీ పంచాయితీ ప్రెసిడెంట్ దేవరపల్లి రామ్ మోహన రావు ,కామవరపుకోట మండల స్సీ సెల్ అధ్యక్షులు సిరిశెట్టి సిద్దిరాజు ,కామవరపుకోట మండల అబ్జర్వర్ ప్రసాద్ రెడ్డి ,అంజిరెడ్డి ,ఏసన్న ,కృష్ణ ,రామ్ బాబు, సింహాచలం ,అంబటి శ్రీను ,వెంకటేశ్వరరావు ,రాజు ,గోతియ్య ,ఆనంద్ ,బాలాజీ ,పోతురాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## శబరాయిగూడెం, సోములగూడెం పోలవరం నిర్వాసితులు ఎస్ డి సి ముందు ఆందోళన



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మండల పరిధిలోని శబరిరాయిగూడెం గ్రామం వద్ద పోలవరం ప్రాజెక్టు వల్ల నిర్వాసితులు అవుతున్న శబరీరాయిగూడెం, సోములగూడెం గ్రామస్తులు ఎస్ డి సి ఆంజనేయులు ముందు శనివారం ఆందోళన నిర్వహించారు. శబరాయిగూడెం, సోములగూడెం నిర్వాసితులు, స్ట్రక్చర్ వాల్యూషన్ ప్రతి కుటుంబానికి మీకు ఇచ్చిన విలువలో లక్ష రూపాయల వరకు తగ్గిస్తామని ఎస్టిసి చెప్పటంతో నిర్వాసిత ప్రజలు ఆందోళన నిర్వహించారు. దీనికి స్పందించిన ఎస్టిసి ఈ విషయం మాపై అధికారులకు చెప్పి ఏవో తో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వటంతో నిర్వాసిత ప్రజలు ఆందోళన విరమించారు, ఈ ఆందోళనలో శబరిగూడెం శాఖ కార్యదర్శి శాఖ కార్యదర్శి కుకునూరు నాగరాజు, పోలవరం నిర్వాసితులు అఖిలపక్ష నాయకులుదుర్గారావు, వడ్లది రమేష్, తాటి రామకృష్ణ, రాజయ్య, ప్రసాద్, రంగారావు, గంగాధర్, చిన్నక్క కన్నయ్య, ఎంకన్న, సాయిబాబు సత్యనారాయణ పెంటయ్య, ఎర్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్శకరత్న దాసరి వర్ధంతి వేడుక



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

బహు ముఖ ప్రజ్ఞాశాలి,పాలకొల్లు కళామతల్లి ముద్దుబిడ్డ, నటుడు,నాటక సినీ,పాటల, మాటలరచయిత,శతాధికచిత్రాల దర్శకుడు,తన సినిమాలతో సమాజంలోని రుగ్మతలను ఎండగట్టి గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా పాలకొల్లు ఘన కీర్తిని విశ్వావ్యాప్తం చేసిన ఘనత దర్శకరత్నదాసరినారాయణరావు ది అని నిర్వాహుకులు వంగా నరసింహారావు, యర్రంశెట్టి వెంకట రత్నం, మేడికొండ శ్రీనివాసరావు చౌదరి అన్నారు.కీ.శే.దాసరి నారాయణరావు 9 వ వర్ధంతి సందర్భం గా శనివారం స్టానిక కెనాల్ రోడ్డులోని డాక్టర్ దాసరి కాంస్య విగ్రహానికి శనివారం పూలమాల తో ఘనంగా నివాళులు అర్పించారు. దాసరి కాంశ్య విగ్రహ పరిరక్షణ కమిటీ కన్వీనర్ యర్రంశెట్టి వెంకట రత్నం మాట్లాడుతూ ఈ దాసరి కాంశ్య విగ్రహం ఆనాటి స్థానిక శాసన సభ్యులు , నేటి జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు గౌరవ అధ్యక్షులుగా విగ్రహ నిర్మాణ కమిటి గా ఏర్పడి 2019 జనవరి 26 లో ఏర్పాటు చేసుకొని 8 సంవత్సరాలు గా దాసరి జయంతి, వర్ధంతి వేడుకల జరుపుకుంటు దాసరి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ నివాళులర్పి స్తూ స్మరించు కుటున్నాము అని ఆయన తెలిపారు.ఈ వర్ధంతి నివాళులు కార్యక్రమంలో సీనియర్స్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి జి ఎస్ ఎన్ మూర్తి, దాసరి కుటుంబ సభ్యులు దాసరి మహేష్, దాసరి బాలాజీ,గంటా శ్రీనివాస్ చుండూరిరంగయ్యనాయుడు మండేల ఫణినాథ్,ఇనుకొండ శేషాద్రి,గుండుమోగుల వీరాస్వామి,జక్కంపూడి మదన్,కొమ్ముులమురళి, ఎస్ వి రంగారావు,చవాకుల నరేష్ బాబు,పశ్యావుల రవికుమార్, గుడాల హరిబాబు, రాయి సూరిబాబు,చినిమిల్లిశ్రీనివాస్, వితాకులవెంకటరమణచిప్పాడ వామన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు: కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్షమాపణ చెప్పాలి

రెడ్డి అప్పలనాయుడు

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై తెలంగాణకు చెందిన కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు తెలిపారు.శనివారం ఏలూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలు సహజమైనవేనని, అయితే వ్యక్తిగత దూషణలు, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి ముందుకు సాగాలని సూచించారు. పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ తెలంగాణ ప్రజలను, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గౌరవిస్తారని పేర్కొన్న ఆయన, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని పిలుపునిచ్చారు.తెలంగాణలో జనసేనకు పెరుగుతున్న ఆదరణను చూసి కొందరు కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రొఫెసర్ నాగేశ్వరరావుపై కేసులు నమోదు చేయవద్దని పవన్ కళ్యాణ్ ఇప్పటికే సూచించారని గుర్తుచేసిన అప్పలనాయుడు, ఈ వివాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని సంబంధిత కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు.జనసేన పార్టీ తెలంగాణ గడ్డపైనే ఆవిర్భవించిందని, పవన్ కళ్యాణ్‌ను అడ్డుకునే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడేందుకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు పలు అంశాల పైన అవగాహన కార్యక్రమం

జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ బి వెంకటేష్

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



కామవరపుకోట మండలం ఆడమిల్లి గ్రామంలో సీడ్ పెలెటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజరు బి.వెంకటేష్ పాల్గొని, అక్కడి రైతులకు మరియు ప్రకృతి వ్యవసాయ కేడర్కు సీడ్ పెలెటైజేషన్ ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పీఎండ్స్ నవధాన్యాలు ప్రాముఖ్యతను వివరించి, ప్రతి రైతు ఈ విధానాన్ని తమ పొలాల్లో అమలు చేయడంతో పాటు ఇతర రైతులకు కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విత్తనాలను గోమయం మరియు మట్టి మిశ్రమంతో విత్తన గుళికలుగా తయారు చేసి పొలాల్లో చల్లుకోవడం ద్వారా విత్తనాలు ఎక్కువకాలం సురక్షితంగా ఉండటమే కాకుండా, భూమిలో తేమ నిల్వ ఉండి మొలక శాతం పెరుగుతుందని తెలిపారు. రైతులు 25 రకాలు నవధాన్యాలు విత్తనాలను భూమిలో చల్లడం ద్వారా భూసారం పెరగడంతో పాటు సూక్ష్మజీవులకు ఎలాంటి హాని కలగకుండా పంట వైవిధ్యం అభివృద్ధి చెందుతుందని వివరించారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయ కషాయాలు, జీవామృతాలు మరియు గ్రోత్ ప్రమోటర్లు ప్రతి బి ఆర్ సి బయో రిసోర్స్ సెంటర్లో అందుబాటులో ఉంటాయని, అధిక పెట్టుబడులు లేకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ హుస్సేన్, ఎం.టి.ఓ.గోపాల కృష్ణమూర్తి, రైతు సాధికార సంస్థ ఫీల్డ్ లెవల్ కేడర్ సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



### కలెక్టర్‌ను కలిసిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో రాజ్యసభ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.అనంతరం జూన్ 1న తునిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌తో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తునికి వెళ్లారు.

## జీవోల ప్రకారం రావలసిన ప్రతి పైసా నిర్వాసితులకు అందించి తీరాల్సిందే!

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

నిర్వాసితులను క్షోభకు గురిచేస్తే సహించేది లేదనీ, చట్టబద్ధంగా, జీవోల ప్రకారం రావలసిన ప్రతి పైసా నిర్వాసితులకు అందించి తీరాల్సిందేనని, మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ) కారం లక్ష్మి అధికారులను డిమాండ్ చేశారు. శనివారం శబరిరాయిగూడెంలో ఎస్ డి సి ఆంజనేయులు ముందు నిర్వాసితులు చేసిన ఆందోళనపై ఆమె స్పందిస్తూ అధికారుల తీరుపై ఎంపీపీ కారం లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు.బినిర్వాసితులకు ఇదివరకే ఖరారు చేసిన స్ట్రక్చర్ వాల్యూషన్ విలువలో ఏకంగా లక్ష రూపాయల వరకు తగ్గిస్తామని ఎస్డిసి చెప్పడం అత్యంత దుర్మార్గమైన చర్య,



సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ ఆదివాసీ, గిరిజన, గిరిజనేతర నిర్వాసితుల పొట్ట గొట్టాలని చూడటం సమంజసం కాదనీ, చట్టాలు, జీవోలను తుంగలో తొక్కుతున్నారు 2013 భూసేకరణ చట్టం (ఎల్ ఏ ఆర్ ఆర్ యాక్ట్ 2013) ప్రకారం నిర్వాసితులకు పునరావాసం, నష్టపరిహారం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనీ, ప్రభుత్వం విడుదల చేసిన జీవోల (ఆర్ అండ్ ఆర్) ప్రకారం నిర్వాసితులకు పూర్తి స్థాయి ప్యాకేజీలు, ఇళ్ల విలువలు చెల్లించాలనీ, టెక్నికల్ అంశాల నెపంతోనో, రీ-సర్వేల పేరుతోనో ఉన్న విలువను తగ్గించడం చట్టవిరుద్ధం అని అన్నారు. ఒక్క శబరిరాయిగూడెం, సోములగూడెం మాత్రమే కాదు.. వి.ఆర్.పురం మండలంలో ఇంకా చాలామంది నిర్వాసితులకు ఇంటి వెలివేషన్ డబ్బులు ఖాతాల్లో పడలేదనీ దీనివల్ల వందలాది కుటుంబాలు తీవ్ర ఆందోళనలో, మానసిక వేదనలో బతుకుతున్నాయి అని, వెంటనే ఉన్నతాధికారులు స్పందించాలనీ ఆమె డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులతో మాట్లాడి నిర్వాసితులకు సంపూర్ణ న్యాయం చేయాలనీ లేనిపక్షంలో మండల వ్యాప్తంగా నిర్వాసితులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం, అనీ ఆమె అన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని టెక్నికల్ సమస్యలను పక్కనబెట్టి, పెండింగ్‌లో ఉన్న ఇంటి వెలివేషన్ డబ్బులను మరియు పూర్తి స్థాయి ప్యాకేజీని ప్రతి కుటుంబానికి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఆక్వా రైతులను ఆదుకునేందుకు వినూత్న మార్గాలు

- జూన్ 8, మృగశిర కార్తె రోజున రొయ్యలు కొనుగోలు చేసేలా ప్రజల్లో చైతన్యం
- జూన్ 8న 3నియోజకవర్గాల పరిధిలో పేదలకు రొయ్యలు,చేపలుతో ఉచిత భోజనాలు
- ఆక్వా రైతు సంఘ రాష్ట్ర కన్వీనర్ గాంధీ భగవాన్ రాజు వెల్లడి


ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్ పెంచి, ఆక్వా రైతులను ఆదుకునేందుకు వినూత్న పద్ధతులు అమలు చేయనున్నట్లు రాష్ట్ర మరియు జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం ప్రతినిధులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన శనివారం మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి సాగు చేస్తున్న ఆక్వా ఉత్పత్తులకు పాసింగ్ ప్లాంట్లు యజమానులు ధర తగ్గించి దెబ్బతీయడం, ఫీడ్ రేట్లు పెంచడం, నాణ్యమైన సీడ్ ఇవ్వకపోవడం వంటి సమస్యలను అధిగమించేటందుకు నూతన మార్గాలను ఎంచుకున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే మృగశిర కార్తె ప్రారంభం రోజున అనగా జూన్ 8వ తేదీ సోమవారం రోజున ప్రోటీన్లతో కూడిన ఆరోగ్యం కోసం ఆరోగ్యకరమైన రొయ్యలు ప్రతి కుటుంబం ఒక కిలో రొయ్యలు మరియు ఒక కిలో చేపలు కొనుగోలు చేసుకుని వినియోగించేలా ప్రజల్లో చైతన్యం సంఘం తరపున కలిగించాలని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా అదే రోజున అనగా జూన్ 8వ తేదీన ఉదయం 10 గంటలకు పాలకొల్లు నియోజకవర్గంలో మంత్రి నిమ్మల రామానాయుడు సారధ్యంలో గాంధీ బొమ్మ సెంటర్లో సంఘం తరపున పేదలకు రొయ్యలు,గోంగూర కూర, మరియు చేపల పులుసుతో ఉచిత భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఆచంట నియోజకవర్గంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సారధ్యంలో మార్టేరులో



సంఘం తరపున పేదలకు రొయ్యలు,గోంగూర మరియు చేపల పులుసు తో భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా నరసాపురం నియోజకవర్గం లో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సారధ్యంలో నర్సాపురం సెంటర్లో సంఘం తరపున పేదలకు రొయ్యలు గోంగూర, చేపల పులుసు తో భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పాలకొల్లు, నరసాపురం, ఆచంట నియోజకవర్గాల్లోని గ్రామాలు, పట్టణ వార్డుల్లో ప్రయోగాత్మకంగా ఫ్రిడ్జు కలిగిన సోడా బడ్డీ దుకాణాలు, వారికి రూ. 10,000శ్రీ-విలువైన రొయ్యలను అరువుపై సంఘం తరపున సర్ఫరా చేసి లాభాలకు అమ్ముకునేలా రొయ్యలు విక్రయాలు స్థానికంగానే డిమాండ్ పెంచుతాం అని తెలిపారు. పాలకొల్లు వై జంక్షన్ తదితర ప్రాంతాల్లో సంఘం తరపున రొయ్యల విక్రయ దుకాణాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటు ధరల ఉండేలా చూస్తామని తెలిపారు. రొయ్యల సాగు లాభదాయకంగా ఉండేలా ఎకరానికి 60,000 రొయ్యలు మాత్రమే సాగు చేసుకోవాలని ఆయన కోరారు. రైతు సమస్యలపై మళ్ళీ రాష్ట్ర స్థాయి ఆక్వా రైతు కన్వీనర్ల సమావేశంలో త్వరలోనే కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని గాంధీ భగవాన్ రాజు వెల్లడించారు. ఈ సమావేశంలో సంఘ ప్రతినిధులు బోనం వెంకట నరసయ్య, మేడిది జాన్ డేవిడ్ రాజు, పి సత్యనారాయణ రాజు, పనమట మావుళ్ళు, అంగర వరప్రసాద్, మేక పనింద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎ పి రైతు సంఘం 23వ రాష్ట్ర మహాసభల కరపత్రాలు విడుదల



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ. మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక ఆదివాసి విజ్ఞాన కేంద్రం భవనం వద్ద శనివారం రైతు సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. లింగరాజు మాట్లాడుతూ మొదటిసారిగా ఏలూరు జిల్లాలో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ రాష్ట్ర మహాసభలు జయప్రదానికి రైతాంగం సహకారం అందించాలని కోరారు. పొగాకు పంటకు మద్దతు ధర కల్పించాలని, సోమనాథ్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పొగాకు పంట కొనుగోలు మందకొడిగా జరుగుతున్నాయని, కనీసం మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పొగాకు బోర్డు 500 కోట్లను కేటాయించి రైతులను ఆదుకోవాలని కోరారు. జులై 3, 4, 5 తేదీలలో జరిగే ఈ రాష్ట్ర మహాసభలకు రైతాంగం, ప్రజలు, అందరూ సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు మొడియం నాగమణి, తెల్లం రామకృష్ణ, కారం భాస్కర్, శిరిబత్తుల సీతారామయ్య, చుక్కల బోయిన రాంబాబు, కారం ముత్యాలరావు., వెట్టి వీరయ్య., బొరగం భూచంద్రం, తదితరులు హాజరయ్యారు.

## సోషల్ మీడియాలో చురుకైన సేవలకు ప్రశంసా పత్రం.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

తెలుగుదేశం పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమంలోనూ, సోషల్ మీడియా వేదికలలోనూ చురుగ్గా పాల్గొంటూ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకు మండవల్లి గ్రామానికి చెందిన గుడివాడ విజయ గణేష్ కుమార్‌కు ప్రశంసా పత్రం, యెల్లో షర్ట్ అందజేశారు.పార్టీ జాతీయ కార్యనిర్వహణ కార్యదర్శి నారా లోకేష్ అభినందనలు తెలియజేస్తూ పంపించిన ప్రశంసా పత్రం, యెల్లో షర్ట్‌ను ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి కృష్ణయ్య(చంటి) చేతుల మీదుగా విజయ గణేష్ కుమార్ అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయ గణేష్ కుమార్ విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. అలాగే సోషల్ మీడియాలో ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొడుతూ, 'మై టీడీపీ' యాప్‌లో వచ్చే సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



# జలధార-జలహారతి కార్యక్రమంలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదు

## అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష.

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లాలో జలధార- జలహారతి కార్యక్రమంలో అవకతవకలకు పాల్పడితే సస్పెన్షన్ తప్పదని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి హెచ్చరించారు. కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశమందిరంలో శనివారం జలధార- జలహారతిలో పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాలు, చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి, టి.నర్సాపురం మొత్తం తొమ్మిది మండలాలు మండలాలు వారీగా పనుల ప్రగతిపై జిల్లా కలెక్టరు సమీక్ష అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరు వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో జలధార- జలహారతి కాల్వలు, చెరువులలో పూడికతీత పనులను సక్రమంగా చేపట్టడంలేదని తన దృష్టికి వచ్చిందన్నారు. ఎంపిడిఓలు, డ్వామా, ఇరిగేషన్ అధికారులు పనులు నిబంధనల మేరకు పూర్తి అయ్యాయా లేదా అన్నది పరిశీలించకుండా, కేవలం 6 అంగుళాలు పూడికతీత పనులను కూడా పనులు పూర్తి అయినట్లుగా చూపిస్తున్నారన్నారు. కనీసం 2 అడుగుల మేర పూడికతీత తీస్తేనే వాటిలో నీటినిల్వ సామర్థ్యం గతం కన్నా పెరుగుతుందని, జలధార కార్యక్రమం ఉద్దేశ్యం నెరవేరుతుందని, అధికారులు ఆ దిశగా పనిచేయాలన్నారు. జలధార- జలహారతి కార్యక్రమంలో నిర్లక్ష్యం, అలసత్వం వ్యవహరిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులలో తక్కువ స్థాయిలో పూడికతీత పనులు గుర్తించి వాటిల్లో నిబంధనలతో నిర్దేశించిన మేరకు పూడికతీసి తరవాతే మాత్రమే పనులు పూర్తిచేసి నివేదిక సమర్పించాలన్నారు. కొన్ని మండలాలు లక్ష్యాలు సాధించుటలో వెనుకబడి ఉన్నారని, పద్ధతి మార్చుకోవాలని లేదంటే సస్పెండు చేస్తానని జిల్లా కలెక్టరు హెచ్చరించారు.



జలధార- జలహారతి పనులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని, నాణ్యత లోపిస్తే విజిలెన్స్ శాఖా ద్వారా తనిఖీలు ఉంటాయని హెచ్చరించారు. పనులు పూర్తయిన అనంతరం సంబంధిత డ్వామా, ఇరిగేషన్ సిబ్బంది, ఎంపిడిఓ లు ధృవీకరించి నివేదికలు పంపాలన్నారు. పనుల నాణ్యతలోపిస్తే సంబంధిత అధికారులను బాధ్యులను చేస్తానన్నారు. జిల్లాలో జలధార- జలహారతి కార్యక్రమంలో చేపట్టిన పనులు జూన్ 15వ తేదీ నాటికి నూరుశాతం పనులను పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. జూన్ రెండవ వారం వర్షాలు ప్రారంభం కానున్న దృష్ట్యా, కురిసిన ప్రతీ నీటి బొట్టును పరిరక్షించుకునేందుకు పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని అన్నారు. పనులు ప్రారంభించక ముందు, పనులు పురోగతిలో ఉన్నప్పుడు, పూర్తి ఐన తరవాత ఫోటోలు తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చెయ్యాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. మంజూరైన పనులలో ఇంకా ప్రారంభించని పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. గ్రామాల్లో జలధార- జలహారతి కార్యక్రమంలో ద్వారా చేపట్టేందుకు అర్హత కలిగిన అన్నిపనులు గుర్తించి పనులను ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు, అదనపు పిడి రాజశేఖర్, ఏపిడి ఆర్. విక్టర్, ఇరిగేషన్ ఈఈ గని రాజు, డ్వామా, ఇరిగేషన్ అధికారులు, ఎంఎడీఓలు, ఏపీవో లు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నేత గుత్తుల పట్టాభిరామారావును పరామర్శించిన కొత్తపేట టీడీపీ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గుత్తుల పట్టాభిరామారావు (రాంబాబు) పితృ వియోగం పట్ల కొత్తపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. రావులపాలెం మండలం మాజీ అధ్యక్షుడు, పార్టీ సీనియర్ నేత గుత్తుల పట్టాభిరామారావు తండ్రి గుత్తుల వీరన్న ఇటీవల మృతి చెందగా, శనివారం ఆయన స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు గుత్తుల వీరన్న చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. వీరన్న సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే గుత్తుల పట్టాభిరామారావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ముత్యాల బాబ్జి, కొత్తపేట డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలింగి రవిచంద్ర, కొత్తపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు పల్లి ఏసు, సీనియర్ నాయకుడు బండారు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ప్రకృతి వ్యవసాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

ఎల్ నినో ప్రభావంతో ఏర్పడుతున్న వాతావరణ మార్పులు, తక్కువ వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయ విధానంలో నవధాన్యాల సాగు ఎంతో మేలు చేస్తుందనే అంశంపై రైతులకు రైతులకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. ఎల్నినో తీవ్ర ప్రభావం – ప్రకృతి సాగు ఆవశ్యకత పై అవగాహన కరపత్రాన్ని శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సందర్భంగా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ నవధాన్యాల సాగు ద్వారా వర్షాభావ పరిస్థితులను తట్టుకునే శక్తి పెరుగుతుందని, తక్కువ నీటితోనే సాగు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే భూసారం మెరుగుపడటంతో పాటు రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గి రైతుల సాగు ఖర్చులు తగ్గుతాయని, తక్కువ పెట్టుబడులతో మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. పశువులకు నాణ్యమైన మేత అందడంతో పాటు కుటుంబాలకు పోషకాహారం కూడా లభిస్తుందని వివరించారు. ఏలూరు జిల్లాలో 83,538 మంది రైతులతో 1,00,548 ఎకరాల్లో నవధాన్యాల సాగు లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇప్పటివరకు 35,767 మంది రైతులు 36,449 ఎకరాల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేపట్టారని, రాబోయే రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని కూడా పూర్తిచేయాలని కలెక్టర్ వ్యవసాయాధికారులు ఆదేశించారు.

ఎల్నినో తీవ్ర ప్రభావం – ప్రకృతి సాగు ఆవశ్యకత పై గ్రామాలలోని ప్రతీ రైతుకు అవగాహన కలిగించా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.కె. హబీబ్ బాషా, ప్రకృతి వ్యవ సాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ బి. వెంకటేష్, మండల వ్యవసాయ అధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 2027 జనాభా గణన నమోదు మే30తో ముగింపు

### తక్కువ నమోదు ఉన్న గ్రామాల్లో రీ-వెరిఫికేషన్‌కు ఎంపీడీఓ ఆదేశాలు.



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

2027 జనాభా గణన నమోదు కార్యక్రమం శనివారంతో ముగియనున్న నేపథ్యంలో, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు 2011 జనాభా గణనతో పోల్చితే తక్కువ నమోదు అయిన గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక రీ-వెరిఫికేషన్ చేపట్టాలని ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం ఆదేశించారు. మండలంలో మొత్తం జనాభా నమోదు 2011 జనాభాతో పోల్చితే 2,276 మంది అధికంగా నమోదైనప్పటికీ, ఐదు గ్రామ పంచాయతీల్లో మాత్రం జనాభా సంఖ్య తక్కువగా నమోదైనట్లు గుర్తించారు. వాటిలో ఊబలంక గ్రామంలో 766 మంది, వెదిరేశ్వరం గ్రామంలో 288 మంది, దేవరపల్లి గ్రామంలో 438 మంది, పోడగట్లపల్లి గ్రామంలో 444 మంది, గోపాలపురం గ్రామంలో 182 మంది చొప్పున మొత్తం 2,118 మంది తక్కువగా నమోదయ్యారని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాల్లో జనాభా గణన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి మరోసారి పరిశీలనలు నిర్వహించాలని ఎంపీడీఓ సూచించారు. ముఖ్యంగా డోర్ లాక్డ్ ఇళ్లు, ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వలస కార్మికులు, తాత్కాలికంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా సేకరించాలని ఆదేశించారు. జనాభా గణనలో ఎటువంటి అర్హులూ మిగలకుండా ప్రతి కుటుంబాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న నమోదులను పూర్తి చేసి శనివారం సాయంత్రానికల్లా 100 శాతం నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఎంపీడీఓ స్పష్టం చేశారు. జనాభా గణన గణాంకాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పనకు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు కీలకంగా ఉపయోగపడతాయని, అందువల్ల సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆయన సూచించారు.

జూన్ 1న సీఎం చంద్రబాబు తుని పర్యటనపై ఏఎస్ఎల్ నిర్వహించిన

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, ఇన్చార్జి ఎస్పీ రాహుల్ మీనా

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 1వ తేదీన తుని మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో శనివారం చామవరం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జిల్లా ఇన్చార్జి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా, సీఎం భద్రత అధికారి కృష్ణారావు ఇతర రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి ఏఎస్ఎల్ (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజనింగ్) నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించనున్న ప్రదేశాలన్నిటిని జిల్లా కలెక్టర్, ఎస్పీ, సీఎం భద్రత అధికారులు.. రెవెన్యూ, పోలీస్ ఇతర అధికారులతో కలిసి ప్రతి ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. చామవరం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్, పార్టీ క్యాడర్ సమావేశం వేదిక, ప్రజా వేదిక, స్టాల్స్, పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛను పంపిణీ చేయనున్న లబ్ధిదారుల గృహాన్ని అక్కడ పరిస్థితులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జిల్లా ఇన్చార్జి ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ.. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుని మండలం చామవరం గ్రామం పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయులుకు మేలు

- కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతి కి తావులేకుండా మెగా డిఎస్సీ
- డిఎస్సీపై వైకాపా పార్టీ దుష్ప్రచారం మానుకోవాలి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ రూరల్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డి ఎస్సీ ద్వారా 16వేల 347 ఉపాద్యాయులు పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని ఎమ్మెల్సీ పేరబత్తుల రాజశేఖరం అన్నారు. శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గం రమణయ్యపేట లోని ఎమ్మెల్సీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి శాసన మండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం వైసీపీ చేస్తున్న దుష్ప్రచారం పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2025లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి అవినీతికి తావులేకుండా మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించిందని తెలిపారు. డీఎస్సీ నియామకాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు, సోషల్ మీడియా వేదికల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తూ యువతలో అపోహలు, గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో ఒక్క మెగా డీఎస్సీ కూడా నిర్వహించలేదని, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేశారని అన్నారు. కానీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ అమలు చేసి వేలాది కుటుంబాల్లో ఆనందం నింపారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాడిన టీచర్లపై వైసీపీ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం, లాఠీచార్జీలు చేయడం వంటి చర్యలకు పాల్పడిందని విమర్శించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద విధులకు నియమించి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందని అన్నారు. నిరుద్యోగ యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేసిన వైసీపీకి ప్రజలు ఇప్పటికే తగిన గుణపాఠం చెప్పారని, అందుకే గత ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఘోరంగా తిరస్కరించారని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపాధ్యాయులకు గౌరవం కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని పేరాబత్తుల రాజశేఖరం గారు స్పష్టం చేశారు.

## గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన పోలగాని హావిలా.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

రెండు వేల మందిలో ప్రతిభ చూపిన ఏలూరు వాసి హైదరాబాదులో గిన్నిస్ పత్రాలు అందుకున్న హావిలా ఏలూరు. ఫిబ్రవరి 2న 2026 హైదరాబాదులో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో హాలేల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ కీబోర్డ్ వారి ఆధ్వర్యంలో వాయిద్య కారులు కీబోర్డు ఆగకుండా వాయించే పోటీలను నిర్వహించారు పోటీల్లో 22 దేశాల నుండి దాదాపు 2000 మంది పాల్గొనగా అందులో 777 మంది ఎంపికయ్యారు. అందులో హావిలా ఎంపికై హాలేల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. ఏలూరు ఇంద్రమ్మ కాలనీ వాసి పోలగాని విక్టర్ పాల్ కుమార్తె హావిలా స్కూల్లో చదువుకుంటూ చిన్నప్పటి నుంచి కీబోర్డ్ వాయిద్యం పై మంచి పట్టు ఉంది అయితే ఫిబ్రవరి 2 న హైదరాబాదులో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల ఆధ్వర్యంలో కీబోర్డ్ వాయిద్యం పోటీలను అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించారు. ఈ బృహత్తర కార్యక్రమంలో 22 దేశాల నుండి 2000 మంది పాల్గొని కీబోర్డ్ వాయిద్య కారులు గంటపాటు కీబోర్డు ఆగకుండా వాయిస్తూ పాల్గొన్నారు అందులో కీబోర్డు 777 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందులో ఏలూరు వాసి ఉత్తమ ప్రతిభ కనబరచడంతో గిన్నిస్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కు ఎంపికయ్యారు. ఎంపికైన హావిలాను ఈ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టన్ దండింగి హైదరాబాదులో శుక్రవారం విక్టోరియా ఆడిటోరియం గచ్చిబౌలి లోని హాలేల్ మ్యూజిక్ స్కూల్ ప్రాంగణంలో గిన్నిస్ అచీవర్స్ మీటిలో సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. హాలేల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన శుభ సందర్భంగా హావిలాను మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

## మారుమూల గిరిజన గ్రామాలలో 'జన్ మన్' కార్యక్రమం ద్వారా విద్యుత్ వెలుగులు.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

విద్యుత్ సౌకర్యం లేని మారుమూల గిరిజన గ్రామాలకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులు విద్యుత్ వెలుగులు తీసుకువచ్చారు. ప్రధానమంత్రి జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పీఎం జన్ మన్) పథకం లో బాగంగా కుక్కునూరు మండలంలోని రావి గూడెం పంచాయతీ లోని చీపురు గూడెం గ్రామంలో 65 లక్షల రూపాయలతో 13 కె.వి బండారు గూడెం గ్రామం సోలార్ గ్రిడ్ ఏర్పాటుచేసి అక్కడ ఉన్న 85 ఆదివాసి కుటుంబాలకు తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ పి . సాల్మన్ రాజు, కుక్కునూరు మండలం చీపురుగూడెం లో సోలార్ ఆఫ్ గ్రిడ్ ను ప్రారంభించారు. ఇప్పటివరకు విద్యుత్ వెలుగులు ఎరుగని ఆ మారుమూల గిరిజన గ్రామాల ప్రజలు తమ గ్రామాలకు పిఎం జన్ మన్ పథకం ద్వారా విద్యుత్ సౌకర్యం అందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి లకు తమ కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో ట్రాన్స్కో డీఈ ఖాన్, ఏడిఈ కట్టా రమేష్, స్థానిక కూటమి పార్టీల నాయకులు ప్రభృతులు పాల్గొన్నారు.

## తేటగుంటలో 31 మందికి రూ.17 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ: ఎమ్మెల్యే యనమల దివ్య...



ప్రజాభూమి ప్రతినిధి-తుని

ఆపత్కాలంలో ఉన్న నిరుపేదలకు తుని ఎమ్మెల్యే యనమల దివ్య ఆపద్బాంధవిగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా కొండంత అండగా నిలుస్తున్నారు. తాజాగా నేడు, తేటగుంట క్యాంప్ కార్యాలయంలో సీనియర్ నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే యనమల దివ్య చేతుల మీదుగా మరో 31 మంది బాధిత కుటుంబాలకు రూ.17 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల పాలనలో ఎమ్మెల్యే యనమల దివ్య సిఫార్సుల మేరకు నియోజకవర్గంలో ఇప్పటివరకు మొత్తం 422 మందికి రూ.3 కోట్ల 3 లక్షల 53 వేల రూపాయల భారీ ఆర్థిక లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నప్పటికీ, నిరుపేదల ఆరోగ్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చింతంనీడి అబ్బాయి, చొక్కా అప్పారావు, పోతల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.



ప్రాథమిక ఆరోగ్యం కేంద్ర లలో పని చేస్తున్నట్టు వంటి కాంట్రాక్టు ఉద్యోగులు కు గత మూడు నెలలనుండి జీతాలు లేవు చాలా ఇబ్బంది పడుతున్నామని, మాసమస్యను పరిష్కరించాలని, వైద్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాల ముందు వైద్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులకు గతం లో సి ఎఫ్ ఎం ఎస్ నుండి జీతాలు ఇచ్చేవారు కానీ గత మర్చి 2026 నుండి నిధి పోర్టల్ నుండి జీతాలు ఇవ్వాలి అని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వటం జరిగిందని, కానీ ఇంత వరకు నిధి పోర్టల్ లో వైద్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగాలు పూర్తి వివరాలు నమోదు కాలేదు అని తెలిపారు. వీటి వలన ఉద్యోగులు అందరు ఆర్థికంగా ఈఎంఐలు, ఇంటి అద్దెలు, పిల్లలు చదువు ల ఫీజులు, నిత్య అవసర సరుకులు కొనలేక ఇబ్బంది పడుతున్నారనీ, కావున మా యొక్క బాధలను అర్థం చేసుకొని కూటమి ప్రభుత్వం వెంటనే నిధి పోర్టల్ లో వివరాలు నమోదు చేసి ఆదుకుంటారని, అలాగే ఏజెన్సీ ఏరియా లో 10,15 సంవత్సరాలు నుండి పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలనీ మిగిలిన వారికీ 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలని ప్రభుత్వం ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రత్తయ్య, మీనా, శాంతి ప్రియా, ప్రియాంక, సుబ్బమ్మ, మంగ పాల్గొన్నారు.

# అన్నదాతకు భరోసా ఎక్కడ..?

**జూన్ 1న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయండి. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీ టి రామాంజనేయులు.**

ప్రజాభూమి, పుట్లూరు.

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో శనివారం పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్. గోపాలకృష్ణ, సత్తార్ గోపాల్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ జూన్ మాసంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నప్పటికీ ఇప్పటివరకు రైతులకు ప్రభుత్వం అందించాల్సిన సబ్సిడీ విత్తనాలపై ఎలాంటి కసరత్తు చేయకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న సమయంలోనే ప్రభుత్వం అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాల్సి ఉండగా ఇప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు. రైతులకు న్యాయం చేయాలని, సబ్సిడీ విత్తనాలను వెంటనే అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ జూన్ 1వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి పుట్లూరు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులు, కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు పూలరంగడు, రైతు మండల గౌరవ అద్యక్షుడు.బుసగాని చిన్ని కృష్ణుడుయాదవ్, తల్లారివీరయ్య, రైతులు ఆంజనేయులు, కే.పెద్ద ముని, కె. చిన్న హుస్సేన్, కె.కుళ్లాయప్ప, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన

## -సమస్యల పరిష్కారంపై 12 రోజులుగా నిరసన



ప్రజాభూమి, హిందూపురం టౌన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గత 12 రోజులుగా చేపడుతున్న నిరసన శనివారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ, మృతి చెందిన, విశ్రాంతి పొందిన 20 మంది కుటుంబ సభ్యులకు వెంటనే పని కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని జిల్లా వ్యాప్త ఉధృతం చేస్తామన్నారు. కార్మికుల న్యాయబద్ధమైన సమస్యల పరిష్కారానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము, హిందూపురం మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీరాములు, రామాంజనప్ప, రంగనాథ్, సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, మంజు, ప్రదీప్ మహిళ లీడర్స్ మహేశ్వరమ్మ, కవితమ్మ, ఈశ్వరమ్మ, గంగ రత్నమ్మ, బాధితులు శివానంద్, సుబ్బలమ్మ, గంగమ్మ, జయమ్మ, ఓబులమ్మ, నాగమ్మ, మాలక్క, హనుమంతు, నరసప్ప, ఓబులేసు వెంకటరమణ సిపిఐ కాలనీ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశ్నించిన వారిపై కూటమి కక్షసాధింపు రాజకీయాలా..?



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

భయపెట్టాలనుకుంటున్నారు కానీ భయపడేది లేదు! కూటమికి వైఎస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికారం అండగా అక్రమాలా..? ప్రశ్నించిన వారిపై కూటమి కక్షసాధింపు రాజకీయాలా..?రాప్తాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డిని జిల్లా జైలులో వైఎస్సార్సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి ములాఖత్లో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నందుకే రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని రాజకీయ కక్షసాధింపుకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై గళం విప్పిన నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేసి వేధించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ ఒత్తిళ్లు, అక్రమ కేసులు, అరెస్టులతో వైఎస్సార్సీపీ నాయకులను భయపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. అయితే ఇలాంటి కేసులు, బెదిరింపులు, అరెస్టులకు వైఎస్సార్సీపీ నాయకులు భయపడరని, ప్రజల హక్కుల కోసం తమ పోరాటం మరింత ఉద్ధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను ఇబ్బందులకు గురిచేయడం ద్వారా కూటమి ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రజల కోసం ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం, జైలుకు పంపడం ద్వారా నిజాలను దాచలేరు. రాజకీయ కక్షసాధింపులకు వైఎస్సార్సీపీ భయపడదు. ప్రజా సమస్యలపై మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది."అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, కిరణ్ కుమార్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# వేసవి బడి విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణం త్యాగరాజ నగర్ మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి బడి విద్యార్థులకు శనివారం వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకరేషన్ నాగరత్న మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో నిర్వహిస్తున్న ఉచిత వేసవిబడి విద్యార్థులకు హిందూపురం పట్టణంలో ఉన్న అంజన్ కుమార్ ఆర్థో, న్యూరో కేర్ రిహాబిలేషన్ ఆసుపత్రి వైద్యులు సుహాసిని, అంజన్ కుమార్ దంపతులు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహకులు మాళప్ప, సాయికళలను వైద్యుల అభినందించారు. అదే విధంగా బెంగళూరు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ తరపున యోగా మాస్టర్లు శ్రీనివాస రెడ్డి, నలనాక్షి, సుబ్రమణ్యం, ఆనంద్ విద్యార్థులకు యోగా తరగతులు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బోధన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మమత, గాయిత్రి, సాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువులో మట్టిని, బెలుకును తోలటానికి అనుమతులు ఇవ్వండి

## భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం - కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి



. ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో 227 పోలింగ్ బూతులో ఒక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో రైతులు చేరువులల్లో ఉన్న మట్టి,బయట ఉన్న బెళుకు రాళ్ళు పొలాలకు తీసుకు పోవటానికి ఎటువంటి ఆంక్షలు లేకుండా తీసుకు పోయె విధంగా తగిన అధికారులను తహసిల్దారు, ఆర్డీవోకి,ఎటువంటి పత్రం లేకుండా మట్టినితీసుకుపోయే విధంగా రైతులకు పరిస్థితి కల్పించాలని,స్థానిక ఎంఎల్ఏ బండారు శ్రావణి ఈ విషయము గురించి రాష్ట్ర ప్రభుత్వము వరకు తీసుకొని పోయి రైతుల సమస్య తీర్చాలని , ఈ మట్టి తొలడము వలన నేల సారవంతంగా తయారై పంట దిగుబడి బాగా వస్తుంది.అలాగే ఈ బెళుకు రాళ్ళు పొలాలకు తొలడం వలన కరువు ప్రాంతమైన ఈ నియోజక వర్గంలో కొద్దిగా వర్షం తక్కువ పడిన పంట పండే అవకాశము ఉన్నది. ఈ బెళుకు రాళ్ళు, పడిన ప్రతి చినుకు వడిసి పట్టి , నేల లోకి ఇంకిపోయేలా చేస్తుంది మరియు తేమను అరనివ్వదు.దాని వలన వర్షము ఒకసారి పడిన శనగ పంట పండే అవకాశము ఉన్నది.కావున ఈ చెరువులో మట్టి,బెళుకు రాళ్ళు రైతులు పొలాలకు ఉచితంగా ఎటువంటి పత్రం లేకుండా తీసుకుపోయే దానికి ఎంఎల్ఏ ఈ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి రైతుల సమస్య తీర్చాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కోరడం జరుగుతున్నది. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు రామిరెడ్డీ నరసింహా రెడ్డి,రామ్మోహన్,ఉత్తమ రెడ్డి, రామనాథ రెడ్డి,రామశేఖర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి మరియు రైతులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీ సాధించిన పూర్వ విద్యార్థికి ఘన సన్మానం

## -విద్యార్థుల విజయాలు పాంచజన్య పాఠశాలకు గర్వకారణం పాఠశాల అధ్యక్షులు డాక్టర్ పి.ఎస్. శ్రీనివాసులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్ పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి వి.ఎం. దత్త దర్శన్ జీవశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా పొందిన సందర్భంగా శనివారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. పాఠశాల అధ్యక్షులు డాక్టర్ పి.ఎస్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో దత్త దర్శన్‌కు జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.ఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ, పాంచజన్య పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన వి.ఎం. దత్త దర్శన్ అప్పటి నుంచే అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు. అనంతరం ఉన్నత విద్య కోసం పుట్టపర్తిలో చదువులు కొనసాగించి జీవశాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని దత్త దర్శన్ నిరూపించారని కొనియాడారు. ఈ సందర్భంగా దత్త దర్శన్‌తో పాటు ఆయన తండ్రి వి.ఎం. మురళీధర్‌ను పాఠశాలకు ఆహ్వానించి సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి దేశ సేవలో తన వంతు పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. తాను సంపాదించుకున్న జ్ఞానాన్ని పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల మార్గదర్శనానికి అవసరమైనప్పుడు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డి.ఎస్. నందకుమార్, ప్రధానోపా ధ్యాయురాలు హెచ్.ఎం. గాయత్రి, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏహెచ్‌ఎం శశికళ, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి...

## -జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత రాధిక



ప్రజాభూమి పోరుమామిళ్ల :

విద్యార్థులు పుస్తకపఠనం అలవ ర్చుకుంటే వారి భవిష్యత్తు ఉజ్వ లంగా ఉంటుందని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్.రాధిక అన్నారు. పోరుమామిళ్ల శాఖా గ్రంధాలయం లో లైబ్రేరియన్ అఫ్రిది, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్‌ల ఆధ్వర్యంలో గత 33 రోజులుగా జరుగుతున్న సమ్మర్ క్యాంపును జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని రాధిక శనివారం సందర్శించారు. విద్యార్థులతో యిష్టాగోష్టిగా ముచ్చటిస్తూ అనేక విషయాలను, లైబ్రరీ తో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. గ్రంధాలయాలు పుస్తక దేవాలయాలని, జ్ఞాన భాండాగారాలని.. వాడుకోవాలే గానీ చేకూరని ప్రయోజనం అంటూ లేదని గ్రంథాలయాల ఉపయోగంపై విద్యార్థులకు సవివరంగా, సోదాహరణంగా వివరించారు. చక్కని కథలతో విద్యార్థులను అలరించారు. కథలు, పద్యాలతో చక్కని ప్రతిభాపాటవాలను ప్రదర్శించిన విద్యార్థులను అభినందించారు. మండు వేసవిలో సెల్ ఫోన్లు, టీవీలతో కాలక్షేపం చేయకుండా ఎంతో విజ్ఞానదాయకమైన సమ్మర్ క్యాంపులో పాల్గొంటూ ప్రతిరోజు గ్రంథాలయానికి హాజరవుతున్న విద్యార్థులను చిరు బహుమ తులతో ప్రశంసించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని తలపెట్టిన గ్రంథాలయ శాఖకు మరియు ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా నడిపిస్తున్న కార్యక్రమనిర్వా హకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈరోజు తమ విద్యార్థు లను ఎంతో విలువైన, విజ్ఞానదాయకమైన విషయాలతో అలరించినందుకు సమ్మర్ క్యాంపు నిర్వహకులు రాధికా ప్రదీప్ లను శాలువ, చిరుకానుకలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, లైబ్రేరియన్ అఫ్రిది, ఉపాధ్యాయుడు ప్రదీప్, గ్రంథాలయ పాఠకులుఆలమూరు వెంకటస్వామి, ఖదీర్ బాష,రమణయ్య, వీక్షణ, తీర్థ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కుల సాధనకు నిరంతర పోరాటం

## -ఘనంగా సిఐటియూ ఆవిర్భావ దినోత్సవం



ప్రజాభూమి, హిందూపురం టౌన్ కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తే సహించేది లేదని, హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తామని సిఐటియూ నాయకులు పేర్కొన్నారు. సిఐటియూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం హిందూపురం మున్సిపల్ కార్యాలయం, సివిల్ సప్లై స్టాక్ పాయింట్ వద్ద జెండావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము మాట్లాడుతూ, 1970 మే 30న ఏర్పడిన సిఐటియూ ఐక్యత పోరాటం నినాదంతో దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేస్తూ ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పోరాడుతున్నట్లు పేర్కొన్నారు. కార్మిక హక్కుల హరిస్తూ కార్పొరేట్లు ప్రయోజనాల కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సిఐటియూ ఇతర కార్మిక సంఘాల ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తోందన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ కార్మికుల ప్రజల ఐక్యతను పెంపొందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కష్టజీవుల శ్రమకు విలువ, గౌరవం లభించే సమ సమాజ స్థాపన కోసం పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీరాములు, రామాంజనప్ప, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, ప్రదీప్, నాయకులు నారాయణ, వెంకటేష్, ఎర్రి స్వామి, ప్రసాద్, రామాంజి, మూర్తి, మారుతి, నాగార్జున, కవితమ్మ, ఈశ్వరమ్మ, గంగ రత్నమ్మ, సుబ్బలమ్మ, గంగమ్మ, జయమ్మ, శివానంద్, మాలక్క హనుమంతు, నరసప్ప, ఓబులేసు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత అందరి బాధ్యత



ప్రజాభూమి, హిందూపురం టౌన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యతని మాజీ మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్ పేర్కొన్నారు. క్లీన్ స్వీప్ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా శనివారం ఎంజీఎం ఉన్నత పాఠశాల పరిసరాల్లో చెత్తను తొలగిస్తూ రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. మురికి ప్రాంతాలను పరిశుభ్రపరుస్తూ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "క్లీన్ స్వీప్ ఆంధ్రప్రదేశ్" కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. "క్లీన్ స్వీప్ ఆంధ్రప్రదేశ్ -- క్లీన్ హిందూపురం" కార్యక్రమాన్ని ప్రజలు సానుకూలంగా స్వీకరిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తమ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి వీధిలో మురికి కాలువలను శుభ్రం చేసుకోవడం, రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం అయితేనే "స్వర్ణాంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర" లక్ష్య సాధన సాధ్యమవుతుందన్నారు. జూన్ 23 వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో హిందూపురాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, శ్రీకంఠాపురం సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్, రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, తెలుగు యువత నాయకులు యుగంధర్, దుర్గా నాని, వెంకటలక్ష్మి అశోక్, మెప్మా గంగులయ్య, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఉప కారాగారంలో పరిశుభ్రత పాటించాలి

## -సమస్యలు ఉంటే తెలియజేయండి అదనపు జిల్లా న్యాయమూర్తి వెంకటేశ్వర్ రావు



ప్రజాభూమి, హిందూపురం టౌన్ ఉప కారాగారంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత వ్యాధులు ప్రబలకుండా చూసుకోవాలని అదనపు జిల్లా న్యాయమూర్తి వెంకటేశ్వర్ రావు సూచించారు. శనివారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం రిమాండ్ ఖైదీలతో ఏఏ నేరాల్లో ఎన్ని రోజులు నుండి ఉపకారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా, బెయిల్ మంజూరు అయిందా, జామీను దారులు ఉన్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కారాగారంలో భోజన నాణ్యత, వైద్య సదుపాయం, సిబ్బంది ప్రవర్తన తదితర అంశాలపై ఆరా తీశారు. ఇందులో భాగంగా జైలు గదులు, వంటశాల, నిత్యావసర వస్తువులు, కూరగాయలు, శుద్ధ నీటి ప్లాంట్ పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి కారాగారానికి వచ్చిన తర్వాత మార్పు రావాలన్నారు. ఇలా తప్పులు చేసి జైలుకు రావడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు రావడంతో పాటు కుటుంబ గౌరవ మర్యాదలు కూడా దెబ్బతింటాయని తెలిపారు. న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలు తెల్లకాగితంపై దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వపరంగా ఉచిత న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపకారాగారాధికారి హనుమన్న, న్యాయవాదులు కదిరి కుమార్, ఆంజనేయులు, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజా, పారా లీగల్ వాలంటీర్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మిక ఉద్యమానికి అంకితమైన నేతకు ఘన వీడ్కోలు

**అట్టహాసంగా పి.ఎస్.ఎన్. రావు పదవీ విరమణ వేడుకలు - కార్మికులతో భారీ ర్యాలీ**

**సేవలను కొనియాడిన రాష్ట్ర నాయకులు , డిపో గౌరాధ్యక్షులు తూగుట్ల మధు సూదన్ రెడ్డి**






ప్రజాభూమి,పులివెందుల

నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్.ఎన్. రావు పదవీ విరమణ సందర్భంగా పులివెందుల ఆర్టీసీ డిపోలో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించా రు. డిపో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, యూని యన్ నాయకుల సమక్షంలో అత్యంత వైభవంగా సాగింది. పదవీ విరమణ చేస్తున్న నాయకుడికి కార్మిక లోకం అందించిన అపూర్వ గౌరవానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ నుంచి పులివెందుల ఆర్టీసీ బస్టాండ్ వరకు వేలాది మంది కార్మికులతో భారీ ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు. బ్యానర్లు, జెండాలు, నినాదాలతో సాగిన ఈ ర్యాలీ పులివెం దుల పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ర్యాలీ మొత్తం కార్మికులు పి.ఎస్.ఎన్. రావుకు సంఘీభావం తెలుపుతూ ఆయన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమానికి నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి. రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వి. శివారెడ్డి, పులివెందుల డిపో గౌరవ అధ్యక్షుడు తూగుట్ల మధుసూదన్ రెడ్డితో పాటు రాష్ట్ర, జిల్లా, డిపో స్థాయి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ పి.ఎస్.ఎన్. రావు ఆర్టీసీ సంస్థలో నాలుగు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. ఉద్యోగిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు కార్మిక సంఘ నాయకుడిగా వేలాది మంది ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఆర్టీసీ సంస్థలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ తన నిబద్ధత, నిజాయితీ, సేవాభావం తో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఉద్యోగ భద్రత, సేవా నియమాల అమలులో పి.ఎస్.ఎన్. రావు కీలక పాత్ర పోషించారని నాయకులు గుర్తుచేశారు. యూనియన్ కార్యకలాపాల్లో ఎల్లప్పుడూ చురుకుగా పాల్గొంటూ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా ఆయన పేరు నిలిచిపోతుందని అన్నారు.తోటి ఉద్యోగుల తో స్నేహపూర్వకంగా మెలుగుతూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిత్వం ఆయన సొంతమ ని పలువురు వక్తలు పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే కార్మికుల సంక్షేమానికే అధిక ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని అభిప్రాయపడ్డారు. ఆయన పదవీ విరమణ ఆర్టీసీ ఉద్యోగులకు, యూనియన్‌కు తీరని లోటని పేర్కొన్నారు.అనంతరం పి.ఎస్.ఎన్. రావును శాలువాలు కప్పి, పుష్పగు చ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. పలువురు నాయకులు జ్ఞాపికలు అందించి ఆయన సేవలను ప్రశంసించారు. కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు, కార్మికులు నిలబడి చప్పట్లతో అభినందనలు తెలియజేశారు.సన్మానానికి స్పందించిన పి.ఎస్.ఎన్. రావు తన సేవా కాలంలో సహకరించిన యాజమాన్యానికి, యూనియన్ నాయకత్వానికి, తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం తన వంతు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డిపో స్థాయి యూనియన్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పులివెందుల ఆర్టీసీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచే విధంగా ఈ పదవీ విరమణ వేడుకలు నిర్వహించబడినట్లు పలువురు అభిప్రాయపడ్డారు.

# యమునా నది పుష్కరాలు - 2026: ప్రాముఖ్యత - విశిష్టత

ప్రజాభూమి పోరుమామిళ్ల :
భారతీయ సంస్కృతిలో నదులకు, ప్రకృతికి అత్యున్నత స్థానం ఉంది. నదులను కేవలం నీటి వనరులుగా కాకుండా జీవనదాతలుగా, తల్లులుగా పూజించే గొప్ప నాగరికత మనది. ఈ నేపథ్యంలో 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉంది. 2026 సంవత్సరంలో పవిత్ర యమునా నది పుష్కరాలు జూన్ 2 నుండి జూన్ 13 వరకు వైభవంగా జరగనున్నాయి. జూన్ రెండవ తేదీ ఉదయం ప్రారంభమయ్యే ఈ పుష్కరాలు జూన్ 13తో ముగుస్తాయి.

పుష్కరాల వెనుక ఉన్న పురాణ గాథ
బృహత్ సంహిత, స్కాంద పురాణాల ప్రకారం... పుష్కరుడు అనే జలాది దేవత బ్రహ్మదేవుని గురించి ఘోర తపస్సు చేశాడు. బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకోమనగా, "నేను ఎల్లప్పుడూ పవిత్రమైన జలముతో నిండి ఉండాలి, నా వల్ల లోకాలకు మేలు జరగాలి" అని పుష్కరుడు కోరాడు. దానికి బ్రహ్మదేవుడు అనుగ్రహిస్తూ... "నువ్వు బృహస్పతి (గురుడు)తో కలిసి ఉండు. బృహస్పతి ఏ రాశిలో ప్రవేశిస్తే, ఆ రాశికి సంబంధించిన నదిలో మొదటి 12 రోజులు, ఆ తర్వాత సంవత్సరం అంతా అంతర్వాహినిగా నివసిస్తావు" అని వరమిచ్చాడు. అలా బృహస్పతి గ్రహ సంచారాన్ని బట్టి 12 నదులకు పుష్కరాలు వస్తాయి. ఈ ఏడాది బృహస్పతి కర్కాటక రాశిలో ప్రవేశిస్తుండటం వల్ల యమునా నదికి పుష్కరాలు వచ్చాయి.

యమునా నది జన్మవృత్తాంతం - విశిష్టత
హైందవ పురాణాల ప్రకారం యమునా నది సూర్యభగవానుని కుమార్తె మరియు యమధర్మరాజు సోదరి. అందుకే ఈమెను 'యమి' లేదా 'సూర్యతనయ' అని కూడా పిలుస్తారు. సూర్యుని భార్య అయిన సంజ్ఞాదేవి ఆయన వేడిని భరించలేక, తన రూపంలో ఉండే 'ఛాయాదేవి'ని సృష్టించి వెళ్ళిపోతుంది. ఆ ఛాయాదేవికి జన్మించిన సంతానమే యమునా దేవి.

కృష్ణుని లీలలు: శ్రీకృష్ణుడు తన బాల్యాన్ని గడిపిన మధుర, బృందావన ప్రాంతాల గుండానే యమున ప్రవహిస్తుంది. కాళీయుడి విషం నుండి యమునా నదిని కృష్ణుడు రక్షించినట్లు పురాణాలు చెబుతున్నాయి.

పవిత్ర సంగమం: యమునా నది హిమాలయాల్లోని 'యమునోత్రి' వద్ద జన్మించి, ప్రయాగ (అలహాబాద్) వద్ద గంగానదితో కలుస్తుంది. గంగకు ఎడమవైపున పుట్టి, కుడివైపున గంగలో కలిసే ఏకైక నది యమున.

యమునోత్రి విశేషం: యమున పుట్టిన చోట ఆమెను నల్లని నిర్మల విగ్రహ రూపంలో పూజిస్తారు. ఇక్కడే 'సూర్యకుండం' అనే వేడినీటి బుగ్గ ఉంది. ఈ కుండంలోని వేడి నీటిలో రొట్టెలు కూడా కాల్చుకోవచ్చు.

**పుష్కర స్నానం ఎందుకు చేయాలి?**
**(శాస్త్రీయ, ఆధ్యాత్మిక కోణాలు)**

1. ఆధ్యాత్మిక ప్రాధాన్యత:
యమునా నది తన సోదరుడైన యముడిని ఆదరంగా ఆహ్వానించి భోజనం పెట్టిందని పురాణ కథ. అందువల్ల పుష్కర సమయంలో యమునా నదిలో స్నానం చేయడం వల్ల అకాల మృత్యు భయం తొలగిపోతుందని, యమలోక బాధలు ఉండవని భక్తుల నమ్మకం. ఇది సోదర-సోదరీమణుల అనుబంధానికి ప్రతీక. ఈ సమయంలో పితృదేవతలకు పిండప్రదానాలు చేయడం వల్ల వారికి మోక్షం సిద్ధిస్తుంది.

2. శాస్త్రీయ ప్రయోజనాలు:
ఖగోళ శాస్త్రం ప్రకారం, బృహస్పతి గ్రహం నుండి



వెలువడే అయస్కాంత తరంగాలు ఈ సమయంలో నదీ జలాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. దీనివల్ల నది నీటికి అద్భుతమైన ఔషధ గుణాలు వస్తాయి. అలాగే, యమునా నది ఉన్నత హిమాలయాల్లోని ఎన్నో రకాల మూలికల గుండా ప్రవహించడం వల్ల, ఈ నీటిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు తగ్గి, శరీరానికి నూతన శక్తి లభిస్తుందని ఆయుర్వేదం చెబుతోంది.

పుష్కర స్నాన విధానం మరియు నియమాలు
పుష్కర స్నానం చేసేటప్పుడు కొన్ని పద్ధతులను, నియమాలను తప్పక పాటించాలి:

పద్ధతి: నదికి వెళ్లే ముందే ఇల్లోద్దే స్నానం చేసి వెళ్ళాలి. నదిలోకి దిగే ముందు గట్టు మీద చిటికెడు మట్టిని తీసుకుని, నదిలో వేస్తూ కింది శ్లోకాన్ని పఠించాలి:

పిప్పలాదాత్ సముత్పన్నే కృత్యే లోక భయంకరి!
మృత్తికాంతే మయాదత్తం ఆహారార్థం ప్రకల్పయా!!

ఆ తర్వాత నదిలోకి దిగి, ఆచమనం చేసి, సంకల్పం చెప్పుకుని నదీ ప్రవాహానికి ఎదురుగా నిలిచి స్నానం చేయాలి.

స్నానానంతరం సూర్యునికి, యమునా నదికి, త్రిమూర్తులకు, బృహస్పతికి, పుష్కరిణికి, సప్తఋషులకు మరియు అరుంధతికి అర్ఘ్యం ఇవ్వాలి. ఆపై దక్షిణ దిక్కుగా మునిగి దేవతలకు తర్పణ వదలాలి. గట్టుపైకి వచ్చాక విభూతి, కుంకుమలు ధరించాలి.

ముఖ్య గమనిక: నదిలో స్నానం చేసేటప్పుడు సబ్బులు, షాంపూలు వాడరాదు. నగ్నంగా లేదా అర్ధనగ్నంగా స్నానం చేయకూడదు. నదీ జలాలను కలుషితం చేయడం మహాపాపంగా పరిగణించబడుతుంది.

దానాలు: శక్తి ఉన్నవారు అన్నదానం, దశదానాలు, పితృతర్పణాలు చేయవచ్చు. ఇవేవీ చేయలేని వారు కేవలం నదిలో దిగి తమను చల్లగా చూడమని ప్రార్థిస్తే సరిపోతుంది.

ముఖ్యమైన పుష్కర ఘాట్లు
యమునా పుష్కరాల సమయంలో స్నానాలు, పూజలు చేయడానికి అత్యంత పవిత్రమైన ప్రదేశాలు: ప్రయాగ్‌రాజ్ (త్రివేణి సంగమం) మధుర (విశ్రామ్ ఘాట్) బృందావనం (కేశీ ఘాట్), ఆగ్రా ఘాటులు ప్రయాణ సౌకర్యాలు (యమునోత్రికి చేరుకునే మార్గాలు)

విమాన మార్గం: ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లేదా డెహ్రాడూన్‌లోని జాలీగ్రాంట్ విమానాశ్రయం వరకు విమానంలో వెళ్లి, అక్కడి నుండి రోడ్డు మార్గంలో యమునోత్రి చేరుకోవచ్చు.

రైలు మార్గం: డెహ్రాడూన్ లేదా హరిద్వార్ రైల్వే స్టేషన్ల వరకు రైలు సౌకర్యం కలదు. అక్కడి నుండి బస్సులు లేదా ప్రైవేట్ వాహనాల ద్వారా ప్రయాణించవచ్చు.

ముగింపు
శ్రీకృష్ణుడు భాగవతంలోని పదవ స్కందంలో "యథా సర్వేశు భూతేషు భగవాన్ వ్యవస్థితః..." అంటూ ప్రకృతిని, సమాజాన్ని, బతుకునిచ్చే భూమిని,

# మెగా డిస్సీ కాదు.. దగా డివస్సీ

- **రామగోపాల్ రెడ్డివైయస్ కుటుంబం గురించి మాట్లాడే అర్హత నీకు లేదు**
- **రామగోపాల్ రెడ్డి స్థాయితెలుసుకొని మాట్లాడితే మంచిది-వైకాపా నాయకులు**

ప్రజాభూమి,పులివెందుల
మెగా డీఎస్సీ కాదు దగా డిఎస్సి అని రాంగోపాల్ రెడ్డి స్థాయి తెలుసుకుని మాట్లాడితే మంచిదని వైకాపా నాయకులు పులివెందుల నియోజకవర్గ విద్యార్థి బాగా అధ్యక్షులు జస్వంత్ రెడ్డి, ఆర్.టి .ఐ విభాగ అధ్యక్షులు మారుతి రెడ్డి, మేధావుల సంఘం అధ్యక్షులు పద్మనాభరెడ్డి, వెంకట్ రెడ్డి, యూత్ నాయకులు మహిధర్, సాయిలు అన్నారు. శనివారం జగన్ క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే దాదాపు 1.32 లక్షల సచివాలయ ఉద్యోగాలు పారదర్శకం గా భర్తీ చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి దే అన్నారు.డీఎస్సీ పేరుతో లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుకున్న ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదే అన్నారు.డీఎస్సీ మెరిట్ లిస్ట్ ను ఎందుకు ప్రభుత్వ వెబ్ సైట్లో పెట్టకుండా ఎంపికైన వారి మొబైల్ కు మెసేజ్ పంపించాల్సి వచ్చిందో రామగోపాల్ రెడ్డి సమాధానం చెప్పాలి అని వారు డిమాండ్ చేశారు.అదే విద్యాశాఖ లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి నవీన్ అనే అభ్యర్థి కి ఎలా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది రామ గోపాల్ రెడ్డి సమాధానం చెప్పాలని వారు ప్రశ్నిం చారు.ఉద్యోగాల పేరిట ఒక్కో అభ్యర్థి నుంచి లక్షల్లో ముడుపులు పొంది కోట్లలో అక్రమార్జన చేసిన విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. రామగోపాల్ రెడ్డి పదేపదే జగన్ మోహన్ రెడ్డి కుటుంబం మీద విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అన్నారు.మొదట సాధారణ విలేఖరి స్థాయిలో ఉన్న నీకు ఇప్పుడు ఆంధ్ర , కర్ణాటక రాష్ట్రాల్లో వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి, అక్రమ సంపాదన రహస్యం ఏంటో ప్రజలకు చెప్పాలి వారన్నారు.పులివెందుల ప్రాంతానికి లయోలా డిగ్రీ, పాలిటెక్నిక్, రాజారెడ్డి వైద్యశాల లాంటి ఎన్నో సంస్థలను నెలకొల్పిన రాజారెడ్డి గురించి మాట్లాడే అర్హత మీకు లేదు అన్నారు.తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే చందాన రాజారెడ్డి స్థాపించిన కళాశాలలో చదివి ఆయన స్థాపించిన వైద్యశాలలో వైద్యం పొంది స్వార్థ రాజకీయాల కోసం రాజారెడ్డి గురించి మాట్లాడే నీకు సిగ్గు శరం ఉందా అని ప్రశ్నించారు. ఇకనైనా నీ అర్హత తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అని హితవు పలికారు.



# జగన్ హయాంలో విద్యావ్యవస్థకు రాజకీయ రంగులు

- **లోకేష్ హయాంలో కార్పొరేట్ స్థాయికి ప్రభుత్వ బడులు**
- **రామచంద్ర యాదవ్ విమర్శలు సరికాదు**
- **తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల
జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా హయాంలో విద్యావ్యవస్థ రాజకీయ రంగు పులుముకుని మలినమైందని,మంత్రి నారా లోకేష్ హయంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతమైందని కడప జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం పులివెందుల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,విద్యార్థుల ఉత్తమ ఫలితాలపై రాజకీయ స్వప్రయోజనాల కోసం బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ చేస్తున్న వ్యాఖ్యలు సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి మాదిరిగా ప్రచార ఆర్భాటాలకు ప్రాధాన్యతనిస్తూ,ప్రభుత్వం అందించే బ్యాగులు, పుస్తకాలు,బూట్లపై తన బ్రాండ్‌ను ముద్రించుకునే ప్రభుత్వం తెదేపాది కాదు అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులకు ఆధునికతతో కూడిన విద్యను అందించేందుకు నైపుణ్యాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ను తీర్చిదిద్దడం,ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే నేడు ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయి అన్నారు. వీటన్నింటిని వక్రీకరించడం సరికాదు అని ఆయన పేర్కొన్నారు. తెదేపా హయాంలోనే బీసీల అభివృద్ధి సాధ్యమైందని ఆయన అన్నారు.జగన్ హయాంలోప్రస్తుత టీడీపీ హయాంలో విద్యావ్యవస్థలో వచ్చిన పరిణామాలను సమీక్షించి మాట్లాడాలని సూచించారు. రామచంద్ర యాదవ్‌కు నిజంగా సంక్షేమం కోరేవారైతే పుట్టపర్తి సాయి బాబా అందించే ఉచిత విద్యా విధానాల మాదిరిగా విద్యావ్యవస్థలను నిర్మించాలి అన్నారు. అలా కాకుండా ప్రభుత్వంపై,నారా లోకేష్ విధానాలపై విమర్శలు చేస్తే సహించబోం ప్రతిఘటిస్తాం ఆయన హెచ్చరించారు.



# ప్రతిభా విద్యార్థులకు మానవత సత్కారం

**-విద్యార్థులను అభినందించిన సీఐ శ్రీరామ్**



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చూపిన విద్యార్థు లను మానవత సత్కరించింది. పులివెందుల మానవత సమావేశము స్థానిక శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న గీతా మందిరములో శనివారము సంస్థ అధ్యక్షుడు జి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అర్బన్ సీఐ శ్రీరామ్ ప్రతిభ కనపరచినవిద్యార్థులకు నగదు బహుమతులు, మేమెంటోలు, ఫైళ్లను అందజేశారు .595 మార్కుల తో జిల్లా టాపర్ గా నిలిచిన కే .లక్ష్మీ వెంకటేశ్వ ర్లుకు (నాగుల గుట్టపల్లె) 5000 రూపాయలు ,558 మార్కులు సాధించి రెండో స్థానము పొందిన ఎన్ అక్షయ (రావుల కొలను)కు 3000 రూపాయలు ,587 మార్కులతో మూడో స్థానంలో ఉన్న వై పూజకు (వేంపల్లి )2000 రూపాయలు ,585 మార్కులతో నాలుగవ స్థానంలో ఉన్న కే తేజస్విని (వేముల) కి 1500నగదు బహుమతులను మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు చెవ్వ కృష్ణారెడ్డి తమ తండ్రి చవ్వా రామిరెడ్డి జ్ఞాపకార్థం ఈ నగదు బహుమతులకు ఆర్థిక సాయం అందించారు . ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ మానవత సమావేశానికి హాజరుకావడము చాలా ఆనంద దాయకమన్నారు .దాత కృష్ణారెడ్డిని, విద్యార్థుల ను ,సిఐ అభినందించారు . ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జి చంద్రశేఖర రెడ్డి ,అతిథులు శ్రీ తేరా పుల్లారెడ్డి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ,చైర్మన్ దేవిరెడ్డి కొండారెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు చవ్వ కృష్ణారెడ్డి, కోశాధికారి హరిచంద్రారెడ్డి సంస్థ కార్యకలాపాలు విధివిధానాలు సభ్యత్వ నమోదు తదితర అంశాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా బి వి కృష్ణారెడ్డి ,రాజేశ్వరరెడ్డి,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ శ్రీనివాసులు , శ్రీ కే సి వి సుబ్బారెడ్డి ,జి కృష్ణారెడ్డి సత్కారము పొందిన విద్యార్థులు కూడా మాట్లాడారు. సమావేశానికి విచ్చేసిన సభ్యులకు రిటైర్డ్ ఎంఈఓ వెన్నపూస శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి లక్ష్మీకాంతమ్మ వారి కుటుంబ సభ్యులు వితరణగా అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లోఎస్సై తిమోతి తో పాటు పలువురు మానవత సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అండగా వైజిఆర్ ట్రస్ట్

**త్వరలోనే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు**

**ట్రస్ట్ సభ్యులు హరినాథ్ రెడ్డి, ఆదిత్యనాథ్ రెడ్డి**



ప్రజాభూమి,సింహాద్రిపురం
గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఆర్థికంగా భరోసా కల్పిస్తూ వారి అభ్యున్నతికి ఎల్లవేళలా వై జి ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని ట్రస్ట్ సభ్యులు హరినాథ్ రెడ్డి, ఆదిత్య నాథ్ రెడ్డి లు అన్నారు. శనివారం సింహాదిపురం లోని జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వై జి ఆర్ ట్రస్ట్ ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించి మూడు సంవత్సరాలు పూర్తి కావడం జరిగిందన్నారు . అయితే ఈ మూడు సంవత్సరాలలో పేద విద్యార్థులకు ఆర్థికంగా భరోసా కల్పిస్తూ వారికి అండగా నిలవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ను ప్రోత్సహించడమే మా ట్రస్ట్ లక్ష్యం అన్నారు. నూరు శాతం అక్షరాస్యత సాధించడం,డిగ్రీ పూర్తి చేసిన వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం మా ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఇప్పటివరకు మా ట్రస్ట్ ద్వారా ఐటీ, నామ్ ఐటీ రంగాలలో 60 కంటే ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. ఇంకా ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించడానికి మా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ట్రస్ట్ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు విద్య, ఉద్యోగం, ఆరోగ్యం కల్పించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 శారద, హెచ్ఎం సతీష్ బాబు, విజయ భాస్కర్ రెడ్డి ట్రస్టు సభ్యులు జవహర్ రెడ్డి, అంకిరెడ్డి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# "రైతు పండుగ - అగ్రి ఇన్నోవేషన్ - హార్టికల్చర్ ఎక్స్పో 2026"

**జూన్ 12 వ తేదీ మరియు 13 వ తేదీలలో మేడా కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహణ... రైతు పండుగ కార్యక్రమంను విజయ వంతం చేయండి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి....**

ప్రజాభూమి ప్రతినిధి,వై ఎస్ ఆర్ కడప:
వ్యవసాయ రంగం లో ఆధునిక సాంకేతికతలు, నూతన ఆవిష్కరణలు, ఉద్యాన పంటల ప్రాధాన్యతపై రైతులకు అవగాహన కల్పించేందుకు జూన్ 12 వ తేదీ మరియు 13వ తేదీలలో "రైతు పండుగ- అగ్రి ఇన్నోవేషన్ - హార్టికల్చర్ ఎక్స్పో 2026" కార్యక్రమాన్ని మేడా కన్వెన్షన్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.. వై ఎస్ ఆర్ కడప జిల్లా లో "రైతు పండుగ- అగ్రి ఇన్నోవేషన్ - హార్టికల్చర్ ఎక్స్పో 2026" కార్యక్రమాన్ని 2026,జూన్ 12 &13 వ తేదీలలో రెండు రోజుల పాటు వ్యవసాయం మరియు ఉద్యానవన శాఖలకు సంబంధించిన ఆధునిక యంత్రాలు,సాంకేతిక పద్ధతులు,అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాలు, సేంద్రియ వ్యవసాయం,డ్రిప్ - స్ప్రింక్లర్ పద్ధతులు,విలువ ఆధారిత వ్యవసాయం,పంటల సంరక్షణ,మార్కెటింగ్ అవకాశాలు తదితర అంశాలపై ప్రత్యేక ప్రదర్శనలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడుతాయని తెలిపారు. అలాగే శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు మరియు ప్రగతిశీల రైతులతో ప్రత్యక్ష పరస్పర చర్చలు ఏర్పాటు చేయడం, రైతులు తమ సమస్యలను నిపుణులతో చర్చించి పరిష్కార సూచనలు పొంద వచ్చునని తెలిపారు. జిల్లాలోని రైతులు, రైతు సంఘాలు, యువ రైతులు, మహిళా రైతులు మరియు వ్యవసాయంపై ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనన్నారు.

# వసతి గృహాల్లో దోమల నివారణ స్ప్రేయింగ్



ప్రజాభూమి, సిద్ధవటం:
మండలంలోని సిద్ధవటం గ్రామంలోని ఎస్సీ, బీసీ బాలుర--బాలికల వసతి గృహాల్లో దోమల నివారణ చర్యల్లో భాగంగా శనివారం ఐఆర్ఎస్ జనరల్ స్ప్రేయింగ్ నిర్వహించారు. పొన్నవోలు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ పి. రంగలక్ష్మి ఆదేశాల మేరకు సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఆల్ఫా సైపర్‌మెత్రిన్ 5 శాతం మందుతో స్ప్రేయింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ దోమల వ్యాప్తిని అరికట్టి మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, మెదడు వాపు వంటి వ్యాధుల నుంచి విద్యార్థులను రక్షించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనరసమ్మ, హెల్త్ సూపర్వైజర్లు మౌలాలి, శారదాదేవి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు - ఖాళీ బిందెలతో నిరసన



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని పోలీస్ పటాలయం సమీప ప్రాంత ప్రజలు తాగునీటి కోసం శనివారం ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. గత పది రోజులుగా మంచినీరు సరఫరా కాకపోవడంతో ఆగ్రహం చెందిన మహిళలు భాకరాపేట - సిద్ధవటం ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ.. నూతనంగా పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పటి నుండి తమకు నీటి సరఫరా నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సచివాలయంలో ఫిర్యాదు చేసినా ఏ ఒక్క అధికారీ పట్టించుకోలేదని వారు మండిపడ్డారు. ఈవఅంస సమస్యపై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గురుప్రసాద్ వివరణ ఇస్తూ.. పోలీస్ పటాలయం సమీప నివాసితులు నేరుగా ప్రధాన మంచినీటి పైపులైన్ నుండి కనెక్షన్లు తీసుకోవడం వల్లే దూర ప్రాంతాలకు నీటి కొరత ఏర్పడుతోందన్నారు. అందువల్లే పాత లైనును తొలగించి, నూతనంగా పైపులైన్ ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుతం ప్రతిరోజూ గంటపాటు నీటిని సరఫరా చేస్తున్నామని, త్వరలోనే ఈ తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఆర్టీసీ బస్సులో తప్పిన ప్రమాదం

**- ప్రయాణికులు సురక్షితం**



ప్రజాభూమి, సిద్ధవటం:
కడప-చెన్నై జాతీయ రహదారిపై కడప డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో శనివారం ప్రమాదం తప్పింది. కడప నుండి తిరుపతికి వెళ్తుండగా సిద్ధవటం మండలం మాధవరం-1 పార్వతీపురం గ్రామాల వద్ద బస్సు ఇంజన్ నుండి ఒక్కసారిగా పొగలు వచ్చాయి. గమనించిన డ్రైవర్ వెంటనే అప్రమత్తమై బస్సును నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతరం ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులను ప్రత్యామ్నాయ బస్సులో గమ్యస్థానాలకు చేర్చారు. ప్రమాదం తృటిలో తప్పడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు.

# మాచుపల్లె పెన్నానదిలో ఇసుక త్రవ్వకాలపై స్థానికుల ఆందోళన



ప్రజాభూమి, సిద్ధవటం:
మండలంలోని మాచుపల్లి గ్రామ సమీపంలోని పెన్నానదిలో పట్టపగలే జేసీబీ యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పొలాల్లోకి ఇసుక తరలించేందుకు రెవెన్యూ అధికారులు అనుమతి ఇచ్చినప్పటికీ, కొందరు వ్యక్తులు ఆ అనుమతిని దుర్వినియోగం చేసి ఇసుకను కడపకు తరలించి విక్రయిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఇసుక త్రవ్వకాల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోవడంతో పాటు సమీప వ్యవసాయ భూములు కోతకు గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అనుమతుల పేరుతో అక్రమంగా ఇసుక రవాణా, విక్రయాలు జరుగుతున్న అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై తహసీల్దార్ ఆకుల తిరుమలబాబు వివరణ ఇస్తూ, రైతుల అభ్యర్థన మేరకు పొలాలకు ఇసుక తరలించేందుకు మాత్రమే అనుమతి ఇచ్చామని, ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయించడం నేరమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని, ఇకపై వీఆర్వో పర్యవేక్షణలోనే ఇసుక తరలింపులకు అనుమతులు జారీ చేస్తామని తెలిపారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుపతి..

## వైభవంగా శ్రీ గోవిందరాజస్వామి రథోత్సవం







ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శనివారం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోవింద నామస్మరణలతో తిరువీధులు మార్మోగగా, వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు. ఉదయం 5.40 గంటలకు ప్రారంభమైన రథోత్సవం కర్నాల వీధి, బేరి వీధి, గాంధీ రోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. మార్గమంతా భక్తులు టెంకాయలు కొట్టి, కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారికి మంగళారతులు అర్పించారు. రథోత్సవం కేవలం ఉత్సవం మాత్రమే కాకుండా ఆత్మజ్ఞానాన్ని బోధించే మహత్తర తాత్త్విక సందేశాన్ని కూడా భక్తులకు అందిస్తుంది. ఆత్మను రథికుడిగా, శరీరాన్ని రథంగా, బుద్ధిని సారథిగా, మనసును పగ్గంగా, ఇంద్రియాలను గుర్రాలుగా, విషయాలను వీధులుగా భావించడం ద్వారా ఆత్మ--అనాత్మ వివేకాన్ని ఈ ఉత్సవం చాటిచెబుతుంది. రథోత్సవం అనంతరం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి, నమ్మాళ్వార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, వివిధ పండ్లరసాలతో విశేష అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్‌సేవ జరగనుండగా, అనంతరం రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు భక్తులకు దివ్య దర్శనం ఇవ్వనున్నారు. రథోత్సవంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యుడు జి. భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో ఏబీ నారాయణ చౌదరి, ఆలయ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, పోలీసు అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 31, ఆదివారం ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల వరకు కపిలతీర్థం (ఆళ్వార్ తీర్థం)లో చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఉదయం 6 గంటలకు స్వామివారు, అమ్మవార్లు తిరుచ్చిపై, చక్రతాళ్వార్ పల్లకీలో కపిలతీర్థానికి ఊరేగింపుగా బయలుదేరనున్నారు. చక్రస్నానం అనంతరం పీఆర్ తోటకు వేంచేపు చేసి, సాయంత్రం 6 గంటలకు తిరిగి ఆలయానికి చేరుబన్నారు.

# పోలీసు విధులకు, విరుద్ధంగా ప్రవర్తించిన ఎస్,ఐ బిసస్పెండ్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన ఘటనకు సంబంధించి తిరుపతి డీఎస్పీ శ్రీ భక్తవత్సలం,వివరణ ఇచ్చారు. అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటన సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం డ్రంక్ టెస్ట్ నిర్వహించి సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్.,ఆదేశాల మేరకు ఘటనపై వేగంగా స్పందించి పూర్తి ఆధారాలు సేకరించిన అనంతరం తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తిరుమలలో ఏపీఎస్పీఎఫ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై జి. రాములు మద్యం మత్తులో అనుచితంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక విచారణలో తేలడంతో, ఏపీఎస్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ బి.వి. రామిరెడ్డి ఆదేశాల మేరకు ఆయనను తక్షణమే సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై అలిపిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఘటనకు సంబంధించిన వార్తలు, వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న నేపథ్యంలో ప్రజలు అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని డీఎస్పీ శ్రీ భక్తవత్సలం , సూచించారు.

# టీటీడీకి రూ.1.13 కోట్ల విలువైన ఎలక్ట్రిక్ బస్సు విరాళం





ప్రజాభూమి ప్రతినిధి తిరుమల

ఢిల్లీలోని నయాతి హెల్త్ కేర్ అండ్ రీసెర్చ్ ఆగ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టీటీడీకి రూ. 1.13 కోట్ల విలువైన ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సును విరాళంగా అందించింది. శనివారం ఉదయం శ్రీవారి ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సంస్థ అధినేత నీరా రాడియా బస్సుకు సంబంధించిన పత్రాలు, తాళాలను టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు. అనంతరం చైర్మన్, అదనపు ఈవో దాతతో కలిసి బస్సులో ప్రయాణించి, భక్తులకు ఈ బస్సు ద్వారా సౌకర్యవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని పేర్కొంటూ దాతను అభినందించారు. తిరుమలలో భక్తుల సౌకర్యార్థం ఈ ఎలక్ట్రిక్ బస్సును ఉచిత బస్సు సేవగా వినియోగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, టీటీడీ మాజీ బోర్డు సభ్యుడు డి.పి.అనంత, తిరుమల ట్రాన్స్‌పోర్ట్ డీఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

# హిమాలయ గురువుకు కుర్రకాలువ గ్రామంలో ఘన స్వాగతం



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

హిమాలయ పర్వతాలలో నిరంతరం తపస్సులో నిమగ్నమై ఉండే శ్రీ హిమాలయ గురువుకు రేణిగుంట మండలం కుర్రకాలువ గ్రామంలో ఘన స్వాగతం లభించింది. 2025 జూలైలో శ్రీశైలం నుంచి పాదయాత్ర ప్రారంభించిన గురూజీ గుజరాత్‌లోని గిరినార్, కాశీ, రామేశ్వరం క్షేత్రాలను సందర్శించి తిరిగి హిమాలయాలకు చేరుకుంటారు.ఈ క్రమంలో తిరుపతి చేరుకున్న ఆయన గుడిమల్లం ఆలయ దర్శనానికి వెళ్తుండగా కుర్రకాలువలో వేణు ముదిరాజ్ ఆధ్వర్యంలో భక్తులు ఘనంగా ఆహ్వానించారు. అనంతరం భక్తులను ఆశీర్వదించిన గురూజీ, ధర్మబద్ధమైన జీవనం గడుపుతూ ,సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

# నాగవరం చెన్నకేశవ స్వామి విగ్రహం నుండి రక్తంలాంటి ద్రవం ఆకేపాటి ప్రతాప్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి చిట్వేలు

చిట్వేల్ మండలం నాగవరం గ్రామంలోని అతి పురాతన దేవాలయమైన శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలోని విగ్రహం నుండి గత కొద్దిరోజులుగా రక్తం లాంటి ద్రవం కారడం జరుగుతుందని గతంలో సుమారు 14 పల్లెల చుట్టుపక్కల గ్రామాలు ఇక్కడ దేవాలయానికి విచ్చేసి విశేషంగా పూజలు చేసేవారని, ఇప్పుడు శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రతి ఏటా నిర్వహించాల్సిన ఉత్సవాలు జరగకపోవడం ఇక్కడ ఉన్న విగ్రహాలు ఒక లాకర్ లో పెట్టి ఉంచడం వలన ఎటువంటి ఉత్సవాల జరగకపోవడంతో ఇక్కడ భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మీడియాతో అన్నారు ఇప్పటికైనా ఎండోమెంట్ వారు కల్పించుకొని టీటీడీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఉత్సవాలు జరిగేలా ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు జరిగేలా చూడాలని అటుకానిపక్షంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు 1230 సంవత్సరం కాలం నాటి దేవాలయం ఇలాంటి పూజలకు నోచుకోకపోవడం విగ్రహాలు లాకర్ లోనే ఉంచడం తో భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని గ్రామ ప్రజలు తెలియజేశారు. కాబట్టి సంబంధిత అధికారులు కలగజేసుకుని ఇప్పటికైనా ప్రత్యేక ఉత్సవాలు జరపాలని వారి ఈ సందర్భంగా తెలిపారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట

సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఫిష్ మార్కెట్ ప్రాంతంలో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పారిశుధ్య కార్మికులతో కలిసి ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ఫిష్ మార్కెట్ పరిసరాల్లో పరిశుభ్రత పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పారిశుధ్య సిబ్బందితో కలిసి పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చేపడుతున్న చర్యలను అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అనిపేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరిశుభ్రమైన పట్టణనిర్మాణానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులకు తగిన సూచనలు చేశారు.

# మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం.. తిరుపతిలో రైల్వే స్టేషన్, బస్ స్టాండ్‌లలో ఈగల్ టీమ్ విస్తృత తనిఖీలు







ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై “జీరో టాలరెన్స్” విధానాన్ని అమలు చేస్తున్న తిరుపతి జిల్లా పోలీస్ శాఖ జిల్లావ్యాప్తంగా ప్రత్యేక నిఘా చర్యలను ముమ్మరం చేసింది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా ఈగల్ టీమ్ ఇన్‌స్పెక్టర్ డి. నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, పార్సల్ కార్యాలయాల్లో నార్కోటిక్ డాగ్స్ సహాయంతో విస్తృత స్థాయిలో తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వస్తువులు, పార్సిళ్లు, సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించి మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని సేకరించారు. గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు, సరఫరా కార్యకలాపాలు ఏమైనా జరుగుతున్నాయా అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలు, వినియోగంపై “జీరో టాలరెన్స్” విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజల సహకారంతో మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని వెల్లడించారు. ప్రజల భద్రత, యువత భవిష్యత్తు పరిరక్షణ దృష్ట్యా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు జిల్లావ్యాప్తంగా నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలీ






ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

మే నెల 31 “ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం” సందర్భంగా శనివారం ఉదయంతిరుపతి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడమైనది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం నుండి శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి .బాల కృష్ణ నాయక్ జండా ఊపి ప్రారంభించారు. పొగాకువ్యతిరేక నినాదాలతో ర్యాలీ నిర్వహించి శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాల కూడలి వద్ద మానవహారం నిర్మించి విద్యార్థినులు, సిబ్బంది మరియు జిల్లా అధికారులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పొగాకు నిర్మూలనకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల నోటి క్యాన్సరు,ఊపిరితిత్తుల క్యాన్సర్ తో పాటు ఇతర ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని కావున ప్రజలు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు సేవించే వారికే కాకుండా వారి చుట్టూ ఉన్నవారు కూడా పరోక్ష ధూమపానం వల్ల క్యాన్సర్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలకు గురి అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. పొగాకు అలవాటు ఉన్నవారు వెంటనే ఆ వ్యసనం నుండి విముక్తి పొందేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రూప్ కుమార్ , డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, , స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగేంద్ర కుమార్, డిప్యూటీ డెమో బలరామరాజు, జిల్లా ప్రోగ్రాం అధికారులు, కార్యాలయ సిబ్బంది, రత్నాకర్, మోహన్ బాబు,మలేరియా సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు,( మగ, ఆడ), ఎన్ సి డి విభాగం సిబ్బంది, పోలీస్ శాఖకు చెందిన ఈగల్ టీం సభ్యులు, శ్రీ పద్మావతమ్మ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు ,అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా విస్తృతమైన కార్డన్ - సెర్చ్ నిర్వహణ





ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

జిల్లా ఎస్పీతుషార్ డూడి, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు మరియు సిబ్బందితో సమన్వయంగా విస్తృత స్థాయిలో కార్డన్ , సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుమానాస్పద వ్యక్తులపై తనిఖీలు, వాహనాల పరిశీలన, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, అక్రమ రవాణా నిరోధక చర్యలు చేపట్టబడినవి.ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచడం. ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడమే ఈ ఆపరేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే దిశగా హెల్మెట్ అవేర్‌నెస్ మరియు రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమాలు కూడా నిర్వహించబడినవి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు ప్రజలకు సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదంగా మారుతుందని తెలియజేశారు.జిల్లా వ్యాప్తంగా పోలీసు విభాగం సమన్వయం, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్డన్ – సెర్చ్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి అయింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

# మురుగునీటి కాలువల్లో వ్యర్థాలు - అనారోగ్యానికి మార్గాలు- డిప్యూటీ కమిషనర్ అమరయ్య






ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

మురుగునీటి కాలువల్లో వేసే వ్యర్థాల వలన ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య ప్రజలకు సూచించారు ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా అన్నారావు కూడలి వద్ద ఉన్న పెద్ద డ్రైనేజి కాలువలో పేరుకు పోయిన చెత్త, మట్టిని శనివారం ఉదయం తొలగించారు. కాలువల్లో చెత్త వేయడం వలన కలిగే అనర్థాలపై డిప్యూటీ కమిషనర్ అమరాయ్యతో గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సిబ్బంది కలసి ప్రజలకు అవగాహన కల్పించారు. కాలువల్లో చెత్త చెదారం వేయడం వలన అవి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో ఇరుక్కుపోయి కుళ్ళిపోతున్నాయని తెలిపారు. అలాగే మురుగునీరు సజావుగా వెళ్ళక రోడ్డుపైకి వచ్చి అపరిశుభ్రత ఏర్పడుతోందని తెలిపారు. అలాగే దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం పాలు అవుతారని తెలిపారు మీ ఇల్లు, కార్యాలయాల వద్ద ఏర్పడిన చెత్త ను తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు గా విభజించి తమ సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు. అంతే తప్ప కవర్లలో కట్టి కాలువల్లో, కూడళ్ళలో వేయవద్దని తెలిపారు. నగరపాలక అధికారులకు, సిబ్బందికి సహకరించి స్వచ్ఛ తిరుపతి సాధనకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు, వాగులను సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విభాగం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# సింహవాహనంపై సుదర్శన నరసింహుడి దివ్య దర్శనం..

## -భక్తులకు అభయమిచ్చిన కల్యాణ వేంకటేశ్వరుడు



ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం

నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడో రోజైన శనివారం ఉదయం సింహవాహనంపై సుదర్శన నరసింహుడి అలంకారంలో శ్రీనివాసుడు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అనంత తేజోమూర్తిగా వెలసిన స్వామివారు సింహవాహనాన్ని అధిరోహించి దుష్టశిక్షణ, శిష్టరక్షణ ధర్మాన్ని చాటిచెప్పారు. పరాక్రమం, ధైర్యం, తేజస్సు, ఆధిపత్యానికి ప్రతీకైన సింహరూప దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక పారవశ్యంలో మునిగిపోయారు. వాహనం ముందు భక్త బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో గోవింద నామస్మరణ చేస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ వాహనసేవ అత్యంత వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి స్వామివారి కటాక్షాన్ని పొందారు. సింహవాహనోత్సవం ద్వారా అజ్ఞానాన్ని తొలగించి ధర్మమార్గంలో నడవాలని, విజయస్ఫూర్తితో జీవించాలని శ్రీవారు సందేశమిచ్చారు. ఈ సందర్భంగా రాత్రి 7 గంటలకు ముత్యపుపందిరి వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 9

ఆదివారం 31 మే 2026


# "జన విశ్వాస్ - సురక్షిత త్రిచక్ర వాహన ప్రయాణాలు" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

- ప్రతి ఆటోకు గుర్తింపు... ప్రతి ప్రయాణికుడికి భద్రత... ఇదే 'జన విశ్వాస్' లక్ష్యం.
- సురక్షిత రవాణా వ్యవస్థ నిర్మాణంలో ఆటో డ్రైవర్లు కూడా భాగస్వాములు కావాలి.
-ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించడం వారి సామాజిక కర్తవ్యం - జిల్లా ఎస్పీ తుషార్








ప్రజా భూమి ప్రతినిధి: చిత్తూరు

ప్రజల భద్రత, మహిళల రక్షణ, నేరాల నివారణ మరియు ప్రజలకు సురక్షితమైన వ్యవస్థను అందించేందుకు చిత్తూరు జిల్లా పోలీసులు నిరంతరం వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ప్రజలతో మరింత సన్నిహిత సంబంధాలను పెంపొందిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజల్లో భద్రతాభావం మరియు పోలీసు శాఖపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే దిశగా చిత్తూరు జిల్లా పోలీసు శాఖ మరో ముందడుగు వేసింది. ఈ క్రమంలో చిత్తూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "జన విశ్వాస్ – సురక్షిత త్రిచక్ర వాహన ప్రయాణాలు (సేఫర్ త్రీ వీలర్ రైడ్స్ )" అనే వినూత్న కార్యక్రమాన్ని నగరి పట్టణంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ , నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మరియు ఏ ఎస్ పి డాక్టర్ తరుణ్ పహ్వా, ఐపీఎస్ సంయుక్తంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆటోరిక్షాలకు ప్రత్యేక పోలీసు గుర్తింపు సంఖ్య మరియు ప్రత్యేక కోడ్ కలిగిన స్టిక్కర్లను ఆటోలకు అతికించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా సంబంధిత ఆటో, డ్రైవర్, యజమాని, వాహనానికి సంబంధించిన అధికారిక వివరాలు మరియు ఇతర అవసరమైన సమాచారం అధికారులకు తక్షణమే అందుబాటులో ఉండే విధంగా వ్యవస్థను రూపొందించారు. ఈ చర్య ద్వారా ప్రయాణికుల భద్రత పెరగడంతో పాటు, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ మరియు ప్రజలకు మరింత నమ్మకమైన రవాణా సేవలు అందించడం సాధ్యమవుతుందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై నాటికను ప్రదర్శించారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలకు యువత బానిస కావడం వల్ల వారి భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందో, కుటుంబాలు మరియు సమాజంపై వాటి ప్రభావం ఎలా ఉంటుందో విద్యార్థులు హృద్యంగా ప్రదర్శించారు. నాటికకు హాజరైన ప్రజలు, విద్యార్థులు మరియు అధికారులు ప్రశంసలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ మాట్లాడుతూ... ప్రజల భద్రతే పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని తెలిపారు. ప్రజలు ప్రతిరోజూ వినియోగించే ఆటోరిక్షా ప్రయాణాలను మరింత సురక్షితంగా, విశ్వసనీయంగా మార్చేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. జిల్లాలోని ప్రతి ఆటోను ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ పరిధిలోకి తీసుకువచ్చి, అవసరమైనప్పుడు సంబంధిత వివరాలను తక్షణమే గుర్తించే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. - మహిళలు, చిన్నారులు, విద్యార్థులు మరియు వృద్ధులు భయాందోళనలు లేకుండా ఆటోలలో ప్రయాణించే వాతావరణాన్ని కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఎస్పీ తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అధిక వేగంతో వాహనాలు నడప రాదని సూచించారు. ప్రయాణికుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో సమాజం మొత్తం భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని, అలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారి గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాలపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ... ప్రజల భద్రత కోసం చిత్తూరు జిల్లా పోలీసు శాఖ చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. ఆటోరిక్షాలు సాధారణ ప్రజలు ఎక్కువగా వినియోగించే రవాణా సాధనమని, వాటి ద్వారా ప్రయాణించే ప్రతి ఒక్కరికీ భద్రత కల్పించడం చాలా అవసరమని పేర్కొన్నారు. ప్రత్యేక పోలీసు గుర్తింపు సంఖ్యలు మరియు ऋ= కోడ్ వ్యవస్థ ద్వారా ఆటో సేవల్లో పారదర్శకత పెరగడంతో పాటు ప్రజల్లో నమ్మకం మరింత బలపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్రగ్ అవగాహన నాటిక సమాజానికి మంచి సందేశాన్ని అందించిందని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆటో డ్రైవర్లు, ప్రయాణికులు మరియు పోలీసుల మధ్య మరింత విశ్వాస పూరిత సంబంధాలు ఏర్పడటంతో పాటు, సురక్షితమైన మరియు బాధ్యతాయుతమైన రవాణా వ్యవస్థకు బాటలు పడతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు యూనిఫాం వస్త్రాలను నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ , జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరి అర్బన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు, నగరి రూరల్ ఇన్స్పెక్టర్ భాస్కర్, ఎస్.బి. ఇన్స్పెక్టర్ మురళీమోహన్, నగరి సబ్ డివిజన్ పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆటో యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# చిల్డ్రన్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు







ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో సరస్వతీ శిశుమంది పాఠశాలలో ఉచిత చెస్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులకు విద్యార్థులకు బహుమతులను చిల్డ్రన్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ వారు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపిపి (ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్యాసిక్యూటర్ ) జయ సారథి, కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ త్రివేణి, సోషల్ ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ లలితమ్మ, ఠాగూర్లు విచ్చేశారు. ఈ కార్యక్రమాన్ని చెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వి శ్యాం ప్రసాద్, కార్యదర్శి కె ఎస్ బి సూర్యప్రకాష్ తమ ప్రసంగంతో ప్రారంభించారు. వారు మాట్లాడుతూ చిల్డ్రన్ చెస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా పిల్లల్లో మానసిక నైపుణ్యాన్ని పెంపొందించుటకు క్రీడలపై మక్కువ పెంచాలని ఉద్దేశంతో ప్రత్యేక చదరంగం కోచింగ్ నిర్వహిస్తూ జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలలో పిల్లలు పాల్గొని వారి నైపుణ్యాన్ని వెలికి తీయటమే తమ లక్ష్యమని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీపీ జయసారథి మాట్లాడుతూ చిన్నారులు ఎంత చిన్న వయసులో చదరంగం పట్ల ఆసక్తి చూపి పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.చెస్ కేవలం ఆట కాదు మెదడు కూడా మంచి వ్యాయమమని పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ ఉపయోగకరమైన ఆట అన్నారు. ఎస్ సంస్థ అధ్యక్షులు వి హేమకుమార్ మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు చిన్నారులు సద్వినియోగం చేసుకుని ఆహ్లాదంగా ఆటలు నేర్చుకోవడం దీనివలన ఎత్తుకు పై ఎత్తు ఎలా వెయ్యాలని వాటిపై మంచి అవగాహన కలుగుతుందన్నారు. ట్రెజరర్ ఎం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చెస్ ఆడేటప్పుడు మెదడు రెండు వైపులా పనిచేస్తుందని లాజిక్ కోసం ఎడమవైపు ఊహ క్రియేటివిటీ కోసం కుడివైపు ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. ప్రత్యర్థి ఎత్తులు మనం ఆడిన పాత గేములు అన్ని గుర్తుంచుకోవాల్సి ఉంటుందని, రోజు చెస్ ఆడే వారిలో మతిమరుపు వ్యాధి వచ్చే రిస్క్ తక్కువ అని ఆయన అన్నారు. దీంతో మెమరీ ఫోకస్ ప్లానింగ్,పేషెన్స్ అన్ని ఒకేసారి పెరుగుతాయి అన్నారు. కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ త్రివేణి మాట్లాడుతూ నేటి సమాజంలో చిన్నారులు ఫోన్లకు అంకితమై పోతున్నారని ఇలాంటి సమయంలో పిల్లల ఏకాగ్రతను దృష్టిని మార్చుటకు చదరంగం ఒక గొప్ప క్రీడ అన్నారు. హనేబుల్ ప్రెసిడెంట్ భక్తవత్సలం మాట్లాడుతూ రోజు చదరంగం అనే ఆట 30 నిమిషాల పాటు ఆడిస్తే చదువులో గణితంలో లాజిక్ బాగా పెరుగుతుందని అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి పాఠశాలల్లో చిన్నారులకు,విద్యార్థులకు చెస్ కాంపిటేషన్ పెడుతున్నారన్నారు. విద్యార్థులకు, చిన్నారులకు మొదటి పది స్థానాల్లో నిలిచిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. అంతేకాకుండా చదరంగం ఆట నేర్చుకునే చిన్నారులకు కూడా కన్స్వొలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎంవి శ్యాంప్రసాద్, కార్యదర్శి సూర్య ప్రకాష్, ట్రెజరరి ఎం. లక్ష్మీనారాయణ,ఆర్గనైజర్ కె.సురేష్ బాబు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉందాం, యువకులంతా, ఆరోగ్యంగా జీవిద్దాం






ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ, ఆధ్వర్యంలో,రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, స్వీకార్ టాటా క్యాన్సర్ ఆసుపత్రి, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లోని, మానవ హక్కులు మరియు సామాజిక అభివృద్ధి విభాగం మరియు జనాభా అధ్యయన విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో, రేణిగుంట అంబేద్కర్ కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ తేనెపల్లి జనార్దన్ మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మన రేణిగుంట పట్టణంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి అవగాహన ర్యాలీలు మరియు సదస్సులు నిర్వహించడం ఎంతో అవసరమని నేడు మనం చూస్తే పొగాకు ఉత్పత్తులు వాడకం వల్ల ఊపిరితిత్తులకు సంబంధించి నటువంటి జబ్బులు ఆస్మా నోటి క్యాన్సర్ అనేక ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడి తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసై చిన్న వయసులోనే గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని, వీటన్నిటికీ కారణం పొగాకు ఉత్పత్తులను వినియోగించడం, పొగ త్రాగడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఒకరు పొగ తాగడం వల్ల పక్కవారికి కూడా హాని కలిగించే విధంగా, ఉన్నదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగటం నిషేధించిన కూడా దానిపైన చర్య తీసుకోకుండా ఉండటం వల్ల ,సమస్య ఎక్కువ అవుతున్నదని కావున ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకుని, ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తుంటే పోలీసు వారికి తెలియజేసి వారికి శిక్ష పడే విధంగా ముందుకు వస్తే, చాలావరకు సమాజానికి మేలు చేసినవారు అవుతామని, ప్రభుత్వాలు కూడా పొగాకు ఉత్పత్తులను తగ్గించి వాటి ద్వారా వచ్చే పన్ను కంటే ప్రజలకు ఆరోగ్యం పైన ఎక్కువగా ఖర్చు పెడుతున్నదని, వీటన్నిటిని కూడా దృష్టిలో ఉంచుకొని పొగాకు ఉత్పత్తులను తగ్గించాలని తెలియజేశారు. అనంతరం ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్థాల రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వాలు పొగాకు ఉత్పత్తి చేసే రైతులకు ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలు ఇతర పంటల పైన అవగాహన కల్పించి దశలవారీగా పొగాకు ఉత్పత్తులను తగ్గించి యువతను, చెడు వ్యసనాల వైపు ఆకర్షించే విధంగా లేకుండా పొగాకు ఉత్పత్తిలో వాటి వల్ల కలిగే, దుష్ప్రభావాల పైన అవగాహన కల్పించి, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నదే, నా ఆకాంక్షఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి జులియన్ రాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ కామరాజు ఎం, పి ,హెచ్ ,ఓ, లు రాజు, నాగరాజు స్వికార్ టాటా క్యాన్సర్ ఆసుపత్రి, తిరుపతి జిల్లా మేనేజర్ హేమంత్ కుమార్ ,ఆశావర్కర్లు, ఏ,ఎన్,ఎం నర్సులు ,పోలీసులు ఆకాంక్ష సంస్థ మెంబర్ డాక్టర్ డి కోదండరామిరెడ్డి సంస్థ వాలంటీర్ మస్తాన్ ఇతర నగర ప్రజలు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాయి గిరిధర్ కు డీఎస్పీగా పదోన్నతి



## - తిరుపతి జిల్లా, టాస్క్ ఫోర్స్ ఎస్పీలను కలసిన సాయి గిరిధర్

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ లో రిజర్వు ఇన స్పెక్టర్ (ఆర్ఐ) బి సాయి గిరిధర్ కు డీఎస్పీ గా పదోన్నతి లభించింది. బాధ్యతలు స్వీకరించిన ఆయన తిరుపతి జిల్లా ఎస్పీ, టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ని జిల్లా పోలీసు కార్యాలయంలో కలిశారు. తరువాత టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ని కలిశారు. తాను డీఎస్పీ గా పదోన్నతి పొందడంతో వారిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నట్లు ఆయన తెలిపారు. డీఎస్పీగా మరింత బాధ్యతతో విధి నిర్వహణ చేస్తానని అన్నారు. తరువాత టాస్క్ ఫోర్స్ ఏఎస్పీ జె. కులశేఖర్ ని కూడా ఆయన కలుసుకున్నారు.



# అత్తూరు వాణి మృతికి సంతాపం..

## కుటుంబ సభ్యులను పరామర్శించిన డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

వరదరాజుల నగర్‌కు చెందిన అత్తూరు వాణి ఆకస్మిక మరణ వార్త తెలుసుకున్న తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి వాణి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వాణి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించడంతో పాటు, కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేర్నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పేర్నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్పిటల్‌లోని సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా, హాస్పిటల్లో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్లో ఉన్న రోగులకు వైద్యం ఏ విధంగా అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కి వచ్చే ప్రజలతో ప్రేమగా మెలగాలని, రోగులకు డాక్టర్లు ఇచ్చే ధైర్యంతోనే సగం జబ్బు నయమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. హాస్పిటల్ నందు ఉన్న మందులను జాగ్రత్తగా పరిశీలించి హాస్పిటల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# తీరిన మూగజీవాల దాహం.. ఊపిరి పీల్చుకున్న పాడిరైతులు

**కోట ఎంపీడీఓ ఆదేశంతో పశువుల తాగునీటి తొట్టెల్లో నీటి సరఫరా పునరుద్ధరణ**




ప్రజాభూమి ప్రతినిధి :కోట

కోట మండల పరిధిలోని వెంకన్నపాళెంతో పాటు పలు గ్రామాల్లో ఎండిపోయి నిరుపయోగంగా మారిన పశువుల తాగునీటి తొట్టెల్లో శనివారం అధికారులు నీటిని నింపారు. వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీరు లేక మూగజీవాలు అల్లాడుతున్నాయనే వార్తాకథనంపై కోట మండల అభివృద్ధి అధికారి దిలీప్ కుమార్ నాయక్ తక్షణమే స్పందించి, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. దీంతో అప్రమత్తమైన సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయికి చేరుకుని ఆయా గ్రామాలలోని ఉపాధి హామీ పశువుల తాగునీటి తొట్టెలతో పాటు మండలంలోని పలుచోట్ల ఎండిపోయిన తొట్టెలను శుభ్రం చేసి నీటిని సరఫరా చేశారు. ఎండల తీవ్రతకు చెరువులు, కుంటలు అడుగంటిన తరుణంలో, ఈ తొట్టెల్లో నీరు నింపడంతో పశువులు గుంపులు గుంపులుగా వచ్చి నీటిని తాగి తమ దాహార్తిని తీర్చుకుంటున్నాయి. దీంతో తమ మూగజీవాల దాహం తీరిందని, పొలాల్లోని బోర్ల చుట్టూ తిరిగే అవస్థలు తప్పాయని స్థానిక పాడిరైతులు, గ్రామీణులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. అలాగే నిరంతరం ఈ తొట్టెల్లో నీరు ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని వారు కోరుతున్నారు.

# శ్రీశ్రీశ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పవిత్ర జలాలతో నిత్యం అభిషేకాలు



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తిటౌన్

శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి జన్మదిన సందర్భంగా నేడు తేరు వీధిలో వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలు పెరుగు పంచామృతం తీర్థప్రసాదాలతో స్వామివారికి పవిత్ర జలాలతో నిత్యం తీర్థ అభిషేకాలు నిర్వహించారు చాక్లెట్ మాలతో స్వామివారిని అలంకరించి స్వామివారికి తీర్థ ప్రసాదాలు సమర్పించారు ఈ కార్యక్రమం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు మాట్లాడుతూ ఈ యొక్క విశేషమైన రోజు ఎంతో ముఖ్యమైన రోజు ఈ రోజున ప్రతి ఒక్క భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి హరోం హర నామం స్మరిస్తూ స్వామివారి మొక్కలను చెల్లించుకున్నారని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో అచ్యుత్ గురుకుల్ ,ప్రసాద్ స్వామి , యామిని, దిలీప్ కుమార్, సుప్రియ, లక్ష్మమ్మ, సురేష్, తగితరా స్వామివారి సేవకులు పాల్గొని ఈ యొక్క పూజలను విజయవంతం చేశారు

# కుమ్మర శాలివాహన సంఘ భవనం, అన్నదాన సత్రాల కోసం స్థలం కేటాయించాలని వినతి

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి



ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో బి.కే. వెంకటేశ్వర్లును కలిసి సంఘ భవనం, అన్నదాన సత్రాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మెమోరాండం అందజేశారు. ఈ నెల 24వ తేదీన శ్రీకాళహస్తిలోని పోన్నలమ్మ దేవస్థాన కళ్యాణ మండపంలో నిర్వహించిన "శాలివాహన శంఖారావ సభ"లో చేసిన తీర్మానాల మేరకు ఈ వినతిపత్రాన్ని అందజేసినట్లు సంఘ నాయకులు తెలిపారు. నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన సంఘ ప్రతినిధులు హాజరై కుమ్మర శాలివాహన సమాజ ప్రాముఖ్యతను, సంఘ భవనం మరియు అన్నదాన సత్రాల కోసం స్థలం అవసరాన్ని ఎమ్మెల్యేకు, దేవస్థానం అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బెజవాడ ఆదిశేషయ్య, రిటైర్డ్ ఎంఈవో అద్దంకి సుబ్రహ్మణ్యం, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు మోచర్ల మధు, జిల్లా కోశాధికారి చల్లగిరి చిట్టిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి చలగిరి ప్రసాద్, తిరుపతి జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ గానుగుపెంట రమేష్, బండారుపల్లి దేవరాజులు, వెంకటముని, గానుగుపెంట రాజా, బండారుపల్లి నాదముని, బండారుపల్లి మునస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ నారీ యాప్‌తో మహిళా సాధికారతకు కొత్త దిశ

## -జూన్ 1 నుంచి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు -- ఏపీఎం మునెయ్య

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ




తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండల వెలుగు కార్యాలయంలో శనివారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులకు ఉపయోగపడే సూపర్ నారీ యాప్ వినియోగ విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో ఏపీఎం మునెయ్య మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తమ పొదుపులు అప్పులు గ్రూపు వివరాలు వ్యక్తిగత సమాచారం ఫిర్యాదులు మరియు ఇతర సేవలను సులభంగా తెలుసుకునేందుకు సూపర్ నారీ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు మహిళల ఆర్థిక సాధికారతకు ఈ యాప్ మార్గదర్శినిగా నిలుస్తుందని పేర్కొన్నారు.యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవడం సభ్యురాలి ఐడితో లాగిన్ కావడం భాష ఎంపిక వ్యక్తిగత వివరాలు వివరాలు వాయిస్ సదుపాయాలు పీడీఎఫ్ డౌన్‌లోడ్ ఫిర్యాదు నమోదు వంటి మన డబ్బులు మన లెక్కలు విభాగం ద్వారా సభ్యులు తమ పొదుపులు అప్పులు తెలుసుకోవచ్చని తెలిపారు. గ్రూపు స్థాయిలోని ఆర్థిక లావాదేవీల వివరాలు కూడా చెప్పారు.ఫిర్యాదు నమోదు సదుపాయం ద్వారా సభ్యులు తమ సమస్యలను వాయిస్ తెలుసుకునే అవకాశం ఉందన్నారు అంతేకాకుండా మహిళలు తయారు చేసే సదుపాయం ఉండటంతో భవిష్యత్తులో మార్కెటింగ్ అవకాశాలుమెరుగుపడతాయని



గ్రూపు సమాచారం పొదుపులు-అప్పుల అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. అలాగే వాయిదాలు వడ్డీ వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో అందుబాటులో ఉంటాయని రూపంలో నమోదు చేసి వాటి పరిష్కార స్థితిని ఉత్పత్తులు అందించే సేవలను నమోదు చేసుకునే వివరించారు. జూన్ 1వ తేదీన గ్రామ సంఘాల ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి సూపర్ నారీ యాప్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. జూన్ 5వ తేదీలోపు ప్రతి గ్రామంలో మహిళలు ప్రజాప్రతినిధులు అధికారులకు సమాచారం అందించి మన డబ్బులు మన లెక్కలు సూపర్ నారీ కార్యక్రమాన్ని ప్రారంభించాలని తెలిపారు. అదేవిధంగా జూన్ 6 నుంచి 20వ తేదీ వరకు ఈ-నారీల సహాయంతో ప్రతి మహిళా సంఘ సమావేశంలో యాప్ వినియోగంపై ప్రత్యక్ష శిక్షణ ఇవ్వాలని సూచించారు. ప్రతి సభ్యురాలు యాప్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించి అందుబాటులో ఉన్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీలు వెంకటరత్నం, పయని, జీవ, విఓఏలు, ఈ-నారీలు పాల్గొన్నారు.

# శ్రీ హిమాలయ గురూజీ సంపూర్ణ పాదయాత్ర సందర్భంగా గుడిమల్లం శ్రీ పరుశురామేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకోవడం జరిగింది

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.



ఈరోజు శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం శ్రీ హిమాలయ గురూజీ సంపూర్ణ పాదయాత్రలో భాగంగా ఈరోజు స్వామివారి దర్శనార్థ ఆలయమునకు విచ్చేశారు వారికి ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు.మరియు కార్యనిర్వాహణాధికారి స్వాగత ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు అలాగే పౌర్ణమి సందర్భంగా దేవాలయం నందు స్వామివారికి సుగంధ ద్రవ్యములతో అభిషేకములు మరియు ప్రత్యేక పూజలు జరిగాయి.

# ఎం.వి. రావు ఫౌండేషన్ సేవలు సద్వినియోగం చేసుకోండి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జె. దినేష్

ప్రజాభూమి ప్రతినిధి చిల్లకూరు



ఎం వి రావు ఫౌండేషన్ సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చిల్లకూరు మండలం వల్లిపేడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జె దినేష్ కోరారు. శనివారం చిల్లకూరు మండలం వల్లిపేడు




అంగన్వాడీ కేంద్రం వద్ద కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి. రావు ఫౌండేషన్ 18 వార్షికోత్సవ సందర్భంగా కిషోర్ బాలికలకు పౌష్టికాహారం, గ్రామంలోని చిన్నారులకు, పెద్దలకు వేసవికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు సోక కుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా హోమియో మందులను పంపిణీ చేశారు. కిశోర బాలికలు ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని డాక్టర్ దినేష్ కోరారు.అనంతరం ఎంవి రావు ఫౌండేషన్ వారు అందించిన పౌష్టికాహారాన్ని కిశోర బాలికలకు, చిన్నారులకు గ్రామ పెద్దలకు హోమియో మందులను డాక్టర్ దినేష్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ దినేష్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, కిశోర బాలికలు చిన్నారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పొగాకుకు దూరంగా ఉంటేనే ఆరోగ్యకర జీవితం

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ




ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ మరియు ఆరోగ్య అధికారి డీఎన్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజలతో పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పొగాకు మరియు దాని ఉత్పత్తులైన సిగరెట్లు, బీడీలు, గుట్కా, పాన్ పరాగ్, హాన్సు వంటి పదార్థాల వినియోగం యువతలో రోజురోజుకూ పెరుగుతుండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. వీటి వలన గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, క్షయవ్యాధి వంటి ప్రాణాంతక రోగాలు వచ్చే ప్రమాదం అధికమని వివరించారు. అలాగే పొగాకు ఉత్పత్తులతో పాటు మత్తు పదార్థాలు, రసాయనాలు కలిపి తయారు చేసే పదార్థాలను వినియోగించడం వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. పొగాకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజం కూడా రక్షించబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణానికి తమ వంతు బాధ్యతగా పొగాకు వినియోగాన్ని పూర్తిగా నిరాకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ప్రజలు పాల్గొని పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు.

# ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఆధ్వర్యంలో కడపత్ర లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా దర్బార్

## ప్రజా సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

## ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

## ప్రజలతో నేరుగా మమేకమవుతున్న ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట

సూళ్లూరుపేట నియోజకవర్గం లో ప్రతి వారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే అని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. శనివారం సూళ్లూరుపేట మండలం కడపత్ర పంచాయతీలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి



ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పంచాయతీలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అటు అభివృద్ధి ఇటు సంక్షేమ కోసం శ్రమిస్తూ రాష్ట్రాన్ని సరైన గాడిలో పెట్టేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కడప త్ర పంచాయతీలో వచ్చిన 177 అర్జీలను వివిధ శాఖల అధికారులకు పంపి త్వరితగతిన సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శైలాకుమారి, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, తెదేపా రూరల్ అధ్యక్షులు పాకం వెంకటసుబ్బయ్య, మాజీ రూరల్ అధ్యక్షులు కొక్కు శంకరయ్య, మాజీ సర్పంచ్ లు వెంకటేశ్వర్లు, తిరుపాలు, యల్లయ్య, సుధాకర్ రెడ్డి, మురళి రెడ్డి,మండల ఐ టీడీపీ అధ్యక్షులు ప్రభాకర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అర్జీదారులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో వైఎస్సార్సీపీ బీఎల్‌ఏలకు ఎస్‌ఐఆర్ అవగాహన సదస్సు - ఓటర్ల జాబితా పరిరక్షణపై పార్టీ నేతల పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి చంద్రగిరి



చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 398 పోలింగ్ కేంద్రాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్‌ఏలు) కోసం చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని నారాయణీ గార్డెన్స్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్‌ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బీఎల్‌ఏలు హాజరై ఎన్నికల సంఘం చేపట్టనున్న ఓటరు ధృవీకరణ ప్రక్రియపై అవగాహన పొందారు. సదస్సులో పాల్గొన్న పార్టీ నాయకులు ఎస్‌ఐఆర్ ప్రక్రియలో బీఎల్‌ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మొత్తం 3.09 లక్షల ఓట్లు ఉండగా, సుమారు 1.30 లక్షల ఓట్ల ధృవీకరణ జరగాల్సి ఉందని వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి బీఎల్‌ఏ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిలో జరిగే ప్రతి తనిఖీని నిశితంగా



పరిశీలించాలని సూచించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ తరపున నియమితులైన బీఎల్‌ఏలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో లేని సందర్భాల్లో ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా పలుమార్లు తనిఖీ చేయాల్సి ఉంటుందని, ఆ నిబంధనలు పాటించకుండా ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రతి దశను పర్యవేక్షించాలని సూచించారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియ ప్రభావంతో గతంలో పలువురు రాజకీయ ప్రముఖులు ఎన్నికల్లో నష్టపోయిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. భూమన మాట్లాడుతూ, ఓటరు వెరిఫికేషన్ ప్రారంభమైన రోజు నుంచి బీఎల్‌ఏలు ఇంటింటికీ తిరుగుతూ బీఎల్‌ఓలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఒక నెల రోజుల పాటు ఇతర కార్యక్రమాలను పక్కనపెట్టి పోలింగ్ కేంద్రాల్లో జరిగే ధృవీకరణ ప్రక్రియపై పూర్తి స్థాయి దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. బీఎల్‌ఏలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ఒక్క ఓటు కూడా అన్యాయంగా తొలగించే పరిస్థితి ఉండదని తెలిపారు. మాజీ ఎంపీ రెడ్డెప్ప మాట్లాడుతూ, పార్టీ ఓటర్లను కాపాడుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రతి బీఎల్‌ఏ తన పరిధిలోని ఓటర్ల జాబితాను పరిశీలిస్తూ ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని చెప్పారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, నిజమైన ఓటర్లకు న్యాయం జరిగేలా బీఎల్‌ఏలు బాధ్యతతో పనిచేయాలని అన్నారు. బీఎల్‌ఓలు ఓటర్ల ధృవీకరణకు వెళ్లిన ప్రతిసారీ బీఎల్‌ఏలు వారి వెంట ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల హక్కులు పరిరక్షించబడేలా కృషి చేయాలని సూచించారు. బీఎల్‌ఏ పరిశీలకులు వజ్ర భాస్కర్ రెడ్డి, భరత్ మాట్లాడుతూ, చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 398 పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌ఏలు శక్తివంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సుమారు 1.30 లక్షల ఓట్ల ధృవీకరణ జరగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వచ్చే నెల రోజుల పాటు పార్టీ శ్రేయస్సు, ఓటర్ల జాబితా పరిరక్షణ లక్ష్యంగా పూర్తిస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. సదస్సులో పాల్గొన్న బీఎల్‌ఏలకు ఎస్‌ఐఆర్ ప్రక్రియ, ఓటరు ధృవీకరణ నిబంధనలు, పోలింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర మార్గదర్శకాలు అందించారు.

# గంజాయి రహిత సమాజం కోసమే ఈగల్ "ఫోర్స్ "ఏర్పాటు

## -గంజాయి నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పుత్తూరు డిఎస్పి రవి కుమార్

ప్రజాభూమి ప్రతినిధి: సత్యవేడు



గంజాయి వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించి గంజాయి రహిత సమాజం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ ఫోర్స్,యాంటీ గంజాయి టీమ్స్ వంటి ప్రత్యేక విభాగాలను రంగంలో దించినట్టు తిరుపతి జిల్లా పుత్తూరు డిఎస్పి రవికుమార్ చెప్పారు. శనివారం సత్యవేడు విఎంకె కళ్యాణమండపంలో సీఐ మురళి నాయుడు అధ్యక్షతన గంజాయి నిర్మూలనపై పలువురు యువకులకు అవగాహన,కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి రవికుమార్ మాట్లాడుతూ గంజాయి సేవించడం వల్ల యువకులలో నేర ప్రవృత్తి అధికమవుతున్నట్టు చెప్పారు. దీన్ని సమూలంగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో గంజాయి వాడకం,రవాణా, విక్రయాలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీస్ శాఖ చేపట్టిన నిఘా,అవగాహన కార్యక్రమం అన్నారు.ప్రత్యేక డ్రగ్ డిటెక్షన్ కిట్ల ద్వారా ఎవరైనా సరే గంజాయి సేవించారా లేదా అన్నది ఒక్క నిమిషంలో నిర్ధారించవచ్చును అన్నారు.ఇది గంజాయి సేవించిన 50 రోజులలోపు పరీక్ష ద్వారా తేలుతుందన్నారు. తొలత గంజాయికి బానిసలైన వారిని గుర్తించి కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించడంతోపాటు కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.తొలిసారి గంజాయి వాడినట్టు తేలిన ఎటువంటి కేసులు నమోదు చేయమన్నారు.అయితే మళ్లీ రెండోసారి పరీక్షల్లో గంజాయి వాడినట్టు తెలిస్తే కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందన్నారు. ఆరోగ్యకర సమాజం కోసం యువత పాత్ర ముఖ్యమన్నారు. అందువల్ల గంజాయికి బానిసలై వారి జీవితంతో పాటు కుటుంబ పరిస్థితులు కూడా చిద్రం చేసుకోవద్దని ఆయన కోరారు.యువతను గంజాయి బానిస నుంచి దూరం చేయాలన్న ఉద్దేశంతోనే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అయితే సత్యవేడు ప్రాంతంలో గంజాయి వినియోగం అధికంగా ఉన్నట్టు సమాచారం ఉన్నందువల్ల బస్సు యాత్ర ద్వారా ప్రత్యేక కిట్లతో యువకులను పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.సీఐ మురళి నాయుడు మాట్లాడుతూ కిట్లు పరీక్షలు ద్వారా కేవలం గంజాయి సేవించిన వారిని గుర్తించడమే కాక,వారికి గంజాయి ఎక్కడినుంచి సరఫరా అవుతున్నది,ఎవరు అందిస్తున్నారు అన్నది ఆరా తీయడం ద్వారా గంజాయి వినియోగం సమూలంగా నిర్మూలించే అవకాశాలు ఉందన్నారు. గంజాయి సేవించడం వల్ల మానసిక,శారీరక ఆరోగ్యంపై తీవ్రమైన దుష్ప్రభావాలు పడతాయన్నారు.ముఖ్యంగా జ్ఞాపకశక్తి మందగించడం,ఊపిరితిత్తుల సమస్యలు, నిరాశ,వ్యసనపరుడయ్యే ప్రమాదం ఉందన్నారు. తదనంతరం సత్యవేడులో 20 మందికి కిట్లు ద్వారా పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి పాజిటివ్గా తేలగా,నాగలాపురం నుంచి 17 మందిని పరీక్షలు నిర్వహించగా ఇద్దరికీ పాజిటివ్, వరదయ్యపాలెం నుంచి 15 మందికి పరీక్షలు నిర్వహించగా నాలుగు పాజిటివ్ కేసులు నమోదు అయినట్టు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై సాయినాథ్ చౌదరి పేర్కొన్నారు. యువకుల మూత్రాన్ని శాంపిల్ తీసుకొని కిట్లు ద్వారా పరీక్షలు నిర్వహించారు.అనంతరం డీఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో యువకులకు గంజాయి వాడకం వల్ల ఏర్పడే శారీరక రుగ్మత వంటి పలు అంశాలపై కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్సైలు సాయినాథ్ చౌదరి, లావణ్య,మల్లికార్జున,సునీల్,పోలీస్ సిబ్బంది, పలువురు యువకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి: నాయుడుపేట

సూళ్లూరుపేట నియోజకవర్గంలో స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటున్నట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు ఈ నేపథ్యంలో శనివారం పట్టణంలోని పందులగుంట ప్రాంతంలో ఆరు బోర్ వెల్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ ప్రజలకు తగినంత తాగునీరు అందించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి దశలవారీగా శాశ్వత పరిష్కార చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఆర్డీఓ దేవేంద్ర రెడ్డి,మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య,ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్,టీడీపీ నేత తిరుమూరు సుధాకర్ రెడ్డి,మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాదారణ తనికిలో బాగంగా కల్లూరు మరియు రొంపిచర్ల పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన

## చిత్తూరు సబ్ డివిజన్ డీఎస్పీ జె.వెంకటనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి: రొంపిచర్ల



పోలీస్ స్టేషన్ల పరిసరాలను, రికార్డులను, పెండింగ్ కేసులను పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాద్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలి అనే దానిపై సూచించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణను బలోపేతం చేసి, అనుమా



నాస్పద వ్యక్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. అలాగే ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించి, పోలీసులపై విశ్వాసం పెంచే విధంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు సైబర్ క్రైమ్‌ల గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని డి.ఎస్పీ సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా, సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి, పిర్యాదుదారుల సమస్యలను ఓర్పుతో వినాలి అని సిబ్బందికి సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, స్టేషన్ రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లూర్ ఎస్.ఐ. వెంకటేశ్వరులు, రొంపిచర్ల ఎస్.ఐ. మధుసూదన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# "లాపరోస్కోపీ సర్జరీ వర్క్‌షాప్" మొదటి రోజు విజయవంతం



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

:ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, తిరుపతి నందు ఈరోజు "అడ్వాన్స్‌డ్ లాపరోస్కోపీ ఇన్ అబ్స్టెట్రిక్స్ & గైనకాలజీ" అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌కు తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులులి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పేద తల్లులకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలనే ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా, మన జి ఎం హెచ్ లో లాపరోస్కోపీ సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తాం. 'గాయం చిన్నది – ఉపశమనం పెద్దది' అనే కీ–హోల్ సర్జరీతో తల్లులు త్వరగా కోలుకుని, తక్కువ సమయంలో వారు సురక్షితంగా, ఆరోగ్యం గా ఇంటికి వెళ్ళవచ్చని మరియు ఈ వర్క్ షాప్ ద్వారా వైద్యుల నైపుణ్యాభి వృద్ధికి దోహధపడటమే కాకుండా రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందించుటలో కీలక పాత్ర పోషిస్తుందని, ఈ అవకాశం తిరుపతి పట్టణం లో తిరుపతి జిల్లాలోని ప్రజలుకు అందుబాటులో వున్నందుకు, ఈ సేవలు అందించుటకు మూలమైన వ్యక్తి ప్రభుత్వ ప్రసూతి వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ కి అభినందనలు తెలిపారు. ఎస్.వి. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.రవి ప్రభు మాట్లాడుతూ "ప్రభుత్వ ఆసుపత్రుల్లో లాపరోస్కోపీ శిక్షణ ఇవ్వడం ద్వారా పీజీ విద్యార్థులు నైపుణ్యం పొంది, రేపటి రోజున గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ సేవలు అందించగలరు. ఎవరీ ఆస్పిరింగ్ గైనకాలజస్ట్ లెర్న్ ఎండో స్కోపి... ఈగల్ ఫౌండేషన్ ద్వారా ఈ శిక్షణ కార్యక్రమం మన గవర్నమెంట్ మేటర్నిటీ హాస్పిటల్, తిరుపతి లో నిర్వహించడం గర్వించదగ్గ విషయం అని, ఈ శిక్షణ ద్వారా చాలా మంది వైద్యులు శిక్షణ పొంది ఎక్కువ మందికి సేవలు అందించవచ్చని, తద్వారా మాతా శిశు మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది" అని అన్నారు. జి హెచ్ఎం.మెడికల్ సూపరింటెండెంట్ డా.ప్రమీలదేవి స్వాగతోపన్యాసం చేస్తూ "గతంలో ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, ఓవేరియన్ సిస్ట్ వంటి వాటికి పొట్ట కోసి ఆపరేషన్ చేయాల్సి వచ్చేది. ఇప్పుడు లాపరోస్కోపీ ద్వారా కేవలం 2-3 రోజుల్లో రోగులను డిశ్చార్జ్ చేయగలుగుతున్నాం. ఈ వర్క్‌షాప్ వల్ల మా డాక్టర్లకు మరింత మెళకువలు వస్థాయని,ఆధునిక వైద్య విధానాలను లాపరోస్కోపి శస్త్ర చికిత్స విధానాలు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత విస్తృతశీగా సేవలు అందుబాటులోకి తీసుకొని రావడమే ఈ వర్క్ షాప్ ఉద్దేశ్యం అని వివరించారు. డా. పద్మ , అనస్తేషియా ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి మాట్లాడుతూ.. ఈ వర్క్ షాప్ నిర్వహించడంలో రెగ్యులర్ సర్జరీలు నిర్వహించడం లో వారి డిపార్ట్మెంట్ సహకారం ఎప్పుడు ఉంటుందని సభా ముఖంగా తెలిపారు. .డా. పార్ధసారథిరెడ్డి ,ప్రెసిడెంట్ అఫ్ తిరుపతి అబ్స్ట్రిక్స్ అండ్ గైనకాలజిస్ట్ మాట్లాడుతూ, ఈ రోజు ఈ వర్క్ షాప్ నిర్వహించడం, వైద్య విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం, రోగి భద్రతా ప్రమాణాలు పెశీపొశీదించ వచ్చని తెలిపారు. లిడా సునీతలి ప్రొఫెసర్ అఫ్ గైనకాలజస్ట్, నెల్లూరు మెడికల్ కాలేజీ, నెల్లూరు మరియు ఏపీఎంసీ లాపరోస్కోపి అబ్సర్వర్ గా వారు మాట్లాడుతూ, ఈరోజు ఈ వర్క్ షాప్ తిరుపతి మేటర్నిటీ హాస్పిటల్ లో మెడికల్ సూపరింటెండెంట్ వారి అధ్యక్షత న నిర్వహించడం,ఆధునిక వైద్యం ప్రజలకు అందించుటలో సూపరింటెండెంట్ వారి పట్టుదల, కృషి మరియు వైద్య విద్యార్థులు కు నాణ్యమైన వైద్యసేవలుపై వైద్య విద్య ద్వారా శిక్షణ కల్పించడం ఎంతో అవసరం అని తెలిపారు. ప్రముఖ లాపరోస్కోపీ సర్జన్ డా. జహుల్ పటేల్ లిబి లైవ్ సర్జరీ డిమాంస్ట్రేషన్ చేసి, " టీ ఎల్ హెచ్ ఎక్టోపిక్ ప్రెగ్నన్సీ , ఎండోమెటీరియసిస్ వంటి సంక్లిష్టమైన ఆపరేషన్లు లాపరోస్కోపీ ద్వారా ఎలా సురక్షితంగా చేయవచ్చో" సవివరంగా వివరించారు. దాదాపు 60 మంది గైనకాలజిస్టులు, పీజీ విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని శిక్షణ పొందారు. శస్త్ర చికిత్స అనంతరం నిర్వహణ పై నిపుణులు అవగాహన కల్పించారు.

# ఆధునిక సదుపాయాలతో నవీకరించిన చిత్తూరు పోలీసు జిమ్‌ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి





ప్రజా భూమి ప్రతినిధి: చిత్తూరు

పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వం, ఆరోగ్య పరిరక్షణ మరియు విధుల నిర్వహణలో మరింత సమర్థత సాధించేందుకు చిత్తూరు జిల్లా సాయుధ దళం కార్యాలయములో ఆధునిక సదుపాయాలతో నవీకరించిన పోలీసు జిమ్‌ను ఎస్పీ తుషార్ డూడి, ప్రారంభించారు.ఈ సందర్భంగా జిమ్‌లో ఏర్పాటు చేసిన నూతన వ్యాయామ పరికరాలను పరిశీలించిన ఎస్పీ , పోలీసు సిబ్బంది తమ ఆరోగ్యం మరియు ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విధి నిర్వహణలో పోలీసులకు శారీరక సామర్థ్యం, మానసిక స్థైర్యం ఎంతో అవసరమని, అందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం అత్యంత ముఖ్యమని ఆయన తెలిపారు.జిల్లా పోలీసు శాఖ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా జిమ్‌ను పూర్తిస్థాయిలో నవీకరించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఆధునిక వ్యాయామ పరికరాలు, కార్డియో మరియు స్ట్రెంత్ ట్రైనింగ్‌కు అవసరమైన సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ద్వారా పోలీసు సిబ్బందికి మెరుగైన ఫిట్‌నెస్ అవకాశాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.నిత్యం ప్రజలకు సేవలందించే పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించగలరని ఎస్పీ అన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా అవసరమని, అందుకోసం జిల్లా పోలీసు శాఖ పలు సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. ఇటీవల చేపట్టిన ధ్యాన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు కూడా పోలీసు సిబ్బంది సంక్షేమంలో భాగమేనని వివరించారు.జిల్లాలోని అన్ని విభాగాల పోలీసు సిబ్బంది ఈ జిమ్ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ఫిట్‌నెస్ అనేది కేవలం విధి నిర్వహణకే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు.అనంతరం ఎస్పీ అధికారులతో కలిసి పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాన్–కేడర్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, ఏ ఎస్ పి డా. తరుణ్ పహ్వా, ఎస్పీ , ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ ఎం.దేవదాస్, ఎస్.బి. ఇన్స్పెక్టర్ మురళీమోహన్, ఆర్.ఐ.లు చంద్రశేఖర్, సుధాకర్, వీరేశ్, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "బడి పిలుస్తోంది" కార్యక్రమానికి ఘన శ్రీకారం

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి - ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి, సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో శనివారం నిర్వహించిన "బడి పిలుస్తోంది" కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ బృందం, స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం పదో తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. వారి విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ జెండా ఊపి "బడి పిలుస్తోంది" అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి సత్యవేడు పట్టణంలోని గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, ఎంపీడీవో, తహసీల్దార్, వివిధ శాఖల మండల అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది, ఎన్డీయే కూటమి టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సరైన అనుమతులు లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలి -డిమాండ్ చేసిన విద్యార్థి సంఘ నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

స్థానిక ఒకటవ పట్టణ పరిధిలో ఉన్న ఓ ప్రైవేటు జూనియర్ కళాశాల సరైన అనుమతులు లేని బిల్డింగ్‌లో కళాశాల నిర్వహిస్తుంది. దీనికి సంబంధించి గూడూరు ఆర్డీవో ఆఫీస్ ఏవో మేడం శిరీష గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 13వ తేదీ గ్రీవెన్స్ నందు మున్సిపల్ అధికారులు ఆ బిల్డింగ్ కు కళాశాల నడుపుటకు ఎటువంటి అనుమతి లేదు అన్నారు. నెల తిరగకముందే రూల్స్ అన్నీ మారిపోయి పర్మిషన్ వచ్చిందని చెప్తున్నారు. అదేవిధంగా టు టౌన్ లో ఉన్న ఒక ప్రైవేటు జూనియర్ కళాశాలను కొని షిఫ్టింగ్ లేకుండా ఈ కళాశాల నడుపుతున్నారు. కోర్టు పరిధిలో ఉన్న ఈ కళాశాల అంశానికి రెన్యువల్ ఎలా వచ్చిందో అధికారులు తెలియచేయాలని డిమాండ్ చేశారు. ఆ కళాశాలకు సంబంధించిన పి ఆర్ ఓ లు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేస్తున్నారని విద్యార్థుల సంఘ నాయకుల దృష్టికి వచ్చిందన్నారు. తల్లిదండ్రులు ఆ మాయ మాటలు నమ్మకుండా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఆ కళాశాలను ప్రోత్సహించవద్దని కోరారు. సంబంధిత అధికారులు కూడా ఈ విషయంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వెంకటేష్ నాయకులు చందు గిరి వేణు పాల్గొన్నారు.

# చెన్నూరు పీహెచ్సీలో పొగాకు వ్యతిరేక దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు మండలం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ పొగాకు వ్యతిరేక దినాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ర్యాలీ నిర్వహించి పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించినారు పురవీధుల్లో పొగాకు వలన మనిషికి కలిగే నష్టాలను వివరిస్తూ



డాక్టర్ లీలా కృష్ణ వివరించినారు అనంతరం ఎంపీహెచ్ఎస్ ఉమా పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించినారు. హెచ్ వి అరుణ నినాదాలుతో ఓవర్ ఎత్తిచ్చినారు ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సంపూర్ణమ్మ మగ ఆరోగ్య పరిరక్షకులు ఎన్ మస్తానయ్య పాల్గొన్నారు నినాదాలు పొగాకు వ్యతిరేకంగా చేసినారు ఈ ర్యాలీకి డాక్టర్ లీలా కృష్ణ నాయకత్వం వహించినారు.

## దిగు పుత్తూరు దళితులకు ఇంటి స్థలాలకు భూములు ఇవ్వండి : సిపిఎం డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి: కె వి బి పురం

కె వి బి పురం మండలం దిగువ పుత్తూరు దళితులకు సర్వేనెంబర్ 61/2 పి లోని ప్రభుత్వ భూమి సుమారు 19 ఎకరాలు ఉండగా అందులో 12 ఎకరాలను గ్రామస్తులు వారి అవసరాల కోసం పోగా మిగిలిన 7 ఎకరాలు భూమిని దళితులకు ఇంటి స్థలాలకు దళితుల అవసరాలకు కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా వర్గ సభ్యులు దాసరి జనార్దన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు .దిగువ పుత్తూరు లోని ప్రభుత్వ భూమిని సిపిఎం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు స్థానిక దళితులతో కలిసి శనివారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా దాసరి జనార్ధన్ మాట్లాడుతూ ఒక గ్రామంలోని ప్రభుత్వ భూమి కేవలం అగ్రకులాల వారికే సొంతమేనా? దళితులకు గిరిజనులకు హక్కు లేదా అని ప్రశ్నించారు. సర్వే నంబర్ 61/2జూ లో ఉన్న ప్రభుత్వ భూమిని ఇప్పటికే 12 ఎకరాలకు పైగా గ్రామస్తులు ఇంటి స్థలాలకు పాఠశాలకు గిరిజనుల ఇండ్ల స్థలాలకు ఇతర అవసరాలకు కేటాయించుకుని ఉన్నారని గుర్తు చేశారు. మిగిలిన 7 ఎకరాల భూమినైనా దళితులకు వారి భవిష్యత్తు అవసరాలకు ఇంటి స్థలాలకు సామాజిక అవసరాల కొరకు సదరు భూమిని దళితులు స్వాధీనపరచుకుంటే అది తప్పు అయినట్లు గ్రామంలోని అగ్ర కులస్తులు పోలీసులను పిలిపించి దళితులపై దౌర్జన్యంగా ఈ భూమిలోకి ఎవరూ ప్రవేశించరాదని, రెవెన్యూ అధికారుల చేత సెక్షన్ 166 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం( గతంలో 145 సెక్షన్) విధించి ఎవరిని భూమి లోకి ఫోనువ్వ కుండా ఆంక్షలు విధించడం దారుణమన్నారు. అలాంటి చట్టమే నేడు అగ్రకులాలకు సాయపడే విధంగా దళితులకు నష్టపరిచే విధంగా సెక్షన్ 166 పెట్టడం దళితులను అణచివేయాలని చూడడం దారుణం అన్నారు. తక్షణమే రెవెన్యూ అధికారులు వారు విధించిన నిషేధపు చట్టం 166 ను తొలగించి మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని దళితులకు స్వాధీనపరిచి ఇంటి పట్టాలకు మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రవి గోపి గ్రామంలోని ప్రజలందరూ పాల్గొన్నారు.

## జూన్ 2న శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాభూమి ప్రతినిధి: కార్వేటినగరం

కార్వేటినగరంలోని శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు నిర్వహించే కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జూన్ 2వ తేదీ ఉదయం 7.30 గంటల నుండి 11 గంటల వరకు వైభవంగా జరుగనుంది. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు జూన్ 6 నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను పవిత్ర జలాలతో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డకర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ వంటి సుగంధ ద్రవ్యాలతో తయారు చేసిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. ఈ మహోన్నత కార్యక్రమం అనంతరం ఉదయం 11.30 గంటల నుండి భక్తులను స్వామివారి సర్వ దర్శనానికి అనుమతించనున్నారు.

## జనసేన కిచైన్లు విడుదల చేసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు..!




ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి :

తిరుపతి ఎన్ జి ఓ కాలని నందు శనివారం శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు నివాసం నందు జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ అధ్వర్యంలో 2000 వేల జనసేన కీచైన్లను తిరుపతి



శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు విడుదల చేసి జనసేన నాయకులకు మరియు కూటమి నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తిరుపతి శాసనసభ్యులు అరణి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో నీతివంతమైన పాలనను అందిస్తున్న జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గుర్తుగా ప్రతిఒక్కరి గుండెల్లో సుస్థిరస్థానం ఏర్పడేందుకు ఉచితంగా 2 వేల కీచైన్లను ఆర్కాట్ కృష్ణప్రసాద్ అందజేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇదే బాటలో ప్రతిఒక కార్యకర్త పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని ప్రజలలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.తరువాత కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజారెడ్డి, ఆముదాల వెంకటేష్, రాజేష్ ఆచారి,అల్వార్ మురళి, సుబ్బారావు, ప్రభాకర్,నవీన్, యశోద తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కార్యదర్శులుగా చిరంజీవి, బాబు

**–హార్ధికశుభాకాంక్షలు తెలిపిన ఏపీటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు**




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిరంతరం పోరాటం చేసే ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్ చిరంజీవి, రాష్ట్ర కార్యదర్శిగా ఎస్ కే బాబులను విజయవాడలో జరిగిన నూతన కౌన్సిల్ సమావేశంఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 రాష్ట్ర నూతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా రాబోయే రెండు సంవత్సరాలకు చిల్లకూరు మండలం పాలిచర్ల వారి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సంచి.చిరంజీవి అదేవిధంగా గూడూరు మండలంలోని నెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హిందీ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న . ఎస్. కె.బాబు లను రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .వీరిరువురు గూడూరు ప్రాంత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ఎప్పుడు ముందుంటారని వీరు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదగడం గూడూరు ప్రాంత ఉపాధ్యాయులకు వారి సమస్యలు తీర్చుకోవడానికి ఒక శుభ పరిణామంగా ఉంటుందని గూడూరు మండల ఏపిటీఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రెండు సంవత్సరాలు ఉపాధ్యాయ వర్గాల సమస్యలైన సర్వీసు, ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరిస్తూ ఉపాధ్యాయ సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేయాలని, విద్యార్థుల సంక్షేమం కోసం అలుపెరుగనిపోరాటం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎస్.చిరంజీవి,రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఎస్ కే .బాబు లకు ఏపిటిఎఫ్ గూడూరు మండల అధ్యక్షుడు ఏ. భాస్కర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ఎమ్. లక్ష్మీనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.జైపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బి శివకుమార్ లు, గూడూరు టౌన్ నాయకులు శివరాం ప్రసాద్ ,షఫీ , మోహన్ , కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

## వాకాడులో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డితో వైసీపీ నాయకుల భేటీ



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈరోజు వాకాడులోని ఆయన స్వగృహంలో జరిగిన ఈ సమావేశంలో వాకాడు,కోట,చిట్టమూరు మండలాలకు చెందిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలు,నియోజకవర్గ పరిస్థితులు,స్థానిక ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు.పార్టీ బలోపేతం,గ్రామ స్థాయిలో కార్యకలాపాలు మరింత చురుకుగా నిర్వహించడంపై నాయకులు అభిప్రాయాలు పంచుకున్నారు.అలాగే ప్రజలకు చేరువగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి సూచించారు.అనంతరం ఈ సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.

## సీఐటీయూ జెండా ఆవిష్కరణ




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు

సి.ఐ.టి.యు 56 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రోజు గూడూరు శివాలయం ఆటో స్టాండ్ దగ్గర సి.ఐ.టి.యు జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా నాయకులు బి.వి.రమణయ్య,సి.ఐ.టి.యు ఆటో సంఘ నాయకులు ఎస్కే.మున్నా,సలీం, పవన్,తాజు, శివ,శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## పాత వీరాపురం ద్రౌపతి దేవి అమ్మవారి తిరునాళ్లకు విచ్చేసిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం పాతవీరపురం గ్రామంలో ద్రౌపదీ దేవి తిరునాళ్ళలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు. బత్తల



గిరి నాయుడు. తదితరులు ఘనంగా స్వాగతం పలికిన పాతవీరపురం గ్రామస్తులు ,గ్రామ అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పిన ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న పశుసంవర్ధక శాఖ

### బ్రెయిన్ క్లాట్‌తో బాధపడుతున్న సహోద్యోగికి రూ. 1 లక్ష ఆర్థిక సాయం

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆపదలో ఉన్న తోటి ఉద్యోగిని ఆదుకునేందుకు కృష్ణా జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది పెద్ద మనసు చాటుకున్నారు. ఒకే కుటుంబంలా కదిలి రూ. లక్ష విరాళం సేకరించి, బాధిత కుటుంబానికి కొండంత అండగా నిలిచారు.ఉద్యోగుల ఉదారత..కృష్ణా జిల్లా పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న ఒక ఉద్యోగి ఇటీవల తీవ్రమైన బ్రెయిన్ క్లాట్ (మెదడులో రక్తం గడ్డకట్టడం) సమస్యతో అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులు భారంగా మారిన తరుణంలో.. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. తమ వంతుగా విరాళాలు సేకరించి రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు.సంచాలకుల చేతుల మీదుగా చెక్కు పంపిణీఈ ఆర్థిక సహాయాన్ని ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ సంచాలకులు (డైరెక్టర్) డా. టి. దామోదర్ నాయుడు, ఏపీడీఎల్ఏ (APDLA) సీఈఓ డా. ఎం. శ్రీనివాస రావు ల చేతుల మీదుగా బాధిత ఉద్యోగి కుటుంబ సభ్యులకు చెక్కు రూపంలో అందజేశారు.ఐక్యతకు నిదర్శనం..ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సహోద్యోగులకు అండగా నిలవడం పశుసంవర్ధక శాఖ కుటుంబం యొక్క ఐక్యతకు, మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. సదరు ఉద్యోగి త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొని బాధిత కుటుంబానికి తమ పూర్తి మద్దతును, ధైర్యాన్ని ప్రకటించారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది చేసిన ఈ ఉదార కార్యాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## శిరివెళ్లపాలెంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన బండి రామకృష్ణ

### జనసైనికుల సహకారంతో ప్రజల దాహార్తిని తీరుస్తున్నాం డీసీఎంఎస్ చైర్మన్

మచిలీపట్నం/ రూరల్
ప్రజాభూమి ప్రతినిధి



ఎండ తీవ్రతతో అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మచిలీపట్నం నియోజకవర్గంలోని శిరివెళ్లపాలెం గ్రామం లో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్‌చార్జ్, డిసిఎంఎస్ (DCMS) చైర్మన్ బండి రామకృష్ణ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన స్వయంగా ప్రజలకు, బాటసారులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.కూడళ్లలో చలివేంద్రాలు.. జనసైనికుల అండఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ.. భానుడి భగభగలకు ప్రజలు ఇబ్బంది పడకుండా నియోజకవర్గంలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పా టు చేస్తున్నామని తెలిపారు.జనసైనికుల చురుకైన సహకారంతో కేవలం మంచినీరు మాత్రమే కాకుండా, ప్రజలకు ఉపశమనం కలిగించేలా చల్లని మజ్జిగ, శీతల పానీయాలను కూడా అంది స్తున్నాం. ప్రజల దాహార్తిని తీర్చడమే ధ్యేయంగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి.– బండి రామకృష్ణ డీసీఎంఎస్ చైర్మన్కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులుఈ సేవా కార్యక్రమంలో జనసేన పార్టీకి చెందిన పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వెంకటేశ్వరరావు (జనసేన పార్టీ శిరివెళ్లపాలెం ఇంచార్జ్) గడ్డం రాజు (జనసేన పార్టీ నగర అధ్యక్షుడు)కూనపురెడ్డి ప్రసాద్ (యూత్ అధ్యక్షుడు)జొన్నల సూర్య ( క్లస్టర్ ఇంచార్జ్ )ముఖ్య నాయకులు సాంబయ్య, రాజేష్, రమేష్, పవన్, కృష్ణ, తేజ తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా జనసైనికులు ఆకాంక్షించారు.

## అగ్నిప్రమాద బాధితులకు మైత్రి ఫౌండేషన్ అండ

### రూ. 5 వేల నగదు నిత్యవసరాలు అందజేత..

### ఫౌండేషన్ సేవలను కొనియాడిన డివిజన్ ఇంచార్జ్ నాగరాజు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కష్టాల్లో ఉన్నవారికి మేమున్నామంటూ మైత్రి ఫౌండేషన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. మచిలీపట్నం చిలకలపూడి 7వ డివిజన్‌లో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో ఒక నిరుపేద కుటుంబం సర్వస్వాన్ని కోల్పోయి రోడ్డున పడిన సంగతి తెలిసిందే. ఆ కుటుంబం పడుతున్న నరక యాతనను వివరిస్తూ నిన్న సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అయింది.ఆ వీడియో చూసి వెంటనే చలించిపోయిన మైత్రి ఫౌండేషన్ సభ్యులు, క్షణాల వ్యవధిలో స్పందించారు. బాధితుల దీనస్థితిపై స్థానిక డివిజన్ ఇంచార్జ్ తిరుమలశెట్టి నాగరాజును ఫోన్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. శనివారం ఉదయమే ప్రమాద స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా సమీక్షించిన ఫౌండేషన్ టీమ్, కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే (సాయంత్రానికల్లా) ఆ కుటుంబానికి అవసరమైన భారీ సాయాన్ని సమకూర్చింది.అందించిన సాయంలో..రూ. 5,000/- తక్షణ నగదు సహాయంనెలకు సరిపడా నిత్యవసర సరుకులువంట సామాగ్రి, దుప్పట్లు మరియు నూతన వస్త్రాలుఫౌండేషన్ సేవలు అమోఘం: తిరుమలశెట్టి నాగరాజుఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ తిరుమలశెట్టి నాగరాజు మాట్లాడుతూ.. వీడియో చూసిన వెంటనే స్పందించి, ఉదయం పరిశీలనకు వచ్చి, సాయంత్రానికల్లా ఇంత పెద్ద ఎత్తున సహాయాన్ని అందించిన మైత్రి ఫౌండేషన్ టీం వేగం, వారి సేవా గుణం నిజంగా అభినందనీయం. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నిరుపేద కుటుంబానికి కొండంత అండగా నిలిచిన ఫౌండేషన్ సభ్యులందరికీ నా ప్రత్యేక ధన్యవాదాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మచిలీపట్నం అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

### మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం

### కలెక్టర్, జాయింట్ కలెక్టర్లతో నియోజకవర్గ ప్రగతిపై ఉన్నత స్థాయి సమీక్ష

ప్రజాభూమి బ్యూరో
కృష్ణాజిల్లా



మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన వేగవం తం చేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రికొల్లు రవీంద్ర అ ధికారుల ను ఆదేశించారు. శనివారం సాయం త్రం మచిలీపట్నం నగరంలోని రహదారులు, భవ నాల (R&B) అతిథి గృహంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలా జీ, సంయుక్త కలెక్టర్ (జెసి) ఎం. నవీన్‌లతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సుదీర్ఘంగా సమీక్షించారు.సమీక్షా సమావేశంలోని ముఖ్య ముఖ్యాంశాలుభూ సమస్యల పరిష్కారమే లక్ష్యంమంగినపూడి తీర ప్రాం తంలో పర్యాటక రంగ అభివృద్ధికి రిసార్టుల ఏర్పాటు, 84 ఎకరాల్లో పీతల పెంపకం (రొయ్యలు/పీతల చెరువులు), అలాగే శాసి నిధులతో చేపట్టనున్న తాళ్లపాలెం వంతెన నిర్మాణానికి సంబంధించిన భూ కేటాయింపులపై మంత్రి ప్రత్యేకంగా చర్చించారు. రెవెన్యూ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌కు సూచించారు.రూ. 13 కోట్ల అంతర్గత డ్రైనేజీ పనులు మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో రూ. 13 కోట్ల వ్యయంతో చేపట్టిన అంతర్గత మురుగునీటి వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలన్నారు.తాగునీటి ఇబ్బందులు రాకూడదు గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పైప్‌లైన్ లీకేజీలు ఎక్కడైనా ఉంటే వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.ఆర్థిక సంఘం నిధుల వినియోగం మున్సిపల్ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధుల కేటాయింపులు, వాటి వినియోగంపై మున్సిపల్ అధికారులతో మంత్రి సమీక్ష జరిపారు.కేంద్ర పథకాలపై ప్రత్యేక సమావేశం: కేంద్ర ప్రభుత్వ నిధులు సాసి', 'భవ్య పథకాల కింద లబ్ధిదారులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా త్వరలోనే ఒక ప్రత్యేక అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి స్పష్టం చేశారు.ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో మచిలీపట్నం ఆర్డీఓ సాంబశివరావు, సర్వే భూ రికార్డుల ఏడీ లక్ష్మణ్ బాబు, మచిలీపట్నం తహసిల్దారు నాగభూషణం, నగరపాలక సంస్థ సహాయ మున్సిపల్ కమిషనర్ గోపాల్ రావుతో పాటు పలువురు రెవెన్యూ మరియు సర్వే అధికారులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామికవేత్తలకు మార్కెటింగ్ భరోసా కల్పించాలి..



### రతన్ టాటా హబ్ (ఆర్‌టిహెచ్) ద్వారా శిక్షణ అందిస్తాం..

### ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలి..

### ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త లక్ష్యంలో భాగస్వాములుకండి..

### జిఎస్‌టి, ఎఫ్ఎస్‌టి రిజిస్ట్రేషన్ తప్పక పాటించాలి..: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

పొదుపు సంఘాల మహిళలకు పారిశ్రామిక రంగంపై అవగాహన కల్పించి తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఏర్పాటు చేసిన రతన్ టాటా హబ్ (ఆర్‌టిహెచ్) పట్టణ స్వయం సహాయక సంఘం ( మెప్మా) మహిళలు సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా స్వయం ఉపాధి రంగంలో మరింత ముందుకు సాగేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మెప్మా పొదుపు సంఘాల మహిళలు ఆర్థిక ప్రయోజనం చేకూర్చేందుకు శనివారం కలెక్టరేట్‌లోని ఎవిఎస్ రెడ్డి సమావేశ మందిరంలో మెప్మా అధికారులు టౌన్ లెవల్ ఫెడరేషన్ ఏరియా లెవల్ ఫెడరేషన్ సభ్యులతో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయవాడ, జగ్గ య్యపేట, నందిగామ, తిరువూరులలో 14 పట్టణ స్థాయి సమాఖ్యలు పనిచేస్తున్నాయన్నారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తల నైపుణ్యాభివృద్ధి కోసం రతన్ టాటా హబ్ (ఆర్‌టిహెచ్) ద్వారా ప్రత్యేక శిక్షణ కార్యక్ర మాలు నిర్వహిస్తామని, ఉత్పత్తుల తయారీ, నాణ్యత ప్రమాణాలు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ తదితర అంశాలపై మహిళలకు అవగాహన కల్పించి వారిని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలనదే లక్ష్యమన్నారు. ప్రభుత్వం పొదుపు సంఘాలలోని మహిళలకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున గ్రూపు మొత్తానికి 20 లక్షల రూపాయలను ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. మంజూరైన ఋణాలను సభ్యులు వ్యతిగత మరియు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఇది ఎంత మాత్రము సమంజసం కాదన్నారు. తీసుకున్న ఋణ సదుపాయాలు, సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి యూనిట్లను విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఇందుకు రతన్ టాటా హబ్ ద్వారా శిక్షణ అందించి "ఒక కుటుంబం - ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యంలో మహిళలను భాగస్వాములుగా చేయాలని మెప్మా సమాఖ్య సభ్యులకు సూచించారు. ఎన్‌టీఆర్ జిల్లాలో ఏడాదికి వెయ్యి కోట్లకుపైగా జీవనోపాధి ఋణాలు మహిళలకు అందుతున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకుంటూ స్వయం సమృద్ధితో సగర్వంగా నిలబడేలా చేయడంలో మహిళలకు చేయూతనివ్వాలని కోరారు. వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే ప్రతి యూనిట్ తప్పనిసరిగా జీఎస్‌టీ, ఎఫ్ఎస్‌టి తదితర సంబంధిత రిజిస్ట్రేషన్లు పొందాలని, చట్టబద్ధమైన విధానాలను పాటించడం ద్వారా వ్యాపార విస్తరణకు అవి మరింత దోహదపడతాయని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.

## సత్వర అనుమతులతోనే పారిశ్రామికాభివృద్ధి సాధ్యం

- పారిశ్రామిక సమగ్రాభివృద్ధిలో జిల్లాను ఆదర్శంగా నిలుపుదాం
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త దిశగా వడివడిగా అడుగులేద్దాం
- తాజాగా 26 క్లెయిమ్‌లకు రూ. 3.48 కోట్ల ప్రోత్సాహకాలకు ఆమోదం
- డీఐఈపీసీ సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు సత్వర అనుమతులు జారీచేస్తూ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ స్ఫూర్తితో అడుగులేద్దామని.. పారిశ్రామిక అభివృద్ధిలో జిల్లాను ఆదర్శవంతంగా నిలబెడదామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాల యంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్ష తన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. పారిశ్రామిక అనుమతులు, పరిశ్రమలకు ప్రో త్సా హకాలు తదితరాలతో పాటు వివిధ పారిశ్రామిక చేయూత పథకాల అమలుపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగ అభివృద్ధికి విశేష కృషిచేస్తోందని.. ఆ వేగాన్ని సమన్వయ శాఖల అధికారులు అందిపుచ్చుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్ని కోణాల్లో పెట్టుబడిదారులకు అవసరమైన సహాయసహకారాలను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. స్వర్ణాంధ్ర సాకారానికి పారిశ్రామిక అభివృద్ధి కీలకమని.. జిల్లాలోని అన్ని శాసనసభ నియోజకవర్గాలలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులకు /ఎంఎస్ఎంఈ పార్కులకు శంకుస్థాపన చేయటం జరిగిందని, వాటన్నింటిని త్వరితగతిన పూర్తి చేసి పారిశ్రామికవేత్తలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని తెలియచేసారు. వివిధ అనుమతులకు సంబంధించి సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వస్తున్న దరఖాస్తులను నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద 26 క్లెయిమ్‌లకు రూ. 3.48 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు తాజాగా కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అత్యంత అనుకూలమైన వాతావరణం రాష్ట్రంలోనూ జిల్లాలోనూ ఉందన్నారు. ముఖ్యమంత్రి గారి ఆశయమైన "ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త "కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీలో చర్చించి.. దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించేందుకు, యూనిట్ల ప్రారంభానికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. ప్రైవేట్ రంగంలో పారిశ్రామికవాడల అభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక ప్రత్యేకమైన విధానాన్ని ప్రభుత్వం తీసుకుని వచ్చిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆసక్తిగల పారిశ్రా మికవేత్తలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, ఏ పీ ఐ ఐ సి జోనల్ మేనేజర్ బాబ్జీ, వాసిరెడ్డి మురళీకృష్ణ (ఫ్యాప్సియా), కనకదుర్గ (అలెప్), ఎం.సుదర్శన్ (డీఐఏ), ఎల్‌డీఎం వెంకటసుబ్బయ్య, డ్రగ్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరామ్మూర్తి,డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, పీసీబీ తదితరులు హాజరయ్యారు.

## మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదు..

### మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి..

### విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి..

### మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం..

### మాదక ద్రవ్యాల అరికట్టడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి..

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




మాదక ద్రవ్యల మత్తుతో యువత విలువైన జీవితం చిత్తు కాకూడదని మాదకద్రవ్యల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యాసంస్థలు, హాట్ స్పాట్‌ల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నిర్మూ లనకై ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభి యా న్ నార్కో కోఆర్డినేషన్ సెంటర్ జిల్లా స్థాయి సమన్వయం సమావేశం శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ డా. జి లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో డ్రగ్స్‌పై దండయాత్ర విజయం, జిల్లాలో నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు, ఈగల్ ఆపరేషన్స్, డీ అడిక్షన్ కేంద్రం సేవలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వా మ్యం, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్, హాట్‌స్పాట్స్ తనిఖీలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను సేవించే వ్యక్తిని మాత్రమే కాకుండా వారికి సంబంధించిన మొత్తం కుటుంబంపై తీవ్రంగా ప్రభావాన్ని చూపుతుందన్నారు. డ్రగ్స్ సేవించడం వలన శరీరం మనస్సు సమాజిక జీవితం చిన్న భిన్నమవుతుందన్నారు. శరీరక ఆనారోగ్యంతో పాటు గుండె జబ్బులు కాలేయం, ఊపిరితిత్తుల సమస్యల బారిన పడి రోగనిరోధక శక్తి తగ్గడం ద్వారా ప్రాణాపాయస్థితికి చేరుకోవాల్సి వస్తుందన్నారు. మానసిక ఆందోళన జ్ఞాపకశక్తి తగ్గడం ఏకాగ్రత లోపించడం తదితర కారణా లతో డిప్రెషన్‌కి లోనై కుటుంబ కలహాలు ఆర్థిక ఇబ్బందులతో పాటు చట్టపరమైన చిక్కులను ఎదురుకోవాల్సి వస్తుందన్నారు. ఈ క్రమంలో డ్రగ్స్ ఆనవాళ్లను సమూలంగా తొలగించే సంకల్పంతో ఈగల్, పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్యం తదితర సమన్వయ శాఖల భాగస్వామ్యంతో పెద్దఎత్తున నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతమైందన్నారు. జిల్లాలోని గుర్తించిన సుమారు 150 హాట్‌స్పాట్‌ల్లో కీలకమైన ప్రాంతాల్లో రాత్రిపూట కూడా అత్యాధునిక నైట్ విజన్ డ్రోన్లతో నిఘా ఉంచాలని సూచించారు. మాదక ద్రవ్యాలపై పోరులో స్వచ్ఛంద సంస్థలు కూడా కీలక భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. 1972 టోల్‌ఫ్రీ నంబరు గురించి ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరముందన్నారు. మాదకద్రవ్య సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలిపి అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈగల్ స్టాల్స్‌తో ప్రజాబాహుళ్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదక ద్రవ్యలను సమూలంగా నివారించేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. పోలీస్ కమీషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థతో పాటు సమాజాన్ని అస్తవ్యస్తం చేసే మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంలో ప్రతి ఒక్కరూ భాగస్తాములు కావాలన్నారు. మాదక ద్రవ్యల సరఫరా వినియోగం చేసే వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని పటిష్టమైన పోలీస్ నిఘాను ఏర్పాటు చేసి ఆసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని గురించి కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యల నిర్మూలన వినూత్న కార్యక్రమాలను ఉద్యమంగా నిర్వహించి యువతలో అవగాహ న కల్పిస్తున్నామని సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. హాట్‌స్పాట్ ప్రాంతాలతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోనూ నిఘా పెంచాడంతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని వినూత్న కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా అడుగులు వేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ చెల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు నివారణపై పుర్‌రలలో అవగాహన కల్పించేందుకు రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పోలీస్ కమీషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీపీ కేజీవీ సరిత, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, టీజీ, వయోవృద్ధుల సంక్షేమ అధికారి ఎం ఫణి దూర్జటి, డిఇవో చంద్రకళ. ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, సంక్షేమ శాఖ ముఖ్యకార్యనిర్వహణ అధికారి డా. కొల్లేటి రమేష్, హెల్త్ కేర్ అండ్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు ఎం అనిల్ కుమార్, ప్రముఖ ఫిజియాలజిస్ట్ ఆకర్ష ఫౌండేషన్ సైకాలజిస్టులు డా. శంకర్‌రావు, నవజీవన్ బాల్ భవన్ ప్రతినిధి శేఖర్‌బాబు, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ కో- ఆర్డినేటర్ ఆరవ రమేష్,వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

పవన్ కళ్యాణ్ కృషితో ...

## మరో రెండు నెలల్లో అందుబాటులోకి ఉప్పాడ స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్

- పెండింగ్ నిధుల విడుదలకు కేంద్రం హామీ
- నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

పిఠాపురం నియోజకవర్గాన్ని విద్యా, నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, ఆయన నిరంతర కృషి ఫలితంగానే ఉప్పాడలో నిర్మాణంలో ఉన్న ప్రతిష్టాత్మక స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (ఎస్ఐహెచ్ఎం) మరో రెండు నెలల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఉప్పాడలోని ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణాన్ని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సంబంధిత శాఖ అధికారులతో పాటు జనసేన పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. నిర్మాణంలో ఉన్న వివిధ భవనాలు, తరగతి గదులు, పరిపాలనా విభాగం, ప్రయోగశాలలు, విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్న మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో ఇప్పటికే పొన్నాడలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టీ) ఏర్పాటు కావడం పిఠాపురం నియోజకవర్గ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందన్నారు. అదే విధంగా ఉప్పాడలోని హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ కూడా ప్రాంత యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలకు ద్వారాలు తెరవబోతోందని తెలిపారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూ.12 కోట్ల వ్యయంతో 5.01 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణం చేపట్టినట్లు ఎంపీ వివరించారు. అయితే గత వైసీపీ ప్రభుత్వ



హయాంలో ఈ ప్రాజెక్టుపై సరైన దృష్టి లేకపోవడంతో నిర్మాణ పనులు ముందుకు సాగలేదని, నిధుల కొరత కారణంగా పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ప్రాజెక్టును ప్రత్యేకంగా పర్యవేక్షించారని చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను పలుమార్లు కలిసి ప్రాజెక్టుకు అవసరమైన నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ నిధులను విడుదల చేయడంతో నిర్మాణ పనులు మళ్లీ వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు. గత రెండేళ్లలోనే ప్రాజెక్టు పనులు దాదాపు 98 శాతం పూర్తయ్యాయని, ప్రస్తుతం ఇతర మౌలిక సదుపాయాల కల్పన, అంతర్గత పనులు కోసం అవసరమైన రూ.2 కోట్ల అదనపు నిధుల విడుదలకు ఇటీవల కేంద్ర పర్యాటక శాఖ మంత్రిని మరోసారి కలిసి విజ్ఞప్తి చేయగా త్వరలోనే పెండింగ్ నిధులను విడుదల చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీ వెల్లడించారు. నిధులు విడుదలైన వెంటనే మిగిలిన పనులను పూర్తి చేసి మరో రెండు నెలల్లో విద్యాసంస్థను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు,డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, సంబంధిత శాఖ అధికారులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కట్టుంగలో ఉచిత కంటి వైద్య శిబిరం

–శిబిరాన్ని సందర్శించిన జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

కట్టుంగ గ్రామంలో వడలి బమిడిపాటి రూరల్ డెవలప్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, వడలి భద్రరావు సహకారంతో గౌతమి నేత్రాలయం వైద్య బృందం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం శనివారం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరాన్ని ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ సభ్యుడు మద్దూరి సుబ్బారావు ప్రారంభించారు. శిబిరాన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి సందర్శించి వైద్య సేవల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం గొప్ప సామాజిక బాధ్యతగా అభివర్ణించారు. ముఖ్యంగా కంటి సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. సమాజ సేవా దృక్పథంతో ఇటువంటి వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించిన ఆయన, శిబిరం నిర్వహణలో భాగస్వాములైన ట్రస్ట్ ప్రతినిధులు, గౌతమి నేత్రాలయం వైద్యులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. శిబిరంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలు పొందారు.

### పాత్రికేయులు ప్రభాకర్ కుటుంబానికి మంత్రి సుభాష్ తండ్రి పరామర్శ.

మృతుని భార్య దుర్గాభవానికి మెరుగైన వైద్యసేవలు అందించాలని మంత్రి సుభాష్ ఆదేశాలు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

సీనియర్ పాత్రికేయులు ప్రభాకర్ కుటుంబాన్ని మంత్రి సుభాస్తండ్రి వాసంశెట్టి సత్యం పరామర్శించారు. ఈ మేరకు శనివారం రామచంద్రపురం మండలం ద్రాక్షారామం సమీపంలో ఆదివారపుపేట నుంచి వెల్ల గ్రామానికి వెళ్లే రోడ్డు ప్రమాదంలో సీనియర్ పాత్రికేయుడు బొమ్మ ప్రభాకర్ సోదరుడు సూర్య వీర వెంకట నాగ కృష్ణమూర్తి మృతి చెందడం పట్ల కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో కృష్ణమూర్తి ఘటనాస్థలంలోనే మృతి చెందగా, ఆయన సతీమణి దుర్గాభవాని తీవ్రంగా గాయపడ్డారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషాద ఘటన గురించి తెలుసుకున్న వెంటనే వాసంశెట్టి సత్యం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి చేరుకుని భౌతికకాయాన్ని దర్శించి, ప్రభాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణమూర్తి అకాల మరణం బాధాకరమని, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుర్గాభవానికి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చరవాణి ద్వారా ఆసుపత్రి అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. సత్యం వెంట పలువురు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉండి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుడు కృష్ణమూర్తికి నివాళులర్పించి, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## మోడరన్ విద్యాసంస్థల ర్యాంకర్లను అభినందించిన సీఎం చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణానికి చెందిన మోడరన్ విద్యాసంస్థల అకాడమిక్ ర్యాంకర్లను శనివారం అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన సీనియర్ ఇంటర్ విద్యార్థి పి. వి. వి. ఎస్. ఎస్. ఎస్. సంజన, జూనియర్ ఇంటర్ విద్యార్థి ఎస్. దిలీప్ శ్రీ వీర వెంకట్, టెన్త్ విద్యార్థి ఎన్. ప్రశంసను సీఎం చంద్రబాబు అభినందించడం తమ సంస్థకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా తీర్చిదిద్దు



తున్న మోడరన్ విద్యాసంస్థల ప్రస్థానాన్ని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించినట్లు రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ తో మోడరన్ విద్యాసంస్థలకు గల సుధీర్ఘ అనుబంధాన్ని, అలాగే 2011 లో రావుకు అందజేసిన స్వరవేద పురస్కార క్షణాలను సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో కూడా మోడరన్ విద్యాసంస్థలు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని సీఎం ఆకాంక్ష వ్యక్తం చేసినట్లు రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబిసి మోడరన్ అకాడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మందపల్లి మందేశ్వర ఆలయం

### దేవస్థానానికి రూ.2.50 లక్షల ఆదాయం.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మందేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి శని దోష నివారణకు పూజలు, తైలాభిషేకాలు నిర్వహించారు. దేవస్థానంలో శనివారం నిర్వహించిన తైలాభిషేకాలు, ప్రత్యేక పూజలు, విరాళాల ద్వారా మొత్తం రూ.2,50,427 ఆదాయం లభించిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ దారపురెడ్డి సురేష్ కుమార్ తెలిపారు. ముఖమండప సేవల ద్వారా రూ.19,600, ఏకాదశ రుద్ర తైలాభిషేకాల ద్వారా రూ.50,250, మహాన్యాస పూర్వక తైలాభిషేకాల ద్వారా రూ.38,325, తైలం సమర్పించి దర్శనం ద్వారా రూ.15,440, తిలదానం ద్వారా రూ.200, స్వయం హోమం ద్వారా రూ.800, కేశఖండన ద్వారా రూ.40, జపం ద్వారా రూ.2,500 ఆదాయం సమకూరింది. ఈ సేవల ద్వారా మొత్తం రూ.1,27,155 ఆదాయం లభించింది. అదనంగా ఫోన్‌పే చెల్లింపుల ద్వారా రూ.29,365, పరోక్ష పూజల ద్వారా రూ.65,500, అన్నప్రసాదం విరాళాల రూపంలో రూ.28,407 ఆదాయం వచ్చింది.



దీంతో శనివారం ఒక్కరోజే దేవస్థానానికి మొత్తం రూ.2,50,427 ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసామని ఆయన చెప్పారు.

## పీజీ సెట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన కె కోట డిగ్రీ కళాశాల విద్యార్థులు

ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పీజీ సెట్ పరీక్షా ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు ఒక ప్రకటనలో తెలిపారు. బి.ఎ (పొలిటికల్ సైన్స్) విద్యార్థి బి హైమావతి ఇంగ్లీష్ సబ్జెక్టు నందు రాష్ట్ర స్థాయిలో 188 వ ర్యాంకు సాధించడం జరిగిందని, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టు నందు



రాష్ట్ర స్థాయిలో ఎం ఝాన్సీరాణి 225 వ ర్యాంకు, డి జాన్సన్ 306 వ ర్యాంకు , వి దేవి 363 వ ర్యాంకు, కె మంగమ్మ 380 వ ర్యాంకు, కె గాయత్రి 413 వ ర్యాంకు, కె రామకృష్ణ 422 వ ర్యాంకు సాధించారని అలాగే జువాలజి సబ్జెక్టు నందు బి.ఎస్సీ విద్యార్థులు కె మౌనిక 708 వ ర్యాంకు, జి మౌనిక 892 వ ర్యాంకు , కె శైలజ 905 వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయబాబు తో పాటు అధ్యాపక సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పలువురు అభినందించారు.

### పఠనంతో విజ్ఞాన వికాసం




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో శనివారం విద్యార్థులకు పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు కథలు, బాలసాహిత్యం, సాధారణ విజ్ఞాన పుస్తకాలు, వార్తాపత్రికలు చదివి తమ జ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచడం, విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా చేయడమే శిబిరం ప్రధాన ఉద్దేశమని గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### యువత మోడీ నిర్వహించే మాన్ కి బాత్ కార్యక్రమం వీక్షించాలి



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహించే "మన్ కీ బాత్" కార్యక్రమంలో దేశ ప్రజలతో నేరుగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సామాజిక కార్యక్రమాలు, ప్రజల భాగస్వామ్యం గురించి తరచుగా ప్రస్తావించడమే కాకుండా యువత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సమాజ అభివృద్ధిలో, దేశ నిర్మాణంలో యువత ప్రాముఖ్యత గురించి ఈ కార్యక్రమం ద్వారా ప్రధాని మోదీ తెలియజేస్తారు కాబట్టి అందరూ ముఖ్యంగా యువత ఈ కార్యక్రమాన్ని వీక్షించాలని డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు ప్లే గ్రౌండ్ కి వెళ్ళి యువతను కోరారు.

# ఖరీఫ్‌కు మే 31 నుంచే సాగునీరు విడుదల

- ధవళేశ్వరం బ్యారేజీ నుంచి దశలవారీగా సాగు త్రాగు నీటి విడుదల
- జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో నిర్ణయం
- రైతులు ముందస్తుగా నాట్లు వేసుకోవాలి
- మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లాలో ఖరీఫ్–2026 (ఫసలీ 1436) పంటలకు సాగునీరు అందించేందుకు మే 31 నుంచి ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని జిల్లా సాగునీటి సలహా మండలి (ఐ.ఏ.బి.) సమావేశంలో నిర్ణయించారు. కాలువల మరమ్మతుల పరిస్థితిని బట్టి దశలవారీగా నీటి విడుదల చేపట్టాలని తీర్మానించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలువల మరమ్మతులు కొనసాగుతున్న ప్రాంతాల్లో పరిస్థితులను పరిశీలించి అవసరమైన మేరకు దశలవారీగా నీటి విడుదల చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు వర్షాలపై మాత్రమే ఆధారపడకుండా ముందస్తు నాట్లు వేసుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులపై ముందస్తు ప్రణాళిక నేపథ్యంలో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించామన్నారు. అటువంటి పరిస్థితులు ఎదురైనా రైతులకు సాగునీరు అందించేందుకు అవసరమైన నీటి నిల్వలు, పంపిణీ విధానాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని నిర్ణయించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, ప్రధాన కాలువలు, ఉప కాలువల ద్వారా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కొంతమంది ప్రజాప్రతినిధులు కాలువల మరమ్మతు పనులు పూర్తికాని నేపథ్యంలో నీటి విడుదలను కొంతకాలం వాయిదా వేసే అంశాన్ని పరిశీలించాలని సమావేశం లో సూచించారు. దీనిపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్, గౌరవ ప్రజా ప్రతినిధులు చేసిన సూచనలు పనుల పురోగతి, సాంకేతిక అంశాలపై సమగ్ర




నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. పనులు 15 రోజుల్లో పూర్తయ్యే అవకాశాలపై స్పష్టత ఇవ్వాలని సూచించారు.

**కాటన్ బ్యారేజీ పరిరక్షణకు భారీ నిధులు సీఎం చంద్రబాబు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు..**

ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ 175 గేట్ల మరమ్మతులు, బ్యారేజీ పరిరక్షణ చర్యల కోసం సుమారు రూ.148 కోట్ల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సమావేశం హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపింది. తదుపరి గోదావరి పరిరక్షణకు రూ.100 కోట్ల నిధులిచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సమావేశంలో ధన్యవాదాలు తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా గోదావరి నది పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల కోసంరాష్ట్ర ప్రభుత్వం చర్యలు రూ.100 కోట్ల నిధుల విడుదల చెయ్యడం పై సమావేశం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది. గోదావరి నదీ పరిరక్షణ, పుష్కరాల దృష్ట్యా చేపట్టాల్సిన పనులు, మురుగునీటి శుద్ధి, కాలుష్య నియంత్రణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో నిర్ణయించామన్నా రు. ప్రజాప్రతినిధుల సూచనలకు ప్రాధాన్యం సాగునీటి పనులు వేగవంతం చేయాలని సూచనలు చేయడం మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ గోదావరి పుష్కరాల నేపథ్యంలో కేంద్ర జలశక్తి మిషన్ ద్వారా ప్రతిపాదిత నిధులను ఒకే విడతలో విడుదల చేయించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కాలువల మరమ్మతు పనులు వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనులపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సాగునీటి సంఘాలకు మరింత బాధ్యతలు అప్పగించాలని కోరారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాగునీటి విడుదల తేదీల నిర్ణయానికి ముందు ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్నారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ సాగునీటి సలహా మండలి సమావేశాలను ముందస్తుగా నిర్వహించడం వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముసురుమిల్లి, భూపతిపాలెం, సూరంపాలెం ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సూరంపాలెం క్యాచ్‌మెంట్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. అంతకు ముందు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన నియోజకవర్గ పరిధిలో ప్రతిపాదిత సాగునీటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఛైర్మన్ కు కోరారు. ఇరిగేషన్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి కొరత తలెత్తే పరిస్థితి లేదని తెలిపారు. మే 31 నుంచి సాగునీటి విడుదలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు. అక్టోబర్ 31 వరకు సాగు నీటి, త్రాగునీటి అవసరాలు తీర్చే క్రమంలో చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. గౌరవ ప్రజా ప్రతినిధులుకు ఇటువంటి సమావేశాల వివరాలు ముందుగా తెలియ చేయడం జరుగుతుంది అని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు, జ్యోతుల నెహ్రూ, గోదావరి ఈస్ట్రన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, సాగునీటి సంఘాల ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్లు జి. శ్రీనివాసరావు, బి. యేసుబాబు, దేవప్రకాశ్, కార్యనిర్వాహక ఇంజనీర్లు ఎన్.పి. రాజేశ్వరరావు, శ్రీనివాస్, వి.వి. రామకృష్ణ, కె. వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఇంజనీర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న వెన్నుపోట్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-వైఎస్ఆర్సిపి నియోజకవర్గ కన్వీనర్ విజయరాజు**



**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**

రాష్ట్ర కల్చరల్ విభాగం అధ్యక్షులు సాయిన కనకరాజు ఆఫీస్ లో చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.జూన్ 4 వ తారీకున జరుగు 2 సంవత్సరంల వెన్నుపోటు దినం నిరసనల కార్యక్రమం గురించి గురించి సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమానికి ఉపాధ్యక్షులు గా కామవరపుకోట మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంభం విజయరాజు మాట్లాడుతూ సూపర్ సిక్స్ అని ప్రజలు అందర్నీ వెన్నుపోటు పొడిచారు.రైతులకు వెన్ను పోటు పొడిచారు.నిరుద్యోగ భృతి అని నిరుద్యోగులకు వెన్నుపోటు పొడిచారు.ఆడబిడ్డ నిధి పేరుతో మహిళకి వెన్ను పోటు పొడిచారు అందుకు నిరసనగా జూన్ 4వ తారీఖున రెండేళ్లు వెన్ను పోటు దినం పేరుతో మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలు జరపాలని 7,8 తారీకులలో సమీక్షలు నిర్వహించి జూన్ 12 వ తారీకున నియోజకవర్గ కేంద్రం చింతలపూడి లో నాలుగు మండలాల నాయకులతో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలు జరపాలని ఆయన తెలియ చేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ రామకృష్ణ ,1 వ సచ్చివాలయం అధ్యక్షులు తమ్మిశెట్టి సుబ్రమణ్యం ,టౌన్ ప్రెసిడెంట్ బొల్లి సత్యనారాయణ గారు, ఎక్స టౌన్ ప్రెసిడెంట్ నానది సాగర్ కిరణ్ ,యూత్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం యాదవ్ ,మండల బూత్ కమిటీల అధ్యక్షులు దేవరాజ్ , కామవరపుకోట మండల స్సీ సెల్ అధ్యక్షులు సిరిశెట్టి సిద్దిరాజు గారు, ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి భీమిరెడ్డి వెంకన్నబాబు , మండల వైస్ అధ్యక్షులు మేడంకి విజయరావు (చిన్న) ,గుమ్మళ్ల శ్రీను ,మండల పంచాయితీ రాజ్ వింగ్ జోడల వెంకట్ ,కొండగూడెం గ్రామ అధ్యక్షులు ఆడమెల్లి అచ్చియ్య , కాలబత్తుల ప్రశాంత్ ,ముచ్చు కిషోర్ ,వానరాసి లక్ష్మణ్ ,పండూరి దుర్గారావు,కరిణి శ్రీనివాస్ ,తాళ్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ గ్రామ అధ్యక్షుడిపై దాడి.. తీవ్ర గాయాలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం ఈదర అడ్డరోడ్డు సమీపంలో శనివారం శోభనాపురం గ్రామ వైసీపీ అధ్యక్షుడు నక్కనబోయిన సాంబశివరావుపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఆయన వాహనాన్ని వెంబడించి, అనంతరం కర్రలతో దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో సాంబశివరావు తీవ్రంగా గాయపడగా, స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాంబశివరావును నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేకా ప్రతాప్ అప్పారావు, పలువురు వైసీపీ నాయకులు పరామర్శించారు. ఈ ఘటనను వారు ఖండిస్తూ, దాడికి పాల్పడిన వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని పోలీసులను కోరారు. ఘటనపై పోలీసులు విచారణ చేపట్టినట్లు తెలిసింది.

## పౌర్ణమి గిరి ప్రదక్షిణకు భక్తుల విశేష స్పందన

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి శోభనగిరి క్షేత్రంలో గీతా శతాక్షి గోలోక ధామం గోశాల ఆధ్వర్యంలో ప్రతి పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గిరి ప్రదక్షిణ కార్యక్రమం శనివారం సాయంత్రం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. గత ఏప్రిల్ నెలలో నృసింహ స్వామి జయంతి సందర్భంగా ప్రారంభించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా శోభనగిరి గట్టు వెనుకనున్న గోశాల ప్రాంగణం నుండి భక్తులు నామస్మరణలు, గోవింద నినాదాల మధ్య గిరి ప్రదక్షిణను ప్రారంభించి, తిరిగి గోశాల వద్దకు చేరుకుని కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. అనంతరం గోపూజ, హారతులు, భజన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. గిరి ప్రదక్షిణ చేయడం ద్వారా మనోశాంతి, ఆధ్యాత్మిక చైతన్యం, దైవానుగ్రహం లభిస్తాయని, గోమాత సేవతో పాటు లక్ష్మీనరసింహస్వామి స్మరణ భక్తుల జీవితాల్లో సకల శుభాలు, ఐశ్వర్యాలు ప్రసాదిస్తుందని నిర్వాహకులు తెలిపారు. పౌర్ణమి వేళ భక్తి భావంతో గిరి ప్రదక్షిణ చేయడం వలన పాపక్షయం కలిగి, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, సౌభాగ్యాలు వృద్ధి చెందుతాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయని వారు వివరించారు. ప్రతి నెల నిర్వహించే ఈ పుణ్యకార్యంలో అధిక సంఖ్యలో పాల్గొని గోమాత కృపకు, శోభనగిరి క్షేత్రాధిదేవుడైన లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని గోశాల నిర్వాహకులు భక్తులను కోరారు.

## దాడి ఘటనను ఖండించిన మంత్రి సారథి

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండలం శోభనాపురం గ్రామంలో జరిగిన దాడి ఘటనను మంత్రి పార్థసారథి ఖండించారు. బాధ్యులను గుర్తించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఇలాంటి సంఘటనలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి పౌరుడి భద్రత ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. విభేదాలు ఉన్నా శాంతియుత, చట్టబద్ధ మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని సూచించారు.

# అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న మంత్రి నిమ్మల

### రెండు రోజులు ముందుగానే నరసాపురం కాలువకు నీటి విడుదల



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

నాలుగైదు రోజుల్లో రెండు పూటల మంచినీటి సరఫరా.పాలకొల్లు నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగవంతం పూర్తి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ఆయన ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్ పై పర్యటిస్తూ పలు పనులను పరిశీలించారు. కాకరపర్రు వద్ద నర్సాపురం ప్రధాన కాలువకు రెండు రోజులు ముందుగానే నీటిని విడుదల చేయడంతో ఉల్లంపర్రు వద్ద రూ. 12.90 కోట్లతో జరుగుతున్న డబల్ లైన్ బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. కాలువ మధ్యలో జరుగుతున్న పనులు నీటి సరఫరాకు ఆటంకం లేకుండా యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని, ప్రధానంగా మట్టిని తొలగించాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు, ఏజెన్సీ ప్రతినిధులకు ఆదేశాలు ఇచ్చారు. నరసాపురం కాలువ వెంబడి జరుగుతున్న రెవిట్మెంట్ సిమ్మెంటు గోడ నిర్మాణం పనులను చూశారు. నరసాపురం రోడ్డులో ఎల్ అండ్ టి ప్రాంతంలో నిర్మించిన బస్సు షెల్టర్, బ్రిడ్జి పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ప్రజలకు అవసరాలు తీరేలా అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. అందులో భాగంగా పాలకొల్లు- మార్టేరు ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు పాలకొల్లు మండలంలో అనుసంధానం జరిగేలా డబల్ లైన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని దీనివలన పలు గ్రామాలకు ప్రధాన రహదారిగా ఏర్పడుతుందన్నారు. ఎల్ అండ్ టి ప్రాంతంలో కాలువపై నిర్మాణం జరిగిన వంతెనను ఆ ప్రాంతంలోని ఎల్ అండ్ టి లో నివసిస్తున్న మహిళలు కోరినందున అత్యవసరంగా చేపట్టి పూర్తి చేశామన్నారు. రాత్రి సమయంలో ప్రయాణాలు చేసేందుకు వీలుగా ఈ బ్రిడ్జిని నిర్మించడంతో పాటు బస్ షెల్టర్ ను ఏర్పాటు చేశామన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించడంతోపాటు మంత్రి పదవి రావడానికి కారణం అయిన ప్రజల రుణం తీర్చుకునేలా కష్టపడి పని చేస్తున్నానని తెలిపారు.

**రెండు పూటలా మంచినీటి సరఫరా....**

పాలకొల్లు పట్టణంలో ప్రస్తుతం జరుగుతున్న ఒక పూట మంచినీటి సరఫరా మరో నాలుగు ఐదు రోజుల్లో రెండు పూటలా సరఫరా కానుంది. నరసాపురం కాలువకు నీటిని విడుదల చేయడంతో మంచినీటి చెరువులకు నీటిని మళ్లించుకునే అవకాశం కలగనుంది. కాలువలను 40 రోజుల కిందట కట్టి వేయడంతో చెరువుకు నీటిని మళ్లించే పరిస్థితి లేక ఉన్న నిలవలను సర్దుబాటు చేసేలా మున్సిపాలిటీ 20 రోజులుగా ఒక పూట మంచినీటి సరఫరా చేస్తుంది. పట్టణంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలను అమలు చేసేలా మంత్రి నిమ్మల రామానాయుడు చొరవ తీసుకున్నారు. వచ్చే జూన్ ఒకటో తేదీన కాలవలకు నీటిని విడుదల చేయాలని అనుకున్న తాగునీటి అవసరాల దృష్ట్యా రెండు రోజులు ముందుగానే నరసాపురం ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు..

# పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణుచరణ్

**ప్రజాభూమి ప్రతినిధి-అనంతపురము**

భారత సైన్యంలో అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్ క్లర్క్ / స్టోర్ కీపర్, ట్రేడ్స్‌మన్, సోల్జర్ టెక్నికల్ నర్సింగ్ అసిస్టెంట్, సెపాయ్ ఫార్మా మరియు జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ వంటి వివిధ కేటగిరీల భర్తీ కోసం ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ (గుంటూరు) ఆధ్వర్యంలో ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జజుజు) నిర్వహించబడుతోందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆన్‌లైన్ పరీక్షలు జూన్ 1వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు (జూన్ 15 రిజర్వ్ డేగా) ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఇండియా లిమిటెడ్ వారి నిర్వహణలో దేశవ్యాప్తంగా 403 కేంద్రాల్లో జరుగుతాయని, ఇందులో మన రాష్ట్రంలో 9 కేంద్రాలు ఉండగా మన అనంతపురము జిల్లా లోని ఒక పరీక్ష కేంద్రమైన ప్రసన్నాయ పల్లి, ఎల్.ఆర్.జి. స్కూల్ సమీపంలోని, చిన్మయ నగర్, 8వ క్రాస్ లో గల "నేషనల్ కౌన్సిల్ ఫర్ ది చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా " (ప్లాట్ నంబర్ 50, 51) పరీక్షా కేంద్రంలో షెడ్యూల్ ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పరీక్షల కాల పట్టిక, షిఫ్ట్ వివరాలను వెల్లడిస్తూ, జూన్ 1 నుండి జూన్ 5 వరకు మరియు జూన్ 8వ తేదీన ప్రతిరోజూ నాలుగు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయన్నారు. మొదటి షిఫ్ట్ ఉదయం 08:30 నుండి 09:30 గంటల వరకు, రెండవ షిఫ్ట్ ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మూడవ షిఫ్ట్ మధ్యాహ్నం 02:30 నుండి 03:30 గంటల వరకు మరియు నాల్గవ షిఫ్ట్ సాయంత్రం 05:30 నుండి 06:30 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. అలాగే జూన్ 9, జూన్ 10 తేదీలలో మూడు షిఫ్టులలో (మొదటి షిఫ్ట్ ఉదయం 08:30-09:30, రెండవ షిఫ్ట్ ఉదయం 11:30-12:30, మూడవ షిఫ్ట్ మధ్యాహ్నం 02:30-03:30) పరీక్షలు ఉంటాయన్నారు. జూన్ 11వ తేదీన రెండు షిఫ్టులలో అనగా మొదటి షిఫ్ట్ ఉదయం 08:30 నుండి 10:30 గంటల వరకు, రెండవ షిఫ్ట్



మధ్యాహ్నం 12:30 నుండి 03:30 గంటల వరకు జరుగుతుందని, చివరి రోజు జూన్ 12న మొదటి షిఫ్ట్ ఉదయం 08:30 నుండి 09:30 వరకు, రెండవ షిఫ్ట్ ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:10 గంటల వరకు నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. సదరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి వివిధ ప్రభుత్వ శాఖలకు విధులను కేటాయించినట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ వివరించారు. పరీక్షా కేంద్రం వద్ద గట్టి భద్రత కల్పించి, శాంతిభద్రతలను పర్యవేక్షించాలని జిల్లా పోలీస్ శాఖను, పరీక్షలు జరిగే రోజుల్లో కేంద్రం పరిసర ప్రాంతాలలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (దీచీూా) సెక్షన్ 163 (పాత 144 సెక్షన్) కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలని రాప్తాడు తహసిల్దార్‌ను ఆదేశించినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఏవైనా అత్యవసర ఆరోగ్య సమస్యలు తలెత్తితే తక్షణమే స్పందించేలా ప్రథమ చికిత్స వసతులు, మందులతో కూడిన వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖను, పరీక్షలు జరిగే అన్ని రోజుల్లో పరీక్షా కేంద్రానికి ఎలాంటి అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించామన్నారు. అభ్యర్థులందరూ తమకు కేటాయించిన షిఫ్ట్ సమయాల కంటే ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షల పవిత్రతను కాపాడుతూ జిల్లా యంత్రాంగానికి, అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఇంచార్జి కలెక్టర్ కోరారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.**

కలెక్టరేట్‌లో స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డు ఆధ్వర్యంలో ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న కార్యక్రమాలలో భాగంగా, ప్రముఖ నియామక సంస్థ ఎస్2 (సి, ఓ ఎం) కౌన్సిలింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వివిధ ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు, స్వర్ణ గ్రామం - స్వర్ణ వార్డుల ద్వారా నిర్వహించిన కౌశలం ఆన్‌లైన్ పరీక్షల్లో అర్హత సాధించి షార్ట్‌లిస్ట్ అయిన అభ్యర్థులకు తిరుపతి కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ఇంటర్వ్యూలు ఏర్పాటు



చేశామని ఈ నియామక ప్రక్రియలో భాగంగా టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థలో మొబైల్ అసెంబ్లీ అసోసియేట్, ఇన్ఫోసిస్ సంస్థలో ఇంటర్నేషనల్ కస్టమర్/టెక్నికల్ సపోర్ట్ వాయిస్ నాన్-వాయిస్, ఈవీ టూ వీలర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, వెస్ట్‌సైడ్ సంస్థలో రిటైల్ సేల్స్ అసోసియేట్, యాక్సెంచర్ సంస్థలో అకౌంటింగ్ అసోసియేట్, టెక్నికల్ సపోర్ట్ వాయిస్ - సర్వీస్ డెస్క్ మేనేజ్‌మెంట్, అలాగే కర్ణాటక రాష్ట్రంలోని నర్సాపురలోని టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థలో మొబైల్ అసెంబ్లీ ఆపరేటర్ తదితర పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామన్నారు.ఈ ఇంటర్వ్యూలు మే 30 నుండి జూన్ 3 వరకు వివిధ దశల్లో నిర్వహించబడుతున్నాయని తొలి రోజైన మే 30న మొత్తం 211 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారన్నారు. ఇంటర్వ్యూలు పూర్తయిన అనంతరం, జూన్ 3న తుది ఎంపిక జాబితాను ప్రకటించి, ఎంపికైన అభ్యర్థులకు నియామక ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని యువతకు దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు అధికారి బి. గంగా భవాని, జిల్లా స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కో-ఆర్డినేటర్ పి.వి. జగదీష్, జిల్లా స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు సహాయ కో-ఆర్డినేటర్ సయ్యద్ అయాజ్ బాష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాండురంగ స్వామి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్**

నా సొంత గ్రామమైన ఊరందూరు హరిజన వాడ నందు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగిన శ్రీ శ్రీ శ్రీ పాండురంగ స్వామి వారి అగ్నిగుండ మహోత్సవంలో గ్రామస్థుల ఆత్మీయ ఆహ్వానం మేరకు పాల్గొన్నాను.లిముందుగా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలందరిపై ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఇల్లూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విల



సిల్లాలని ప్రార్థించాను.అనంతరం నా సొంత గ్రామ ప్రజలతో, పెద్దలతో కలిసి కాసేపు ఆత్మీయంగా గడిపాను. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ.. గ్రామాభివృద్ధి, స్థానిక సమస్యలు మరియు పలు ఇతర ముఖ్య విషయాలపై వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. నా సొంత ఊరి ప్రజల నడుమ ఇలా సమయం గడపడం, స్వామివారి ఆశీస్సులు తీసుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భజన బృందం అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిష్టాత్మకంగా జూన్ 21న యోగాంధ్ర @2026

- జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర
- రాజధాని అమరావతిలో 25 వేల మందితో రాష్ట్ర స్థాయి కార్యక్రమం
- వెయ్యి మందితో జిల్లా కేంద్రాల్లో యోగా ఈవెంట్స్
- రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కోటి మంది పాల్గొనేలా కార్యాచరణ
- యోగాంధ్ర 2026 పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి**

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, ఘనంగా యోగాంధ్ర-2026 నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా డే నిర్వహణకు సంబంధించి మంత్రులు, అధికారులతో సీఎం సమీక్ష చేశారు. ఈ సందర్భంగా యోగాంధ్ర 2026పై తలపెట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. యోగాంధ్ర -2026 కార్యక్రమంలో భాగంగా జూన్ 7 నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాజధాని అమరావతిలో 25 వేల మందితో నిర్వహించే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు.

# ధూమ, మద్యపాన సేవనంతో కుటుంబాలు ఛిద్రం

### యూహెచ్సీ డాక్టర్ రేష్మ, ఎన్టీసీపీ కోఆర్డినేటర్ లలిత

**ప్రజా భూమి ప్రతినిధి-గూడూరు**

గూడూరు పట్టణంలోని పెద్ద మసీదు వీధిలో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఏఎన్ఎంలు, సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేష్మా, నేషనల్ టొబాకో కంట్రోల్ ప్రోగ్రాం గూడూరు శాఖ కో ఆర్డినేటర్ లలిత మాట్లాడుతూ ఆదివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కావడంతో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ఎంఓ ప్రసన్న సూచనలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించామన్నారు. ధూమ, మద్యపాన సేవనంతో కుటుంబాలు ఛిద్రమవుతాయన్నారు. ముఖ్యంగా యువకులు తమ తండ్రులు,




సినిమాలలో హీరోలు సిగరెట్, బీడీ, చుట్ట, హాన్స్ వంటివి తీసుకోవడం చూసి అదొక ఫ్యాషన్‌గా భావించి అలవాటు చేసుకుంటున్నారని అన్నారు. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధూమపానం, మద్యం సేవించడం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే మద్యపానం ఆపివేయాలనుకునే వారికి కాళహస్తి, నెల్లూరు ఆస్పత్రులల్లో టోబాకో సెషన్ సెంటర్లలో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పెద్ద మసీదు వీధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ నుండి సాధుపేట సెంటర్ వరకూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.